సోపానం
నీ వారసత్వ పై వెలుగు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-2-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 28, పేజీలు : 12 వెల : 6.50

అగ్నిపథ్‌ను సమర్థించిన ఢిల్లీ హైకోర్టు 9లో

సుపరిపాలనతోనే లక్ష్యసాధన: ప్రధాని

# పకడ్బందీగా ఆరోగ్యశ్రీ అమలు



## ● జాప్యం చేస్తే బాధ్యులపై చర్యలు ● కొత్తగా అందుబాటులోకి 3,255 వైద్య సేవలు ● మార్చి నాటికి రాష్ట్రమంతా ఫ్యామిలీ డాక్టర్ విధానం: సిఎం జగన్

**విజయవాడ, ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యశ్రీ పథకాన్ని పకడ్బందిగా అమలు చేసే దిశలో ఎపి ప్రభుత్వం పూర్తిస్థాయి కార్యచరణ చేపట్టింది. ఈ పథకం పరిధిలో బోన్ మ్యారో, క్యాన్సర్‌తో సహా ఇతర సంక్లిష్ట వ్యాధులకు అపరిమిత వైద్యసేవలు అందిస్తుంది. ప్రభుత్వం తాజాగా ఈ పథకం పరిధిలో పలు కొత్త వైద్యసేవలను తీసుకుని వచ్చింది.ఆరోగ్యశ్రీ పరిధిలో నెట్‌వర్కు ఆస్పత్రుల్లో బిల్లులను చెల్లింపు జాప్యం లేకుండా చర్యలు తీసుకుంది.గతంలో మాదిరిగా ఆరోగ్యశ్రీ పరిధిలో నెట్‌వర్కు ఆస్పత్రులకు వచ్చిన రోగులకు తక్షణ అప్రూవల్ ఇస్తోంది.

ఈపరిధిలో అప్రూవల్‌లో జాప్యం జరిగితే అందుకు బాధ్యులపై చర్యలు చేపడుతుంది.ఆరోగ్య శ్రీ పరిధి సేవలపై సిఎం జగన్ ఎప్పటి కప్పుడు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ,ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబుతో సిఎం జగన్ ఇంట్రాక్ట్ అవుతున్నారు.అధికారులకు ఆయన ఈ విషయంలో కీలకాదేశాలు చేస్తూ వైద్యం, ఆరోగ్య విషయంలో ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలో అక్కడ అందే ఆరోగ్యశ్రీ వైద్యసేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఇవే బోర్డులు ఆ ఆసుపత్రి పరిధిలోని సచివాలయంలో కూడా కనిపించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కాబట్టి ప్రభుత్వ వైద్యశాలకు ఇది ఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందాక రికవరీ పిరియడ్ లోపే మళ్లీ అనారోగ్య సమస్య వస్తే ఆ రోగికి ఆరోగ్యశ్రీ కిందే మళ్లీ వైద్యం అందాలని చెప్పారు.

సిబ్బంది మొత్తం చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంపీ, డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు. అందుకే విద్య, వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నారు. అనుభవం.సమర్ధత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు. ఒక ముఖ్యమంత్రిగా తాను లక్ష్యాలను నిర్దేశి ≫2



# సిబిఐ కస్టడీకి సిసోడియా

## పలు నాటకీయ పరిణామాల మధ్య 5 రోజుల కస్టడీకి ఇచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు

### భారీ భద్రతమధ్య సిబిఐ కార్యలయానికి తరలింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆదివారం నాడు అరెస్టయిన ఢిల్లీ ఉప ముఖ్య మంత్రి మనీష్ సిసోడి యాకు ఐదు రోజుల పాటు సిబిఐ కస్టడీకి ఇస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు సోమవారం సాయంత్రం ఆదేశాలు జారీ చేసింది. అంతకు ముందు సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సిబిఐ ప్రధాన కార్యాలయంతో పాటు రౌస్ అవెన్యూ కోర్టు వద్ద అనేక నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ అంతటా పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేయడంతో ఆందోళనకు దిగిన ఆప్ కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టు చేయడంతో పలు ప్రాంతాలలో ఉద్రిక్తత నెలకొంది.

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాను కస్టడీకి తీసుకోవడంలో సిబిఐ సఫలమయ్యింది. ఆదివారం రాత్రి ఎనిమిదిన్నర గంటల సుధీర్ఘ విచారణ అనంతరం సిసోడియాను సిబిఐ అరెస్టు చేయడం తెలిసిందే. దీని తరువాత సోమవారం మధ్యాహ్నాం సిసోడియాను సిబిఐ అధికారులు భారీ భద్రత మధ్య సిబిఐ ప్రధాన కార్యాలయంనుంచి రౌస్ అవెన్యూ కోర్టుకు తరలించారు. సిసోడియాను కోర్టుకు తరలించే సమయంలో ఆప్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కోర్టు వద్దకు తరలిరాగా అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఆప్ కార్యకర్తలను చెదరగొట్టేందుకు పోలీసులు పలుమార్లు లాఠీలకుపనిచెప్పారు. కాగా సిసోడియాను ≫2

# 'స్థానికం'లో వైఎస్సార్సీ హవా

## 5 చోట్ల ఏకగ్రీవం

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీ హవా కన్పించింది. రాష్ట్రంలో మొత్తం 14 ఎంఎల్‌సిలకు స్థానిక సంస్థలు, పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సీలు ఎన్నికలు మార్చి 13న జరుగుతున్నాయి.అయితే నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసే నాటికి 9స్థానిక సంస్థల నియోజకవర్గాల ఎన్నికల్లో అధికార వైకాంగ్రెస్ పార్టీ అయిదింటిని ఏకగ్రీవంగా గెలుచుకుంది. మరో నాలుగు స్థానాలకు,3 పట్టభద్రుల,రెండు టీచరు నియోజకవర్గాల స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి.మార్చి 13న ఈ ఎన్నికలు జరుగుతాయి.16వ తేదిన కౌంటింగ్ జరుగుతుంది.పశ్చిమగోదావరిలో 2 స్థానాలు,శ్రీకాకుళం, కర్నూలులో ఒక్కో స్థానానికి ఎన్నికలు జరుగుతాయి. ప్రకాశం-నెల్లూరు, చిత్తూరు -కడప-అనంతపురం-కర్నూలు ఎంఎల్‌సి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. ప్రకాశం-నెల్లూరు- చిత్తూరు, కడప-అనంతపురం-కర్నూలు, శ్రీకాకుళం-విజయనగరం- విశాఖపట్టణం స్థానాలకు పట్టభద్రుల ఎన్నికలు జరుగుతాయి

**ఈనెల 23న ఎంఎల్‌ఏల కోటా నుంచి ఎంఎలసీ ఎన్నికలు జరుగుతాయి**

టిడిపి నేతతో సహా ఎంఎల్‌ఎ కోటా నుంచి ఎన్నికైన ఏడు ఎంఎల్‌సి స్థానాలకు ఈ నెల23న ఎన్నికలు జరుగుతాయి. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ మార్చి 6న వెలువడుతుంది.23న ఉదయం పోలింగ్, మధ్యాహ్నాం ఓట్లు లెక్కింపు జరుగుతుంది. సంఖ్యాబలం నుంచి ఏడు ఎంఎల్‌సీ స్థానాలు వైఎస్సార్సీకే దక్కుతాయి, టిడిపి అభ్యర్థులను పోటీకి నిలపకుంటే అన్ని స్థానాలను వైఎస్సార్సీ ఏకగ్రీవంగా గెలుచుకునే అవకాశం ఉంది.

# తాటాకు బుట్టల్లో వెంకన్న లడ్డూలు



## మరో కొత్త ప్రయోగానికి సిద్ధమవుతున్న టిటిడి

### ఎంతవరకు ఫలిస్తుందంటూ భక్తుల సందేహాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత భక్తులు అంతటి పవిత్రంగా భావించే "లడ్డూ"ప్రసాదాలకు తాటాకు బుట్టలు వినియోగించే యోచనలో తిరుమల తిరుపతి దేవస్థానం నిమగ్నమవుతోంది. ఇందుకోసం అవసరమైన తాటాకుబుట్టలను ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త విజయరామ్ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోనున్నారు. దీనివల్ల ప్రకృతికి మేలు చేయడంతో బాటు పలువురు చేతివృత్తుల వారికి ఉపాధి కల్పించినట్లవుతుందని భావిస్తున్నారు. ఈ విషయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో ≫11



ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

# ఆటోను ఢీకొన్న జనరేటర్

## ఇద్దరు మృతి

**తెనాలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామ శివారు గరువుపాలెం వద్ద సోమవారం ఉదయం ఆటోను జనరేటర్ ఢీకొన్న దుర్ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.మరో 9 మందికి గాయాలు అయ్యాయి.

ఒక ప్రవేట్ పార్టీ ముగించుకుని తెనాలికి జనరేటర్‌ను తాడుతో ఆటోకు కట్టుకుని తీసుకెళుతుండగా తాడు తెగిపోవటంతో వెనుక ఉన్న జనరేటర్ వేగంగా వచ్చి దండుపాలెం నుండి వస్తున్న ఆటోను ఢీకొట్టింది.

మృతి చెందిన ఇద్దరుతో పాటుగా మరి కొంతమందిని గుంటూరు ప్రభుత్వ మరియు డివివి ఆసుపత్రికి తరలించారు.

చేబ్రోలు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



చెరువులో గాలిస్తున్న దృశ్యం

# తోడేరులో పడవబోల్తా

## ఆరుగురు మృతి

### మంత్రి కాకాణి స్వగ్రామంలో విషాదఛాయలు

**పొదలకూరు(నెల్లూరు) ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం తోడేరు గ్రామంలోని రత్నగిరి చెరువులో జరిగిన పడవ ప్రమాదంలో ఆరుగురు యువకులు గల్లంతై మృతి చెందారు. సరదాగా స్నేహితులతో గడపుదామని ఒకే గ్రామానికి చెందిన 10 మంది యువకులు చెరువులోకి వెళ్లి ఆరుగురు మృత్యువాత పడ్డారు. తోడేరు గ్రామానికి చెందిన ఆ యువకులు ఆదివారం సాయంత్రం రత్నగిరి చెరువు వద్ద చేపలకు మేత అందించే పడవలో పదిమంది యువకులు షికారుగా చెరువు మధ్యకు చేరారు. పడవ అదుపు తప్పడంతో యువకులు చెరువులో మునిగిపోయారు. చిమ్మచీకటిలో చెరువు ఊబిలో కూరుకొని పోయి గుర్రపుడెక్క మొక్కలలో ఇరుక్కుపోయి ఆరుగురు అక్కడిక్కడే మృతి చెందారు. నలుగురు మాత్రం ఈదుకుంటూ ఒడ్డుకు చేరారు. ప్రాణాపాయం నుండి బయటపడ్డారు.ఈ విషాధ సంఘటన తోడేరు గ్రామంలో చోటుచేసుకుంది. చెరువులో మునిగి ఆరుగురు యువకులు గల్లంతైన వార్త గ్రామంతా వ్యాపించడంతో గ్రామ ≫2



## ఫాక్స్ లింక్ కంపెనీలో

# భారీ అగ్ని ప్రమాదం

### సుమారు 50 కోట్ల ఆస్తి దగ్ధం

### తప్పిన ప్రాణ నష్టం

**రేణిగుంట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** రేణిగుంట విమానాశ్రయం వద్ద ఉన్న రేణిగుంట ఐటీ హబ్ నందలి ఫాక్స్ లింక్ కంపెనీలో సోమవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం వల్ల కంపెనీకి సుమారు 50 కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు కంపెనీ ప్రతినిధులు అంటున్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందంటున్నారు. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు... మధ్యాహ్నాం 12 గంటలకు కంపెనీలో అగ్ని ప్రమాదం సంభవించింది. అగ్ని కీలలు వేగంగా వ్యాపించి దట్టమైన పొగలు ఆకాశంలో కారు మేఘాల్లా వ్యాపించాయి. అంతకంతకు అగ్ని కీలలు కంపెనీఅంతా అలుముకున్నాయి. ఆ సమయంలో సుమారు 450 మంది విధుల్లో ఉన్నారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే అందరూ భయంతో బయటకు పరుగులు తీశారు. కంపెనీలో విద్యుత్ పరికరాలన్నీ అగ్నికాహుతయ్యాయి. ఏసీ ఇన్నర్‌యూనిట్లు, ఔటర్ యూనిట్లు మంటల్లో మాడి మసయ్యాయి. కంపెనీ హెచ్‌వోడీలు అప్రమత్తమై ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పది మంది ఉద్యోగులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. వారికి సేద తీర్చి స్వస్థత ≫2

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు

# మార్చి 23న

### ఎపిలో 7, తెలంగాణలో 3 సీట్లకు పోలింగ్

2లో






సోమవారం హైదరాబాద్‌లో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్‌ను సన్మానిస్తున్న చిరంజీవి, నాగార్జున

## రాజధానిపై 'సుప్రీం'లో మార్చి 28న విచారణ

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిపై ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను భారత అత్యున్నత న్యాయస్థానం( సుప్రీంకోర్టు) మరో పర్యాయం వాయిదా వేసింది.రాజధానికి సంబంధించి దాఖలైన పిటిషన్లు త్వరగా విచారించాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును అభ్యర్దించింది. త్వరగా ఈ విషయంలో వాదనలు ముగించాలని జస్టిస్ కేఎం జోసెఫ్,జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం ముందు ఏపీ ప్రభుత్వం తరపున న్యాయవాదులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇందుకు స్పందించిన భారత అత్యున్నత న్యాయస్దానం ఆ పిటిషన్లపై మార్చి 28న విచారణ చేపడతామని స్పష్టం చేసింది.దీనిపై గత వారమే విచారణ జరగాల్సి ఉంది.రాజ్యాంగ ధర్మాసనం బుధ,గురువారాల్లో మిస్‌లేనియస్ పిటిషన్లపై విచారణ నిలుపుద చేసింది.దీంతో విచారణ ఆ సమయంలో జరుగలేదు.నేడు కేసు విచారణ జరిగింది.కేసుకు సంబంధించిన ఎపి ప్రభుత్వం తరపు న్యాయవాదుల అభ్యర్ధనలకు సు ప్రీంకోర్టు స్పందించింది,విచారణను వచ్చే నెల 28న చేపడుతుంది.ఏపీ రాజధానిగా అమరావతే ఉండాలంటూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం భారత అత్యున్నత న్యాయస్దానంలో సవాల్ చేసింది.ఈ దిశలో అమరావతి తీర్పుకు అనుకూలరీతిలోను,ఇతరంశాలపైన భారత అత్యున్నత న్యాయస్దానంలో వ్యాజ్యాలు పడ్డాయి, వాటన్నింటిని పరిగణనలోకి తీసుకుని భారత అత్యున్నత న్యాయస్దానం ఈ కేసు విచారణ జరుపుతుంది.

## ప్రైవేటు స్కూళ్లలో 25 శాతం పేద విద్యార్థులకు సీట్లు

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఉచిత,నిర్భంధ విద్యాహక్కు చట్టం కింద ప్రైవేటు స్కూళ్ళలో 25శాతం మేరకు పేద విద్యార్దుల సీట్లు పొందడానికివీలుగా ఎపి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ ఈ ఉత్తర్వులను జారీ చేసారు.ప్రైవైటు పాఠశాలల్లోని 25శాతం కోటా ప్రవేశాలకు విద్యార్దుల తల్లిదండ్రులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది.పాఠశాల విద్యాశాఖ వైబ్‌సైట్‌లోని పోర్టల్ ద్వారా దరఖాస్తును సమర్పించాలి.ఇంటి నుంచి కిలో మీటరు దూరంలోని ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశాలకు మొదటి ప్రాధాన్యం ఇస్తారు. తరువాత మూడు కిలో మీటర్ల దూరంలోని వాటిని పరిగణనలోకి తీసుకుంటారు. అనాధలు,హెచ్ఐవీ బాధితులు,దివ్యాంగులకు 5శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 4శాతం,ఏడాదికి గ్రామాల్లో రూ.1,20లక్షలు, పట్టణాల్లో రూ.1,44లక్షలలోపు ఆదాయం ఉన్న ఆర్థిక బలహీనవర్గాలకు 6శాతం సీట్లును కేటాయిస్తారు. ఆయా రిజర్వేషనుల్లో విద్యార్దులు లేకపోతే వాటిని ఇతరులకు కేటాయిస్తారు. గిరిజన ప్రాంతాల్లో మొదట ఎస్టీ పిల్లలకు ప్రాధాన్యం ఇస్తారు.సీట్లు కేటాయించిన వారం రోజుల్లో పిల్లలు పాఠశాలల్లో చేరింది,లేనిది యాజమాన్యం నిర్ధారించకపోతే దాన్ని వివాదస్పద సీటుగాపరిగణిస్తారు. పాఠశాలకు వ్యతిరేకంగా ఏదైనావివాదాన్ని జిల్లాకమిటీ గుర్తిస్తే సుమోటోగా విచారణ చేపట్టే అధికారం ఉంటుంది. ఈ ఉత్తర్వులను అనుసరించి రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న ఆర్దికంగా వెనుకబడిన బలహీన వర్గాలకు వందశాతం అమ్మఒడి పథకం కింద సాయం అందుతుంది.అందువలన అమ్మఒడి మొత్తం నుంచే ప్రైవేటు పాఠశాలల్లో చేరేందుకు ఫీజులు చెల్లించాల్సి ఉంది.ఈ ప్రైవేశ పరీక్షలకు సంబంధిం నోటిఫికేషన్ మార్చి4న జారీ చేస్తారు.అన్ని ప్రైవేటు పాఠశాలల రిజిస్ట్రేషన్ మార్చి 6 నుంచి18 వరకు జరుగుతుంది.

# పకడ్బందీగా ఆరోగ్యశ్రీ అమలు

≫ స్తానన్నారు. వాటిని సీరియస్‌గా తీసుకుని ఆ లక్ష్యాలను అందుకునేందుకు యజ్ఞంలా అధికారులు పనిచేయాలన్నారు. శాఖాధిపతులు వారి కింద పనిచేస్తున్న సిబ్బంది లక్ష్యాలను సవాళ్లగా స్వీకరించాలన్నారు. ఆశించిన మార్పుల సాధనకు లక్ష్యాలు చేరుకోవడాని అధికారులతో పాటు సిబ్బంది సీరియస్‌గా పనిచేయాలన్నారు. ఆస్పత్రుల్లో నాడు,నేడు కార్యక్రమం కింద మనం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి కావాలన్నారు.రూ.16000కోట్లుతో చేపట్టిన ఈ పనులన్ని వేగవంతంగా ముందుకు సాగాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ పైలెట్‌ప్రాజెక్ట్‌గా అమలు చేస్తున్నామన్నారు.వచ్చే మార్చి నాటికి రాష్ట్రమంతటా విస్తరిస్తామన్నారు.విలేజీ క్లినిక్‌లో మందులకు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాలకుగాను 8 కళాశాలలకు భూసేకరణ పూర్తయిందని అధికారులు సీఎం జగన్‌కు ఈ సమావేశంలో వివరించారు.ఆరు చోట్ల వైద్యకళాశాలల నిర్మాణం వేగవంతంగా జరుగుతున్నట్లు సిఎం జగన్మోహన రెడ్డి వెల్లడించారు. అయిదు కళాశాలలు కొత్త విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి వస్తాయని తెలిపారు.రాష్ట్రంలో విలేజీ క్లినిక్కులన్ని నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాలన్నారు. వైఎస్సా ఆర్ హెల్త్ క్లినిక్కుల వైపు చూడగానే ఇది ఆస్పత్రి అనే భావన కలగాలన్నారు.ఈ క్లినిక్కులకు అవసరమైన నిధులన్నింటిని వెంటనే విడుదల చేయాలన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఇబ్బందులు ఎదురయితే ప్రభుత్వం దృష్టికి రోగులు తీసుకొచ్చేలా మనం టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకొచ్చామని, ఈ వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. గతంలో ఎవ్వరికైనా చేయి విరిగితే భయం ఉండేదన్నారు.ఇప్పుడా భయంలేదన్నారు. జగనన్న మాతో ఉన్నాడు, ఆరోగ్యశ్రీ,ఆరోగ్య ఆసరాలో సాయం అందుతుందనే నమ్మకం ప్రజల్లో ఎర్పడిందన్నారు. తొమ్మిది రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నెలకు రూ.మూడు నుంచి రూ.10వేలు ఆర్దిక చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. కుష్టురోగులకు నెలకు రూ.మూడు వేలు ఆర్దిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.బోదకాలు,పక్షవాతం, గుండె ఆపరేషన్, కిడ్ని మార్పిడి, తలసేమియా,డయాలసిస్ రోగులు, హీమోఫీలియా బాధితులకు నెలకు రూ.అయిదు వేలనుంచి రూ.10వేలు ఫించను వాలంటీర్ల ద్వారా పంపిస్తున్నామన్నామని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిని పూర్తి స్దాయిలో నియంత్రించే దిశలో రాష్ట్రంలో వైద్యసేవలను విస్తరిస్తున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.భారత్‌సహా ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న కాన్సర్ మరణాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.మన రాష్ట్రంలోను క్యాన్సర్ మరణాలు అధికంగా వున్నాయన్నారు. ఒక్క 2020లోనే 34వేలమంది క్యాన్సర్ మరణాలు సంభవించాయన్నారు.

అధికారుల నివేదికను అనుసరించి ప్రాథమిక దశలో ఈ వ్యాధిని గుర్తించనందువలనే మరణాలు జరుగుతున్నాయన్నారు.విలేజీ క్లినిక్ నుంచి క్యాన్సర్‌ను గుర్తించే చర్యలు చేపడతామన్నారు. విశాఖ,తిరుపతి,గుంటూరులో క్యాన్సర్ నివారణపై సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పెట్టాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని తమ ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.అందులో భాగంగానే దేశంలోనే ఎక్కడా లేని రీతిలో వైద్యఆరోగ్యంలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చామన్నాంకొత్తగా 809 వైద్యచికిత్సలను ఆరోగ్యశ్రీలో చేర్చామన్నారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎటువంటి బకాయిలు లేకుండా చూస్తున్నామన్నారు.ఎంపానెల్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం,విశ్వాసం కలిగిందన్నారు.

మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారు. ఆరోగ్యశ్రీలో వైద్య చికిత్సలు మే 2019 ఆరోగ్యశ్రీ కింద వైద్యచికిత్స సంఖ్య 1059గా ఉంది.జనవరి 2020లో 2059కి పెంచుతూ సీఎం జగన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.వైద్యం ఖర్చు రూ.1000లకు మించితే ఆ బిల్లులను ఆరోగ్యశ్రీ పరిధిలో చెల్లింపుకు నిర్ణయించారు.జూలై2020లో 2200లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా 54 క్యాన్సర్ చికిత్స ప్రొసీజర్లును చేర్చారు.నవంబర్ 2020లో 2436కి వైద్యసేవలు పెంచారు. బోన్ మ్యారోతో పాటు 235 ప్రొసీజర్లు చేర్చారు.మే-జూన్ 2021లో 2446కు ఆరోగ్యశ్రీ చికిత్సలకు పెంచారు. వీటిల్లో 10 కోవిడ్ ప్రొసీజర్లు చేర్చారు.2022లో 3255కు పెంచుతూ సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు.తాజాగా 809 వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. కొత్త ప్రొసీజరులతో కలిపి 3,255 ఆరోగ్యశ్రీ వైద్యసేవలు వెంటనే అందుబాటులోకి వస్తాయన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో కొన్ని నెట్ వర్కు ఆస్పత్రుల్లో రోగి అప్రూవల్ లభించే లోపటనే నెట్‌వర్కు ఆస్పత్రులు భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారనే అభియోగాల నేపథ్యంలో సీఎం జగన్ తీవ్రంగానే స్పందించారు.అప్రూవల్ జాప్యాన్ని చెల్లించేది లేదని వెల్లడించారు.



విలేకరులతో మాట్లాడుతున్న సిఇఒ గౌతమి

# భారీ అగ్ని ప్రమాదం

≫చేకూర్చారు. ఒకరు స్పృహ కోల్పోవడంతో దగ్గరలోని కార్పొరేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతానికి పరిస్థితి నిలకడగా ఉందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల నుంచి దాదాపు పది ఫైర్ ఇంజన్లు, ఎయిర్‌పోర్టు ఫైర్ ఇంజన్‌తో కలిపి మంటలను గంటల తరబడి ప్రయత్నించి అదుపు చేశాయి. రేణిగుంట డీఎస్పీ రామచంద్ర, ఏర్పేడు సీఐ శ్రీహరి ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి వచ్చారు. ఉద్యోగులు, కంపెనీ ప్రతినిధుల ద్వారా ప్రమాదం జరిగిన తీరు తెలుసుకున్నారు. ప్రాణ నష్టం, ఎవరికైనా గాయాలు అయ్యాయా... తదితర విషయాలు అడిగారు. యాజమాన్య ప్రతినిధులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ గౌతమి కంపెనీని సందర్శించారు. ప్రమాదం జరగడానికి కారణాలపై ఆరా తీశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడం అదృష్టమన్నారు. ప్రమాదాలు జరగకుండా యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారన్నారు. మంటలను అదపు చేయడానికి ఇతర జిల్లాల నుంచి అగ్నిమాపక యంత్రాలను పిలిపిస్తున్నామన్నారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ రమణయ్య మాట్లాడుతూ తిరుపతి జిల్లా నుంచే కాకుండా అన్నమయ్య, చిత్తూరు జిల్లాల నుంచి అగ్నిమాపక యంత్రాలను రప్పించి మంటలను అదుపు చేస్తామన్నారు. విద్యుత్ షార్ట్ ప్రమాదం జరిగిందని యాజమాన్యం తెలుపుతున్నదని, విచారణ చేసి ప్రమాదం ఎలా జరిగిందో నిర్ధారిస్తామన్నారు.

## సిసోడియా

≫మరింత విచారించేందుకు ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని సిబిఐ తరపు న్యాయవాది రౌస్ అవెన్యూ కోర్టును కోరగా ఇందుకు సిసోడియా తరపు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే సిసోడియాను సిబిఐ పలుమార్లు విచారించినందున కొత్తగా మరోదఫా విచారణ చేయాల్సిన అవసరం లేదని సిసోడియా తరపు న్యాయవాది వాదించారు. సిసోడియా ఇంట్లో, కార్యాలయంలో సోదాలు చేసిన సిబిఐకి ఏమీ దొరకలేదని అయినా ఇంకా ఆయన వెంటపడి వేధించడం సరికాదని న్యాయవాది వాదించారు. సిసోడియా అరెస్టు అక్రమమని ఆయనకు వెంటనే బెయిలు మంజూరు చేయాలని కోర్టును కోరారు. అయితే ఈ వాదనలతో సిబిఐ తరపు న్యాయవాది విబేధించారు. లిక్కర్ స్కాంలో సిసోడియా మొదటి ముద్దాయిగా వున్నారని, ఈ కేసులో అన్ని విషయాలు ఆయనకు తెలిసే జరిగాయని కోర్టుకు తెలిపారు. ఈకేసులో సి సోడియాను అనేకమార్లు విచారించినా ఆయన సరైన సమాధానాలు చెప్పకుండా దాటవేత ధోరణిని అవలంభించారని న్యాయవాది తెలిపారు. రెండు నెలల వ్యవధిలో సిసోడియా 18 సెల్‌ఫోన్లు మార్చడంతో పాటు మూడు సింకార్డులు వాడారని ఇదంతా సాక్ష్యాధారాలతో తేలిందని సిబిఐతరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలోనే సిసోడియాను అరె స్టు చేయాల్సి వచ్చిందని, దీనిపై మరిన్ని వివరాలు వెలికి తీసేందుకు ఆయన్ను ఐదు రోజుల పాటు సిబిఐ కస్టడీకి ఇవ్వాలని న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. ఇరువర్గాల వాదనలువిన్న తరువాత దీనిపై తీర్పును రౌస్ అవెన్యూ కోర్టు కొద్దిసేపు రిజర్వ్ చేసింది, ఆ తరువాత సిసోడియాను ఐదు రోజుల సిబిఐ కస్టడీకిఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో సిసోడియా తరపున వాదించిన న్యాయవాది అభ్యంతరాలను కోర్టు తోసిపుచ్చింది. కాగా రౌస్‌అవెన్యూ కోర్టుఆదేశాలమేరకు సిసోడియా మార్చి నాలుగవ తేదీ వరకు సిబిఐ కస్టడీలో వుండాల్సి వుంటుంది.

```
SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:27/02/23

DAY - SINGAM SERIES  Dr No:176
1st Prize Rs.100000/- 979929
2nd Prize Rs.7000/- 27624
3rd Prize Rs.3500/-
00622 05116 06570 44461 46640
47392 62793 84269 96324 98505
4th Prize Rs.200/-
0876 1331 1656 3960 4630 5056 5899
6008 6296 8331
5th Prize Rs.100/-
0715 1873 2872 3186 3372 3645 5427
6003 7521 8773
6th Prize Rs.50/-
0053 1842 2873 4093 5772 7113 9007
0060 2044 2969 4191 5846 7526 9095
0745 2117 2980 4239 5973 7603 9386
0832 2118 3381 4299 6055 7655 9496
0900 2177 3392 4350 6063 7679 9587
0957 2223 3449 4579 6135 7775 9619
1013 2242 3519 4580 6206 7781 9686
1340 2245 3531 4617 6467 7869 9691
1383 2341 3639 4992 6502 7919 9759
1462 2449 3759 5075 6549 8026 9849
1524 2591 3782 5437 6694 8064
1559 2614 3815 5454 6806 8251
1564 2628 3854 5643 6825 8473
1723 2629 3876 5735 6971 8603
1800 2720 4024 5767 7001 8629

DAY - KUIL SERIES  Dr No:176
1st Prize Rs.100000/- 236274
2nd Prize Rs.7000/- 70902
3rd Prize Rs.3500/-
04211 10062 19727 50428 63705
72753 84361 85420 86987 98046
4th Prize Rs.200/-
0102 0896 1447 2543 4673 5048 7505
9173 9597 9873
5th Prize Rs.100/-
0045 1705 3701 3899 4559 8071 8676
9001 9013 9777
6th Prize Rs.50/-
0345 1829 3086 4281 5273 7047 8798
0400 1886 3109 4298 5417 7227 8924
0620 1948 3133 4314 5546 7238 9132
0736 2030 3347 4434 5563 7358 9135
0751 2267 3384 4504 5721 7583 9204
0752 2426 3483 4582 5808 7661 9270
1085 2568 3557 4584 5879 7796 9348
1111 2616 3822 4611 6104 7853 9498
1120 2645 3842 4746 6303 8168 9772
1154 2676 3873 4916 6312 8215 9866
1178 2744 3954 4979 6440 8261
1220 2762 3982 5021 6660 8384
1236 2970 4046 5187 6810 8546
1412 3033 4232 5204 6847 8559
1743 3037 4253 5264 6893 8610

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:27/02/23

DAY - ROSA SERIES  Dr No:176
1st Prize Rs.100000/- 426839
2nd Prize Rs.7000/- 04043
3rd Prize Rs.3500/-
12032 28057 32788 39836 64534
69309 80719 81247 95037 97958
4th Prize Rs.200/-
0484 0495 1495 2176 3254 3513 3729
4257 7482 7785
5th Prize Rs.100/-
0786 1434 2893 4219 6246 6778 7066
7619 7904 9575
6th Prize Rs.50/-
0093 1830 4159 5689 7000 8017 9181
0109 2001 4242 5722 7007 8088 9329
0242 2335 4451 5749 7131 8207 9363
0421 2340 4511 5938 7325 8234 9368
0482 2524 4551 5999 7408 8287 9517
0510 2842 4580 6021 7567 8316 9541
0535 3180 4680 6027 7609 8351 9576
0654 3331 4794 6217 7614 8387 9724
0670 3338 4836 6358 7635 8405 9768
0812 3399 4888 6380 7651 8802 9983
1009 3651 5172 6455 7656 8839
1049 3669 5260 6595 7697 8879
1257 3884 5582 6623 7701 8915
1666 3914 5634 6693 7787 9022
1681 4079 5685 6981 7836 9092

DAY - DEAR SERIES  Dr No:176
1st Prize Rs.100000/- 364185
2nd Prize Rs.7000/- 11698
3rd Prize Rs.3500/-
10147 18506 29032 29164 35898
52933 65753 80652 82349 83951
4th Prize Rs.200/-
1120 2931 3506 4725 5356 6067 6550
8591 9259 9997
5th Prize Rs.100/-
2590 2731 3052 3970 4318 6456 6462
7556 7563 8533
6th Prize Rs.50/-
0134 1330 2368 4157 5522 7701 9007
0223 1353 2494 4245 5538 8014 9122
0321 1492 2654 4374 5666 8104 9504
0401 1669 3053 4432 6097 8278 9637
0490 1797 3073 4531 6669 8316 9775
0546 1811 3163 4585 6680 8364 9782
0551 1859 3279 4755 6846 8398 9812
0806 1900 3420 4881 7070 8425 9825
0809 1990 3595 4983 7120 8431 9983
0921 2004 3796 5219 7186 8523 9985
0944 2006 3798 5275 7244 8542
1011 2045 3835 5318 7330 8629
1129 2111 4028 5323 7334 8793
1233 2128 4056 5442 7656 8802
1314 2295 4086 5498 7685 8956

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:27/02/23

DAY - THANGAM SERIES  Dr No:176
1st Prize Rs.100000/- 551467
2nd Prize Rs.7000/- 98231
3rd Prize Rs.3500/-
11931 15273 24543 30336 31925
52137 66983 68443 79132 93640
4th Prize Rs.200/-
0025 3242 3980 5700 6496 6844 7091
8312 8518 8907
5th Prize Rs.100/-
3205 3772 3775 4676 5021 8108 8294
8367 9161 9227
6th Prize Rs.50/-
0079 1272 2721 4363 6023 6946 8552
0117 1316 2730 4443 6135 6962 8779
0356 1328 2987 4597 6146 6995 8976
0423 1428 3127 4662 6188 7017 8992
0433 1446 3200 4669 6241 7133 9035
0647 1618 3291 4806 6252 7161 9084
0668 1634 3478 5183 6347 7187 9202
0735 1916 3510 5235 6363 7235 9480
0787 1998 3515 5251 6372 7255 9579
0866 2079 3572 5425 6641 7264 9938
0934 2112 3682 5462 6654 7433
0954 2185 3799 5541 6675 7451
1188 2194 3944 5629 6911 7562
1205 2518 4190 5707 6924 8299
1246 2528 4250 5715 6927 8372

DAY - VAIRAM SERIES  Dr No:35
1st Prize Rs.50000/- 624941
2nd Prize Rs.7000/- 21613
3rd Prize Rs.3500/-
00310 01166 16363 18604 61387
66888 77673 77744 83815 86222
4th Prize Rs.200/-
0807 2015 5043 6365 6546 7575 7770
8393 8482 9654
5th Prize Rs.100/-
2284 2615 3091 3372 4222 4652 6244
7054 7221 8266
6th Prize Rs.50/-
0087 1379 3371 4401 5625 7418 8738
0327 1731 3382 4468 5661 7627 8756
0427 1761 3518 4835 5730 7654 9254
0491 2019 3656 4920 5898 7764 9458
0512 2185 3727 4938 6122 7765 9554
0563 2288 3841 4976 6163 7903 9592
0567 2560 3869 5182 6306 7907 9604
0583 2569 3944 5215 6483 8155 9615
0650 2664 4113 5286 6889 8194 9865
0727 2691 4119 5350 6916 8349 9884
0740 2781 4149 5416 7030 8353
0793 2929 4179 5513 7176 8370
0947 2978 4193 5521 7217 8501
1238 3148 4196 5534 7360 8603
1242 3228 4389 5544 7402 8633

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:27/02/23

DAY - NALLANERAM SERIES  Dr No:176
1st Prize Rs.50000/- 345111
2nd Prize Rs.7000/- 58463
3rd Prize Rs.3500/-
30778 33632 45404 45523 72657
78849 82305 94029 94698 98877
4th Prize Rs.200/-
1026 1732 2355 4249 4541 4812 6215
6682 7084 7576
5th Prize Rs.100/-
0235 3100 3431 4949 5700 6336 6438
7632 9772 9918
6th Prize Rs.50/-
0018 1657 3206 4610 5875 7227 9138
0189 1766 3282 4706 6140 7324 9163
0531 1825 3353 4728 6177 7341 9259
0550 1940 3379 4744 6218 7445 9416
0861 2093 3443 4865 6220 7537 9422
1043 2153 3584 4996 6271 7751 9426
1077 2403 3848 5011 6475 7911 9516
1130 2511 3967 5065 6523 8070 9798
1211 2526 4083 5142 6584 8086 9860
1225 2566 4117 5169 6643 8414 9967
1228 2802 4170 5283 6721 8427
1299 2947 4371 5308 6818 8839
1339 3007 4445 5395 6896 8895
1502 3103 4522 5429 6922 9033
1528 3204 4545 5628 6991 9041

DAY - MANI SERIES  Dr No:35
1st Prize Rs.50000/- 335518
2nd Prize Rs.7000/- 69305
3rd Prize Rs.3500/-
00478 01714 35010 40521 40906
43282 49062 60485 80636 88383
4th Prize Rs.200/-
0904 1831 4514 4609 6044 6338 6494
7124 7236 9161
5th Prize Rs.100/-
0757 1926 2727 2869 3751 4050 5748
6287 7293 8671
6th Prize Rs.50/-
0034 1578 3045 4006 5629 7850 9238
0112 1634 3082 4108 5926 8004 9261
0300 1736 3229 4235 5935 8050 9346
0416 1881 3338 4288 5992 8080 9432
0460 1909 3438 4357 6042 8090 9532
0540 2283 3599 4405 6051 8176 9550
0547 2300 3622 4548 6066 8182 9599
0723 2372 3660 4620 6135 8433 9797
0816 2488 3713 4866 6404 8483 9893
0900 2608 3733 4874 6831 8522 9953
0928 2713 3770 5050 6939 8580
1101 2718 3846 5061 7316 8754
1208 2919 3866 5064 7353 8889
1371 2929 3953 5318 7575 8965
1383 3034 3977 5328 7727 9076

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:27/02/23

DAY - KUMARAN SERIES  Dr No:176
1st Prize Rs.50000/- 843848
2nd Prize Rs.7000/- 22850
3rd Prize Rs.3500/-
12308 34975 38855 61771 79634
84766 87920 88912 94245 98458
4th Prize Rs.200/-
0576 1951 1975 2977 4321 5060 5421
5601 6071 8692
5th Prize Rs.100/-
1137 1949 2919 3878 3983 4703 5246
7571 8784 9331
6th Prize Rs.50/-
0211 2037 3845 5212 5950 7767 9291
0267 2122 3853 5261 6303 7787 9583
0579 2238 3905 5318 6468 8030 9608
0658 2410 3928 5412 6511 8135 9739
0760 2600 4063 5457 6868 8287 9752
0835 2657 4150 5586 6876 8326 9754
0881 2763 4204 5593 6883 8379 9783
0986 2774 4313 5615 6900 8396 9785
1127 2813 4475 5671 6985 8443 9791
1777 2980 4561 5821 7038 8469 9992
1780 3068 4825 5840 7164 8699
1782 3191 4848 5874 7387 9011
1790 3239 4876 5880 7419 9109
1909 3791 4907 5906 7432 9123
2008 3838 4971 5932 7765 9143

DAY - VISHNU SERIES  Dr No:176
1st Prize Rs.50000/- 738295
2nd Prize Rs.7000/- 57287
3rd Prize Rs.3500/-
08847 17327 28827 40197 72918
78418 81853 88906 92131 99581
4th Prize Rs.200/-
0152 0602 1478 1584 2405 4378 4662
6147 7881 8518
5th Prize Rs.100/-
1457 2804 3389 3954 4400 4661 8389
8471 8939 8984
6th Prize Rs.50/-
0088 1432 3014 4621 6320 7232 8510
0122 1537 3104 4622 6463 7260 8537
0198 1720 3146 4813 6495 7299 8793
0280 1816 3150 4921 6526 7329 9082
0563 1867 3351 4974 6738 7377 9399
0637 1869 3373 4993 6742 7426 9636
0647 1997 3457 5008 6770 7701 9655
0890 2115 3567 5430 6787 7756 9829
0982 2188 3819 5551 6995 7888 9946
1113 2362 3903 5743 7013 8095 9963
1138 2480 3909 5783 7048 8228
1159 2587 4165 5971 7055 8262
1290 2617 4221 5995 7074 8404
1394 2703 4251 6114 7083 8412
1407 2990 4280 6168 7119 8501

SWARNALAXMI LION  PEARL MONDAY
DrawDate on:27/02/23

DAY - SWARNALAXMI SERIES  Dr No:176
1st Prize Rs.50000/- 831510
2nd Prize Rs.7000/- 64955
3rd Prize Rs.3500/-
18144 29419 31310 42329 53611
64123 75798 86343 97232 97760
4th Prize Rs.200/-
0038 1712 2658 2844 3223 4026 4466
5994 6554 9820
5th Prize Rs.100/-
1751 4442 4995 5920 7295 7547 7955
9033 9285 9661
6th Prize Rs.50/-
0126 1032 2884 4383 5437 7168 9474
0142 1129 3025 4427 5460 7189 9578
0170 1168 3052 4449 5516 7306 9609
0222 1347 3074 4518 5787 7386 9657
0243 1394 3195 4612 5834 7752 9701
0248 1639 3619 4700 5835 7964 9866
0374 1705 3736 4754 5926 8110 9903
0436 2256 3750 4868 6154 8400 9963
0471 2283 3926 4874 6243 8917 9992
0577 2303 3936 4884 6472 9089 9995
0726 2341 4162 4982 6651 9146
0799 2644 4166 5103 6799 9162
0905 2666 4302 5136 6954 9207
1017 2678 4374 5409 6966 9351
1029 2742 4379 5423 7011 9413

DAY - LION SERIES  Dr No:35
1st Prize Rs.50000/- 952185
2nd Prize Rs.7000/- 74206
3rd Prize Rs.3500/-
17133 28675 39281 39808 41483
52724 63640 74511 85625 96502
4th Prize Rs.200/-
0071 0259 1479 1944 2856 3534 4610
4708 6844 7825
5th Prize Rs.100/-
0084 0746 1399 1403 1787 3912 3989
7027 8607 9199
6th Prize Rs.50/-
0061 2355 3706 5193 6878 8425 9169
0081 2437 3811 5608 6897 8439 9206
0340 2594 3997 5651 7084 8542 9214
0390 2597 4162 5652 7160 8610 9313
0411 2613 4258 6057 7239 8613 9328
0607 2684 4288 6077 7267 8682 9438
0628 2910 4373 6202 7340 8694 9535
1417 2915 4423 6209 7538 9006 9596
1425 2990 4439 6229 7568 9041 9621
1518 2999 4479 6330 7604 9045 9852
1538 3220 4599 6392 7636 9084
1586 3233 4723 6628 7736 9087
1588 3345 4797 6718 7802 9089
1676 3432 4940 6742 8084 9106
1706 3644 5118 6790 8404 9166
```

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చి 23న

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి27:** ఆంధ్రప్రదేశ్,తెలంగాణల రాష్ట్రాల్లో ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోలాహలం నెలకొని ఉంది. స్థానిక సంస్థలు,పట్టభద్రులు,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మార్చి 13న జరుగనున్న విషయం తెలిసిందే.

ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నగారా కూడా మోగింది. ప్రస్తుతం ఎపిలో ఏడుగురు ఎమ్మెల్సీలు, తెలంగాణలో ముగ్గురు ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29తో ముగియనుంది.

ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. తెలంగాణలో ఎలిమినేటి కృష్ణారెడ్డి, నవీన్‌రావు, గంగాధర్‌గౌడ్‌ల పదవీ విరమణ చేయను న్నారు. అలాగే ఏపీలో నారా లోకేశ్,భగీరథరెడ్డి, పోతుల సునీత, బచ్చుల అర్జునుడు, డొక్కా మాణిక్య వరప్రసాద్, పెను మత్స సూర్యనారాయణ పదవీ కాలం ముగియనుంది. ఖాళీ అవుతున్న ఈ 10 స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

**ముఖ్యమైన తేదీలు....**

మార్చి 6న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 13 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మార్చి 14న నామినేషన్లు పరిశీలిస్తారు. మార్చి 23న పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజున ఓట్ల లెక్కింపు ఉంటుంది.

**హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా మిర్జా రహమత్ బేగ్ ఏకగ్రీవ ఎన్నిక**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నియోజక వర్గం నుంచి మజ్లీస్ అభ్యర్థిగా మీర్జా రహ్మత్ బేగ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారం మధ్యాహ్నం ముగియడంతో ఎమ్మెల్సీగా బేగ్ ఎన్నికైనట్లుగా ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇదే స్థానానికి మహమ్మద్ రహీంఖాన్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అయితే ఆయన నామినేషన్ పరిశీలించిన అధికారులు చెల్లదంటూ తిరస్కరించారు. దీంతో ఎన్నికల బరిలో ఎంఐఎం అభ్యర్థి రహ్మత్ బేగ్ మాత్రమేమిగిలారు. ఈ నేపథ్యంలోనే రహ్మత్ బేగ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రియాంకఅల ప్రకటించారు. గెలుపు ధృవీకరణపత్రాన్ని మిర్జా రహమత్ బేగ్‌కు ఆర్వో అందించారు. కాగా, హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజక వర్గఎమ్మెల్సీ సయ్యద్ అమీనుల్ హసన్ జాఫ్రీ పదవీకాలం మే1న ముగియనుంది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాదన టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి సోమవారంనాడు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. ఏఅభ్యర్థి కూడా నామినేషన్‌ను విత్ డ్రా చేసుకోకపోవడంతో మొత్తం 21మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లుగా అధికారులు ప్రకటించారు. మార్చి 13న ఉదయం 8 నుంచి సాయంత్రం 4వరకు పోలింగ్ జరగనుంది.

## కోర్టులో మాజీ మంత్రి నారాయణకు చుక్కెదురు

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** టెన్త్ పెపర్ లీకేజీ కేసులో టిడిపి నేత, మాజీ మంత్రి పి.నారాయణకు భారత అత్యున్నత న్యాయస్దానం (సుప్రీంకోర్టు)లో ఎదురు దెబ్బతగిలింది.ఆయన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుఇచ్చిన తీర్పును భారత అత్యున్నత న్యాయస్థానం సమర్ధించింది.పదవ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహరంలో తనకు బెయిల్ మంజూరు చేస్తూ మేజిస్ట్రేట్ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ సెషన్స్ కోర్టులో పోలీసులు దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌కు ఎలాంటి విచారణ అర్హత లేదంటూ నారాయణ విద్యాసంస్థల అధినేత,రాష్ట్ర మాజీ మంత్రి పొంగూరు నారాయణ చేసిన వాదనను ఏపీ హైకోర్టు తోసిపుచ్చింది.సెషన్స్ కోర్టు ముందు పోలీసులు రివిజన్ పిటిషన్ దాఖలు చేయడం సరైనదని హైకోర్టుపేర్కొంది.ఆ పిటిషన్‌కు విచారణ అర్హతఉందని హైకోర్టు స్పష్టం చేసింది. నారాయణకు మేజిస్ట్రేట్ ఇచ్చిన బెయిల్ రద్దు చేస్తూ సెషన్‌కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది.

# తోడేరులో పడవబోల్తా

≫ స్తులు అంతాచెరువు వద్దకు చేరుకున్నారు. ఈవిషయం అధికారులకు తెలియడంతో తక్షణ చర్యలు చేపట్టారు. గల్లంతైన యువకులు చల్లా ప్రశాంత్,మన్నూర్ కళ్యాణ్,బట్టారఘు,పాటి సురేంద్ర,యత్తల బాలాజి,అల్లి శ్రీనాద్.. ఈ యువకులలో ఒకరు సాఫ్ట్‌వెర్ ఉద్యోగం,మరోకరు ఆటో, ఇంకొకకరు అటెండర్‌గా పనిచేస్తున్నారు.మరో ముగ్గురు చదువుకున్న విద్యార్దులు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి స్వగ్రామం తోడేరు గ్రామం కావడంతో తక్షణమే సమాచారం తెలుసుకున్న మంత్రి కేరళలో రాష్ట్ర అధికారిక పర్యటనలో ఉన్నప్పటికి హుటాహుటిన స్వగ్రామానికి తెల్లవారు జాముకల్లా చేరారు. జిల్లా యంత్రాంగాన్ని అ ప్రమత్తం చేశారు.దీంతో జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎస్‌పి విజయరావు, జడ్పిసిఇఒ చిరంజీవి ,ఆర్‌డిఓ రెవిన్యూ అదికారుల సైతం ఘటనా స్థలానికి చేరారు.మంత్రి ఆదేశాలతో కృష్ణపట్నం పోర్టు నుండి ప్రత్యేక రెస్క్యూ టీంను బోటులను యంత్ర సామగ్రిని తోడేరుకు తెప్పించారు. చెరువంతా గాలించారు. ఉదయం 7.30 నుండి ఒక్కోక్క మృతదేహాన్ని వెతికి రెస్క్యూటీం బయటకు తీసుకొని వచ్చారు.ఒక వైపు గజ ఈతగాళ్లు వంద ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువును నలుమూలలా సోదిస్తు ఆదివారం రాత్రి సోమవారం పొద్దుపోయేవరకు కూడా గాలింపు చర్యలు చేపట్టారు. ఇది ఇలా ఉంటే వెలుగులోకి వచ్చిన మృతదేహాలు వద్ద కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. వేకువజామునే మంత్రి కాకాణి గ్రామానికి చేరి చెరువు చెంతనే తిష్ట వేశారు.దీంతో జిల్లా యంత్రాంగం తోడేరు గ్రామంలోనే రత్నగిరి చెరువు వద్ద చేరుకున్నారు. మృతి చెందిన యువకులు ఒకే గ్రామానికి చెంది వుండడంతో గ్రామం అంతా శోకసముద్రంలో మునిగి పోయింది. 30 ఏళ్ల దాటని యువకులు కావడం చేత మృతదేహం వద్ద తల్లిదండ్రులు నూరేళ్ల జీవితం అప్పుడే దేవుడు తీసుకొని వెళ్లాడా అంటు గుండెలు పగిలేలా రోదించారు.

### వారం - వర్జ్యం

**28-2-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, రాత్రి శతభిషం
నవమి ఉ.06-22; రోహిణి ఉ.10-07
వర్జ్యం సా.04-06 ల 05-48
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

### వార్తాఫలం

**మేషం:** రుణాలు తీరుస్తారు. ప్రముఖులను సందర్శిస్తారు.

**వృషభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ధన లాభం.

**కర్కాటకం:** సామాన్యంగా ఉంటుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**సింహం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**కన్య:** ఉద్యోగులకు బాగుంటుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**తుల:** విద్యార్థులకు శుభ యోగం. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృశ్చికం:** ఉద్యోగులకు శుభ యోగం. శుభ వార్తలు వింటారు.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** ప్రయాణ సూచనలున్నాయి. శుభ సమాచారం తెలుసుకుంటారు.

**కుంభం:** దేశాంతర ప్రయాణ సూచన. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మీనం:** వ్యాపారులకు, వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్యంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 13 నెలల చిన్నారికి గుండె మార్పిడి

**● తిరుపతి పద్మావతి హృదయాలయంలో ఆపరేషన్ ● చెన్నైనుండి గుండెను గ్రీన్‌ఛానల్ లేకుండా తరలించిన వైద్యులు**



**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో 13నెలల పాపకు గుండె మార్పిడి శస్త్రచికిత్స చేసి వైద్యులు ప్రాణం పోశారు. చెన్నై నుంచి తిరుపతి గుండెను ఎలాంటి గ్రీన్‌ఛానల్ కూడా లేకుండా పక్కా ప్రణాళికతో తీసుకువచ్చారు. పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో నెలరోజుల్లో రెండవ గుండెమార్పిడి శస్త్రచికిత్సను ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా నిర్వహించడం పట్ల టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,జెఇఒ సదాభార్గవి అభినందనలు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో మీడియాప్రతినిధులకు గుండె మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించడం పట్ల వైద్యుల పనితీరును ప్రశంసించారు.

గుంటూరు జిల్లా మాచర్లకు చెందిన 13నెలల పాపకు గుండె తీవ్రంగా దెబ్బతింది. తల్లిదండ్రులు ఆపాపను విజయవాడలోని ఓప్రైవేట్ ఆస్పత్రిలో చూపించారు. పాపకు గుండె మార్చాలని, తిరుపతిలో టిటిడికి చెందిన పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం గురించి వివరించారు. మూడునెలల క్రిందట పాపను తీసుకుని తల్లిదండ్రులు తిరుపతి పద్మావతిలో అడ్మిషన్ చేశారు. చిన్నారికి సరిపోయే గుండెకోసం వైద్యులు జీవన్‌ధాన్‌లో రిజిష్టర్ చేశారు. మందులతో పాప ఆరోగ్యం కాపాడుతూ వచ్చారు. చెన్నైలోని ఎంజిఎం ఆస్పత్రిలో రెండేళ్ల బాబుకు బ్రెయిన్‌డెడ్ అయ్యిందని,గుండె దానం చేస్తారనే విషయం ఆదివారం పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డికి తెలిసింది. ఎపి జీవన్‌ధాన్ సంస్థ,చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ గణపతి బృందాన్ని సమన్వయం చేసుకున్నారు. ఆదివారం ఉదయం 10గంటలకు మాచర్లలోని పాప తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో రాత్రి 10గంటలకు ఆస్పత్రికి చేరుకున్నారు. రాత్రి 10.30గంటలకు పాపకు అవసరమైన వైద్యపరీక్షలు చేసి గుండె మార్పిడి చేయవచ్చని నిర్థారించుకున్నారు. టిటిడి సహకారంతో అంబులెన్స్, వైద్యబృందం చెన్నైకి చేరుకుని నిమిషం కూడా ఆలస్యం చేయకుండా తెల్లవారుజామున 3గంటలకు తిరుపతికి చేరుకున్నారు. ఉదయం 9.30గంటలకు గుండెమార్పిడి శస్త్రచికిత్స విజయవంతం చేశారు. 30లక్షలు రూపాయలు విలువచేసే ఈ గుండె మార్పిడి శస్త్రచికిత్స టిటిడి ప్రాణదానం, రాష్ట్రప్రభుత్వ ఆరోగ్యశ్రీ పథకాలక్రింద పూర్తి ఉచితంగా చేశామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు.

గుండె మార్పిడి శస్త్రచికిత్సలకు అనుమతి లభించిన నెలరోజుల్లోనే రెండు శస్త్రచికిత్సలు చేయడంతో తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రి వైద్యనిపుణులు దేశంలోనే రికార్డు సృష్టించారని తెలిపారు. ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి మాట్లాడుతూ ఆస్పత్రి ప్రారంభించిన 15నెలల్లోనే 1150 మంది చిన్నారులకు గుండె శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ, ప్రధానమంత్రి ఆరోగ్యబీమా కార్డు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. ఇటువంటి ఆస్పత్రి రాష్ట్రంలోనే తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రి ఒక్కటేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్డ్‌ఆస్పత్రి ప్రత్యేక అధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డి, వైద్యనిపుణులు డాక్టర్ గణపతి,డాక్టర్ సౌమ్య పాల్గొన్నారు.

**జార్ఖండ్ బాబుకు శస్త్రచికిత్స:**

జార్ఖండ్ రాష్ట్రం రాంచీకి చెందిన లుక్సార్‌పర్వీన్ మూడునెలల కుమారుడికి వైద్యబృందం విజయవంతంగా గుండె శస్త్రచికిత్స నిర్వహించారు. తమిళనాడు వేలూరు సిఎంసికి వెళ్లిన పర్వీన్ దంపతులకు అక్కడి వైద్యులు పద్మావతి గురించి చెప్పడంతో తిరుపతికి చేరుకుని అడ్మిట్ చేశారు. వైద్యులు పరీక్షించి 15రోజుల క్రిందట శస్త్రచికిత్స నిర్వహించారు. తన బాబు ప్రాణాలు కాపాడిన టిటిడికి, వైద్యనిపుణులకు కృతజ్ఞతలు తెలిపారు




## 4నుంచి అనంతవరం వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న గుంటూరుజిల్లా తుళ్లూరు మండలం అనంతవరంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్చి 4నుండి 8వతేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. మార్చి 4వతేదీ శనివారం సాయంత్రం 6గంటలకు అంకురార్పణ నిర్వహించనున్నారు. మార్చి 5వతేదీ ఆదివారం ఉదయం 7.45గంటలకు మీన లగ్నంలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. రాత్రి 7గంటల నుండి 9వరకు అశ్వవాహనసేవ నిర్వహిస్తారు. మార్చి 6న రాత్రి 7గంటల నుండి 9వరకు స్వామి అమ్మవార్లకు శాంతి కల్యాణ మహోత్సవం వైభవంగా జరగనుంది. మార్చి 7న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు వసంతోత్సవం, చక్రస్నానం, పూర్ణాహుతి, రాత్రి 7గంటల నుంచి గరుడవాహనం, ధ్వజావరోహణం ఉంటాయి. మార్చి 8న సాయంత్రం 5గంటల నుండి రాత్రి 9వరకు పుష్పయాగం కన్నులపండువగా జరగనుంది. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రతిరోజూ ఉదయం స్వామి, అమ్మవార్లఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం, సాయంత్రం ఊంజల్‌సేవ నిర్వహిస్తారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాలక మండలి చైర్మన్, సభ్యులు, ఇఒ, ఆలయ సిబ్బంది

## దుర్గఘాట్ నుంచి కొండపైకి రెండు ఉచిత బస్సులు

### 30కోట్లతో మహామండప దక్షిణాన జి+2 అన్నదాన భవన నిర్మాణం

### భక్తుల సౌకర్యార్థం వేసవికి చలువ పందిళ్లు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానం నూతన పాలక మండలి ఏర్పాటైన తదుపరి పాలక మండలి చైర్మన్,సభ్యులు, ఆలయ ఇఒలు మొదటి మీడియా సమావేశం నిర్వహించడమైనది. ఈ ప్రెస్ మీట్‌లో పాలక మండలి ప్రతిపాదించిన అజెండా ప్రకారం రాబోవు వేసవి కాలములో భక్తుల సౌకర్యార్థము ఘాట్ రోడ్డు నుండి కొండపైన క్యూలైన్ వరకు, అమ్మవారి గర్భాలయము చుట్టూ మహామండపం అంతస్తు మరియు కొండపైన ఇతర ప్రదేశాల్లో రూ.14,50,000/లులో చలువపందిళ్ల ఏర్పాటుకు ఆమోదించడమైనది. కొండ దిగువన శివాలయం మెట్ల మార్గం నుండి కనకదుర్గానగర్ వరకు వివిధ ప్రదేశాల్లో రూ.11,00,000/-లతో చలువ పందిళ్లు, కొండపైన నడక మార్గములో రూ.5,40,000/-లతో కూల్ పేయింట్లు, భవానీ దీక్ష విరమణ ఉత్సవాల్లో తాత్కాలిక ఏర్పాట్ల ఖర్చు తగ్గించుటకు రూ.13కోట్లతో కనకదుర్గా నగర్ నుండి మహారాజ మండపం వరకు ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ నిర్మాణము, బ్యారేజికి తూర్పున రూ.3,00,000/-లుతో కృష్ణవేణి అమ్మవారి మండపం, రూ.24,00,000/-లుతో కొండ దిగువన దుర్గాఘాట్‌లో డ్రస్సింగ్ రూమ్, క్లోక్ రూమ్, చెప్పుల స్టాండు, తదితరాలు ఏర్పాటు వంటి తీర్మానాలు ఈ అజెండాలో చేయడమైనది. అలాగే భక్తుల సౌకర్యార్థము కొండపైన, దిగువన ఉచిత చెప్పుల స్టాండు ఏర్పాటు చేయుట, హారతులకు వచ్చే భక్తులకు టికెట్టుపై అంతరాలయ దర్శనం లేదా లడ్డు ప్రసాదం ఇచ్చుటకు, దుర్గా ఘాట్ నుండి కొండపైకి, కొండపై నుండి దుర్గాఘాట్‌కు భక్తుల సౌకర్యార్థం దేవాలయ 8 బస్సుల్లో రెండు (2) ఉచిత బస్సు వసతి, దర్శనానికి ఆటంకము కలుగకుండా దర్శనానంతరం ప్రతి భక్తునికి 'చటారి' ఇచ్చే ఏర్పాటుతో పాటు ప్రతి భక్తునికి కుంకుమ ప్రసాదం ఇచ్చే విధంగా అజెండాలో తీర్మానించడమైనది. అలాగే ఆలయంలో దేవతా మూర్తులకు వినియోగించిన పూల నిర్మాల్యముతో దూప్‌స్టిక్స్, అగరుబత్తి తయారు చేసి విక్రయించు వ్యాపార లైసెన్స్‌కు ఈ నెల 9న నిర్వహించిన టెండర్ కమ్ బహిరంగ వేలంపాటలో హెచ్చు రేటు కోట్ చేసిన వారి పేర పాటలను 2023 ఏప్రిల్ 1 నుండి 31 మార్చి 2025వరకు ధర్మకర్తల మండలి పరిశీలించి ఖరారు చేయుట, ఒక సంవత్సర కాలపరిమితికి మెయిన్ స్టోర్, ప్రసాదాల తయారీ విభాగం అన్నదాన విభాగం ఖాళీ సంచులు, ఖాళీ డబ్బాలు తీసుకొనివెళ్లడానికి లైసెన్స్ ధర్మకర్తల మండలి పరిశీలించి ఖరారు చేయడం జరుగుతుందని ఈ అజెండాలో తీర్మానించడమైనది.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

## వివేకా హత్య కేసులో కేంద్రం జోక్యం ఉండదు

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటడిగే హక్కు మాకే ఉంది

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు**

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మాజీ మంత్రి,ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చిన్నాన్న స్వర్గీయ వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో కేంద్రం జోక్యం చేసుకోదని, ఇందులో దోషులైన వారినెవరినీ కాపాడే ప్రయత్నం చేయదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు స్పష్టం చేశారు.సోమవారం స్థానిక కేశవాయనిగుంటలోని బిజెపి పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివేకా హత్య కేసును సిబిఐ దర్యాప్తు చేసి అందులో అనుమానితులను విచారించింది. కేసు కూడా చివరి దశకు వచ్చింది.ఇందులో కడప వైసిపి ఎంపి అవినాష్‌రెడ్డి,ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిలు సూత్రధారులుగా సిబిఐ అనుమానిస్తోంది. అయితే ఈ కేసుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం జోక్యం చేసుకోదని,చట్టం తన పని తాను చేసుకుని వెళుతుందన్నారు.రాష్ట్రంలోని వనరులను అధికార,ప్రతిపక్ష పార్టీలు 60:40 పద్దతిలో దోచుకుంటూ పంచుకుంటున్నారని ఆరోపించారు. గతంలో టిడిపి ప్రభుత్వం చేసిన విధంగానే నేడు వైఎస్సార్సీ ప్రభుత్వం అవినీతి రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. తిరుపతి నగరంలో నివాస ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు తొవ్వేసి అభివృద్ధి పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థిగా తమ పార్టీ తరపున దయాకర్‌రెడ్డికి బి-ఫారం ఇచ్చింది.తమ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు జనసేన మద్దతు ఉందన్నారు.అప్పర్ భద్ర కట్టడం వలన రాయలసీమకు ఎలాంటి నీటి ఇబ్బందులు రావని, సీమకు వచ్చే నీటి వాటాను ఖచ్చితంగా వచ్చేలా చేస్తామని స్పష్టం చేశారు. లక్షల కోట్ల రూ॥లతో రోడ్లు వేసిన ఘనత బిజెపిదేనని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి మొత్తం కేంద్రం నిధులతోనేనని, ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు తమకు మాత్రమే ఉందన్నారు.

## తిరుపతి ప్రజలకు 22ఎ జిఒ మరో షాక్

### చట్టంతో ఆగిన ఆస్తుల క్రయవిక్రయ రిజిస్ట్రేషన్‌లు



**తిరుపతి,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతిలో నివాసముంటున్న ప్రజలకు తిరుమల తిరుపతి దేవస్థానం, రాష్ట్రదేవాదాయ శాఖ తీసుకున్న నిర్ణయంతో, 22ఎ (1)(సి) జిఒ అమలుతో ఆస్తుల క్రయ విక్రయాలు జరగకుండా రిజిస్ట్రేషన్‌లు ఆగిపోయాయి. దశాబ్దాల తరబడి తిరుపతి నగరం పరిసరాల్లో భూములు కొనుగోలుచేసి, పెద్దపెద్ద భవంతులు నిర్మించుకుని నివాసముంటున్న వారికి ఈజిఒ మరో షాక్‌కు గురిచేస్తోంది. తరతరాలుగా తిరుపతిలో ప్రజలు అనుభవిస్తున్న ఆస్తులకు సంబంధించి క్రయవిక్రయాలు జరగకుండా రిజిస్ట్రేషన్‌లు ఆగిపోవడంతో నగరప్రజలకు కంటిపై కునుకులేకుండా చేస్తోంది. ఈ జిఒ 22ఎ విషయం అమలుపై వారంరోజుల క్రిందట టిటిడి అధికారులు జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు నివేదికలు ఇవ్వడంతో ఆ భూముల్లో స్థలాలు కొన్నవాళ్ళు, భవనాలుకట్టుకుని నివాసముంటున్న వారిపరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని 'వార్త' దినపత్రిక ప్రచురించింది. తాజాగా ఈ జిఒపై తిరుపతి నగరంలోని తాళ్లపాకఅన్నమాచార్యులవారి, టిటిడికి సంబంధించిన భూముల రిజిస్ట్రేషన్‌లను నిలుపుదలచేశారు. తిరుపతి కపిలతీర్థం రోడ్డులోని సుమారు 75 ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చారు. దీంతో రెండువేల కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయి. ఇప్పటికే ఈ భూములకు సంబంధించి అనేక సంవత్సరాలుగా క్రయవిక్రయాలతో చేతులు మారాయి. అనేకమంది తమకున్న ఇండ్లను, స్థలాలను,అపార్టుమెంట్‌లను వివిధ బ్యాంకులలో, ప్రైవేట్ ఫైనాన్స్‌లలో అడుమానం పెట్టి బిడ్డల ఉన్నత చదువులకు, ఆడబిడ్డల పెళ్లిళ్లకు బ్యాంకు రుణాలు పొందారు. ఇప్పుడు 22ఎ కారణంగా బ్యాంకులు రుణాలు చెల్లించమని ఒత్తిడి పెంచినట్లు బాధితులు వాపోతున్నారు.

**సిఎం దృష్టికి తీసుకెళ్లాలి: నవీన్‌కుమార్‌రెడ్డి**

తిరుపతిలో ఎన్నికల ముందు ఓట్ల కోసం రాజకీయపార్టీలు ఉద్దేశ్యపూర్వకంగా రిజిస్ట్రేషన్లు నిలిపివేసి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, తిరిగి వారే ఉపసంహరించుకుని తమ ప్రభుత్వం హయాంలో నగర ప్రజలకు మేలుచేశామని ప్రగల్భాలు, ఓటు రాజకీయాలు చేయడం పరిపాటిగా మారిందని రాయలసీమ పోరాటసమితి కన్వీనర్ పి.నవీన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గతంలో 781 జిఒ తీసుకువచ్చినపుడు తిరుపతి నగరప్రజలు తిరగబడటంతో ఉపసంహరించుకున్నారని అన్నారు.

తిరుపతిలో కొరమేనుగుంట, ఆటోనగర్, బైరాగిపట్టెడ, కేశవాయనగుంట, రైల్వేకాలనీ, పెద్దకాపువీధి,ఆర్టీసి బస్టాండు, చింతలచేను, కైకాలచెరువు, డిబిఆర్ ఆస్పత్రి మార్గం, హీరో హోండా షోరూమ్ వెనుక ప్రాంతం, ఉపాధ్యాయనగర్, ఎంకెనాయుడు కాలనీ లాంటివి అనేకం 22ఎ లో చేరాయన్నారు. స్థానిక అధికార పార్టీ నాయకులు, మంత్రులు సిఎం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించకుంటే ప్రజలతో కలసి పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## విద్యార్థుల యూనిఫాంలో మార్పులు

### రాష్ట్ర విద్యామంత్రి బొత్స సత్యనారాయణ



**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చిన ఘనతె ఎపి ప్రభుత్వాదని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేసారు.పేద విద్యార్థులకు కార్పోరేట్ విద్యార్థులకు మించి సదుపాయాలు కల్పించడంతో పాటుగా అత్యాధునిక విజ్ఞానాన్ని అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పోరేట్ విద్యార్థులకు దీటుగా మరింత హుందాగా ఉండటానికి వీలుగా ఏకరీతి దుస్తులు (యూనిఫామ్)లో మార్పులు చేస్తున్నట్లు తెలిపారు.

సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా పేద విద్యార్థులకు మంచి విద్యతో పాటుగా వారిలో ఉత్సాహాన్ని పెంచే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి విద్యాకానుకను విద్యార్థులకు అందిస్తామన్నారు. బడి తెరిచిన తొలిరోజునే విద్యార్థుల చేతిలో ఈ కానుక ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాలలో సోమవారం రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనను బొత్సా సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా,వైద్యరంగాలకు సిఎం జగన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు.వారికి పూర్వ ప్రాథమిక విద్యా స్థాయి నుంచే ఆంగ్ల మాధ్యమం అమలులోకి తీసుకుని రావడమే కాకుండా, అంతే స్థాయిలో తెలుగుకు ప్రాధాన్యత కల్పించారన్నారు. విద్యార్థుల యూనిఫామ్‌లో త్వరలో మార్పులు వస్తాయన్నారు.

పాఠశాలల్లో డిజిలైటేజెషన్ చేసామన్నారు. ప్రతి తరగతి గదిలో స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేస్తామన్నారు. 8వ తరగతిలో విద్యార్థులకు ట్యాబ్‌లు అందించామన్నారు. అవి ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయనే ఫీడ్‌బ్యాక్ ఉందన్నారు. ఢిల్లీ కంటే ఎక్కువగా విద్యారంగంలో సౌకర్యాలు అందిస్తామన్నారు.రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిషేధిస్తున్నామన్నారు. దీనిపై పాఠశాలల నుంచే అవగాహన కల్పిస్తున్నామన్నారు.విద్యార్థులకు ఏ చిన్న ఇబ్బంది వచ్చినా ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు తెలపాలన్నారు.

## సిసోడియా తరహాలోనే కవిత జైలుకు

### తెలంగాణ ఖజానా దోచుకున్న కెసిఆర్: వివేక్ వెంకటస్వామి

**తిరుమల, ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీశ్‌సిసోడియా తరహాలోనే ఎమ్మెల్సీ కవితకూడా జైలుకు వెళ్ళడం ఖాయమని బిజెపి జాతీయ కార్యవర్గసభ్యుడు, మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణా రాష్ట్ర ఖజానాను దోచుకుని కెసిఆర్ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. తనపై వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకే బిఆర్ఎస్ పార్టీని స్థాపించారని విమర్శించారు. తెలంగాణాలో దోచుకున్న అవినీతి డబ్బులతోనే బిఆర్ఎస్ పేరుతో దేశమంతా తిరుగుతున్నారని మండిపడ్డారు.

## జాబ్ మేళాలో 77 మంది విద్యార్థులకు ఉపాధి

### సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి



**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** పాలిటెక్నికల్ విద్యార్థులకు తక్షణ ఉపాధి చూపాలన్న లక్ష్యం మేరకు సాంకేతిక విద్యాశాఖ నిర్వహిస్తున్న జాబ్‌మేళాలు మంచిఫలితాలను ఇస్తున్నాయని ఆ శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గత మూడు రోజులుగా విజయవాడ నగరంలో ఐలాపురం కన్వెన్షన్ సెంటర్‌లో మేథా సర్వో డ్రైవ్స్ ద్వారా నిర్వహిస్తున్న జాబ్ మేళా ముగిసింది .ఈ సందర్భంగా సోమవారం సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగాల మేళాలో 48 మంది సర్వీస్ ఇంజనీర్ ట్రైనీలుగా,29 మంది విద్యార్థులు అప్రెంటీస్‌లుగా ఎంపికయ్యారన్నారు. రాత పరీక్షలో అర్హత సాధించిన బాలికలకు త్వరలో హైదారాబాద్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారని తెలిపారు.మొత్తం 218 మంది విద్యార్థులు మేళాకు హాజరుకాగా, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ విభాగాల్లో డిప్లొమా ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులు ఉపాధి పొందగలిగారన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు డిప్లమో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా సాంకేతిక విద్యాశాఖ అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.వందే భారత్ రైలు ప్రాజెక్టును మేధా సర్వో డ్రైవ్స్ చేపడుతుండగా, మరి కొందరు పాలిటెక్నిక్ విద్యార్థులు అవశ్యకత సంస్థకు ఉందన్నారు.

## శివయ్య దర్శనం కోసం కిట లాడుతున్న ఆలయం

### రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసాయి. వెంటనే శని, ఆది, సోమవారాలొచ్చాయి. ఒక్కసారిగా ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. రెండు నెలల పాటు విరామం లేకుండా పనిచేసిన ఇంజనీరింగ్ అధికారులు ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించటంలో కృషి చేసిన ఆలయ సిబ్బంది సెద తీరక ముందే వేసవి కాలం భక్తులు అన్నట్లు సోమవారం ఆలయంలో రద్దీ చోటు చేసుకుంది. సుమారు 30వేల మంది సోమవారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులుతీసారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనంజనం అన్నట్లు మారింది. సోమవారం సుమారు 30 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమేజనం. సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజుగా భక్తులు భావిస్తారు. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోనిశాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు. తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**అడుగుపెట్టినప్పటి నుంచి దోపిడియే...**

శ్రీకాళహస్తిలో అడుగడుగునా ట్రాఫిక్ ఆంక్షల పేరుతో పోలీసులు హంగామా సృష్టిస్తున్నారు. దాంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్న భక్తులను స్థానికంగా ఓ వైపు ఆటోలు, మరోవైపు లాడ్జిల యజమానులు, ఇంకోవైపుదుకాణం దారులు విచ్చల విడిగా దోపిడి చేస్తున్నారు. ఇక్కడ విధి విధానాలు లేదు. పోలీసుల అదుపు లేదు. ఎవరికి తోచిన విధంగా వారు దోచుకోవటమే లక్ష్యంగా మారింది.

బస్సుదిగిన యాత్రికుల్ని ఆటోల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు మభ్యపెడుతున్నారు.దేవస్థానంకు సంబంధించిన బస సదుపాయాలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సి ఉంది.లేకుంటే ఇంకా భక్తులు దోపిడికి గురౌతూ దేవస్థానం అభాసుపాలయ్యే ప్రమాదంఉంది. ఆలయానికి సంబంధించి దళారుల రాజ్యమనే విమర్శలు వచ్చినపుడు పరిశీలించి పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు.దాంతో ఇక్కడకు వచ్చిన భక్తులు నిలువు దోపిడికి గురౌతున్నారు. స్పీడ్ యుగంలో త్వర త్వరగా దర్శనం చేసుకొని వెళ్లాలనే తపనతో దళారులను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేయించుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణేమో సూపర్ కానీ ఫలితం మాత్రం శూన్యం అన్నట్లు మారింది.

P R సిమెంట్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : పొందూరి వెంకటప్పయ్య కాంప్లెక్స్, 2-79, మొహమ్మద్ షేక్‌పేట, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ 521175
ఫారం INC-26
(కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) నిబంధనలు, 2014) యొక్క నిబంధన 30కు అనుసరించి)
ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం యొక్క మార్పుకు వార్తా పత్రికలో ప్రచురణ కొరకు ప్రకటన తెలంగాణ హైదరాబాద్-500068, GST పోస్ట్, తట్టి అన్నారం, కార్పొరేట్ భవన్, 3వ అంతస్తు వద్ద వున్న సౌత్-ఈస్టరన్ రీజియన్ ప్రాంతీయ డైరెక్టర్ యొక్క కార్యాలయం, కేంద్ర ప్రభుత్వం ఎదుట.
కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) నిబంధనలు, 2014 యొక్క నిబంధన 30 యొక్క ఉప-నిబంధన (5) యొక్క క్లాజ్ (ఎ) మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) యొక్క సంబంధిత విషయంలో
మరియు
సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్ (4) యొక్క విషయంలో మరియు
M/s. P R సిమెంట్స్ లిమిటెడ్
(CIN: U26940AP1984PLC005157)
నమోదిత కార్యాలయం : పొందూరి వెంకటప్పయ్య కాంప్లెక్స్, 2-79, మొహమ్మద్ షేక్‌పేట జగ్గయ్యపేట, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ 521175. ....(పిటీషనర్)
ప్రకటన
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన తెలియచేయునది ఏమనగా 2013 కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 13 క్రింద, ఈ కంపెనీ కేంద్ర ప్రభుత్వానికి 22వ ఫిబ్రవరి 2023న జరిగిన కంపెనీ అసాధారణ జనరల్ సమావేశంలో పాస్ అయిన ప్రత్యేక తీర్మాన రూపముకు సంబంధించిన కంపెనీ యొక్క మెమొరాండమ్ ఆఫ్ అసోసియేషన్ యొక్క మార్పు నిర్ధారణ కోరుతూ కంపెనీ తన నమోదిత కార్యాలయాన్ని 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి' 'తెలంగాణ రాష్ట్రానికి' మార్చే సాధ్యం చేసుకోవటానికి వీలుగా దరఖాస్తుకు ప్రతిపాదించడమైనది.
కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం ఈ ప్రతిపాదిత మార్పు వలన ఏ వ్యక్తి ఆసక్తి అయినా ప్రభావితం అయినట్లయితే అతడు/ఆమె అభ్యంతరాలను అతడు/ఆమె ఆసక్తి స్వభావ వ్యక్తీకరణ, వ్యతిరేకతకు సంబంధించిన ఆధారాలతో సహా సౌత్-ఈస్టరన్ రీజినల్ డైరెక్టర్ కార్యాలయం చిరునామా వద్ద వున్న 3వ అంతస్తు కార్పొరేట్ భవనం, తట్టి అన్నారం, GST పోస్ట్, హైదరాబాద్ 500068 తెలంగాణ రీజనల్ డైరెక్టర్‌కు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 14 రోజులలోగా, MCA-21 పోర్టల్ (www.mca.gov.in) ఫైలింగ్, ఇన్వెస్టర్ ఫిర్యాదు ఫారం దాఖలు చేయడంచేగాని లేదా కారణాన్ని అందచేయడం లేదా రిజిస్టరు పోస్టు ద్వారా గాని అతడు/ఆమె అభ్యంతరాలకు ఒక అఫిడవిట్ మద్దతుతో అప్లికెంట్ కంపెనీకి కాపీతో, అప్లికెంట్ కంపెనీ యొక్క కాపీలో సహా క్రింద పేర్కొన్న నమోదిత కార్యాలయం యొక్క చిరునామాకు అందచేయవలెను.
దరఖాస్తుదారుని తరఫున,
P R సిమెంట్స్ లిమిటెడ్
సం/- సుధాకర్ రెడ్డి వంగల
డైరెక్టర్
(DIN: 07819567)
ప్రదేశం : విజయవాడ
తేదీ : 27-02-2023

వార్త

నాలుక మనం చెప్పినట్లు వినకపోవడమే అన్ని అనర్థాలకు మూలం.

- సెనెకా

# బతుకు నిలిపే చదువు కావాలి!

విద్యార్థి దశలోనే అర్థాంతరంగాతనువు చాలిస్తున్న విద్యాకుసుమాలను చూసి దేశంనివ్వెరపోతున్నది. ఉజ్వల భవితకు బాటలు వేసుకుంటూ భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన ఈ దివ్వెలు అర్థాంతరంగా ఆరిపోతున్నాయి. కన్నవారి కలలనుచిదిమేస్తున్నాయి. వేధింపులు, చదువులతో నెలకొంటున్న మానసిక ఒత్తిడి, ఆత్మనూన్యత తదితరవి విద్యార్థుల ఆత్మహత్యలకు కారణాలవుతున్నాయి. సంఘటనలు జరిగినప్పుడు ప్రాణాలు పోయినప్పుడు, తప్పదనుకున్న సందర్భాల్లో ఏదో ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం, దర్యాప్తులకు ఆదేశించడం, బాధ్యులైనవారిని కఠినంగా శిక్షించిఇలాంటి సంఘటనలు మళ్లీపునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు ప్రకటించడం సర్వసాధారణమైపోయింది. రానురాను విద్యార్థుల ఆత్మహత్యలు దేశంలో పెరిగిపోతుండడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. 1995-2019మధ్య లక్షాడెబ్బైరెండువేల మందికిపైగా వివిధకారణాలతో బలవన్మరణాలకు పాల్పడినట్లు జాతీయ నేరగణాంకాల విభాగంవెల్లడించింది. దేశంలో ప్రతిగంటకు సగటున ఒక విద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు ఆ విభాగం వెల్లడించింది. ఐదురోజులు మృత్యువుతో పోరాడి ఆదివారం రాత్రి తొమ్మిదిగంటల ప్రాంతంలో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మెడికో విద్యార్థి ప్రీతి కన్నుమూసింది. తనను వేధింపులకు గురిచేస్తున్నారని ఆమెఫిర్యాదు చేసిన తర్వాత సంబంధిత ఉన్నతాధికారులు ఆమెతో మాట్లాడి మేముఉన్నాం, నిన్నెవరూ వేధింపులకు గురిచేయకుండా చూస్తాం అని నాలుగు ధైర్యం కలిగించే మాటలుచెప్పి ఉంటేప్రాణం తీసుకునేంతవరకు పోయి ఉండకపోవచ్చుననే వాదనను కొట్టివేయలేం. ఈ సంఘటన మరువక ముందే నిజామాబాద్‌లో మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఉరి వేసుకోగా, విజయవాడలో చదువుతున్న ఖమ్మంకు చెందినమరో మెడికోవిద్యార్థి పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఎందుకోఏమోకానీ మెడికోలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనవుతున్నట్లుచెప్తున్నారు. అసలు మెడికల్ సీటు సంపాదించడమే ఎంతోవ్యయప్రయాసలు చేయాల్సి వస్తుంది. సీటువచ్చిన తర్వాత కూడా అటు మెడిసిన్‌లో కానీ, ఆ తర్వాత పిజిలో కానీ వారు పడుతున్న కష్టాలు అన్నీఇన్నీకావు. ఎందరో మధ్యలోనే వైద్యవిద్య కోర్సును వదిలి వెళ్లిపోతున్నారు. గతఐదేళ్లలో దాదాపు 1166 మంది మధ్యలోనే వైద్యవిద్యను వదిలేసివెళ్లినట్లు జాతీయ వైద్యకమిషన్ ఇటీవలనే వెల్లడించింది. అంతేకాదు దేశంలోని 512 మెడికల్ కాలేజీల్లో గతఐదేళ్లలో 199మంది వైద్యవిద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆ కమిషన్ స్పష్టంచేసింది. ఆత్మహత్యల్లో అరవైశాతంపైగా ఒత్తిడికి సంబంధించినవి ఉంటున్నాయని అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. ఇక దేశవ్యాప్తంగా పరీక్షల ఒత్తిడికారణాలు, ప్రేమ వ్యవహారాలు, కుటుంబ సమస్యలు, అనారోగ్యం లాంటివాటితో రోజురోజుకు విద్యార్థుల బలవన్మరణాలు పెరిగిపోతున్నాయి. ఉభయ తెలుగురాష్ట్రాల్లో 2019లో ఆంధ్రప్రదేశ్‌లో 319మంది విద్యార్థులు తెలంగాణలో 426మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడినట్లు తాజాగా జాతీయ మానవహక్కుల సంఘం (ఎన్‌సిహెచ్‌ఆర్‌సి) నివేదిక స్పష్టంచేస్తుంది. ఆత్మహత్యల నివారణకు తీసుకుంటున్నచర్యలు ఏమిటోతెలపాలంటూఇటీవల ఉభయ తెలుగురాష్ట్రాల ప్రధానకార్యదర్శులను ఎన్‌సిహెచ్‌ఆర్‌సి ఆదేశించింది. విద్యార్థుల ఆత్మహత్యలు దేశప్రధాని నరేంద్రమోడీని సైతం కదిలించాయి. పరీక్షలఒత్తిడిని ఎలా తట్టుకోవాలో తెలియచేస్తూ 'ఎగ్జామ్ వారియర్స్' అనే పుస్తకాన్ని ప్రధాని స్వయంగా రాశారు. విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని ఎలాజయించాలనే విషయాన్ని ఆపుస్తకంలో విశ్లేషించారు. మార్కులకన్నా తమకు సహజంగా ఉండే నైపుణ్యాలపై విద్యార్థులు దృష్టిసారించాలని సూచించారు. మన విద్యా విధానంలో చేసుకున్న, చేసుకుంటున్న మార్పులు విద్యార్థులపై ఒత్తిడిని పెంచుతున్నాయనేది కాదనలేని వాస్తవం. విషయ పరిజ్ఞానంకంటే మార్కుల లక్ష్యమేసాధనగా విద్యాబోధన సాగుతుండడం ఈ పరిణామాలకు దారిస్తున్నది. ప్రాచీన భారతీయ విద్యావిధానంలో కళలకు చక్కటిస్థానం ఉండేది. ఆచరణాత్మక పరీక్షావిధానాన్ని అవలంబించేవారు. నలంద, తక్షశిల, విశ్వవిద్యాలయాల పరీక్షల్లో పాల్గొనేందుకు విదేశాలనుంచి కూడా విద్యార్థులు వచ్చేవారు. మౌఖికవిధానంలో పరీక్షలుండేవి. ఆనాడు తరగతుల్లో తక్కువగా బోధించేవారు. ప్రయోగాత్మకవిద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు. దురదృష్టవశాత్తు ఇప్పటి విద్యలో అధికమార్కులతో ఉత్తీర్ణులు కావడమే ప్రధానమైపోయింది. ఫలితంగా విద్యార్థులు తరగతి, హాస్టల్ గదుల్లో బందీలుగా మారిపోతున్నారు. మరొకపక్క విద్యార్థులను ప్రేరేపించి ఆకట్టుకునే రీతిలో బోధన చేయగలిగిన అధ్యాపకులు క్రమేపీ తగ్గిపోతున్నారు. పాఠ్యాంశాలు ఆచరణాత్మకంగా లేకుంటే ఫలితాలు ఎలాఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలను ఎలా అధిగమించాలో విద్యార్థిదశలోనే వారికి అందించగలిగితే భవిష్యత్తుమీదవారికి భరోసాకలుగుతుంది. అలాంటి చదువులున్నప్పుడే విద్యార్థులకు ఒత్తిడినుంచి ఉపశమనం కలుగుతుంది. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒత్తిడిలేని విద్యావిధానం రూపకల్పన దిశగా మేధావులు ఆలోచించాల్సిన తరుణమిది. వేధింపులు, ర్యాగింగ్‌లాంటి దుశ్చర్యల నుంచికూడా మన చట్టాలు కాపాడలేకపోతున్నాయి. చట్టం చేయడం కంటే అమలే ఎంతో కీలకం. వేధింపులతోనో, మరోరకంగానో మరణాలకు కారకులైన నేరస్తులను ఒక నెలరోజుల్లో శిక్షించేవిధంగా న్యాయవ్యవస్థను సంస్కరించాలి. దుర్ఘటన మరుపురాకముందే శిక్షపడే వ్యవస్థ ఉంటే కొంతలోకొంత చట్టంపట్ల భయం ఏర్పడుతుంది. లేదంటే ఈ దుర్ఘటనలను చట్టాలు ఏమాత్రం ఆపలేవు.

ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులో నుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.



స్వామి వివేకానంద

మారడం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెలుసుకుంటే ఇతరుల్ని మార్చడంలో నీవెంత సఫలత సాధించగలవో నీకు సులువుగా అర్థం అవుతుంది.



ఆర్నాల్డ్ హె.గ్లాసో

## ప్రజావాక్కు



### సానుకూల వాతావరణం ఉందా?

పత్రికలు రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా వ్యతిరేక వార్తలు రాస్తున్నాయని, ఎన్నికల కోడ్ వలనే ప్రోత్సాహకాలు చెల్లించలేకపోయాయని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పడంలో నిజం లేదు. రాయితీ బకాయిలు చెల్లించవద్దని ఎన్నికల కోడ్ చెప్పలేదు. అసలు ప్రభుత్వం వద్ద చెల్లించడానికి నిధులు లేవు. ఇంకా చెప్పాలంటే రాష్ట్రంలో విద్యుత్ పెట్రోల్, డీజిల్ ధరలు అత్యధికం. రోడ్ల పరిస్థితి దయనీయం. విమాన సేవలు రోజురోజుకు తగ్గిపోతున్నాయి. గత నాలుగుసంవత్సరాలుగా రాష్ట్రానికి రావాల్సినపరిశ్రమలు పక్కరాష్ట్రాలకు తరలిపోతున్న వాస్తవం మంత్రి కాదనగలరా? ఇంకా చెప్పాలంటేరాష్ట్రానికి రాజధానిఅంటూ లేకుండాపోయింది. ఉద్యోగులకు జీతాలు చెల్లించడానికినెలనెలా అప్పులుతెస్తున్నారు. ఇంకాపత్రికలు ప్రత్యేకంగా రాయవలసింది ఏముంది. పెట్టుబడులుఎలా వస్తాయి?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కాలం చెల్లిన బస్సులతో ప్రాణాలకు ముప్పు!

రాష్ట్రప్రజారవాణా బస్సులు సరైన మరమ్మత్తులకు నోచుకోక తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. ముఖ్యంగా సంవత్సరాల తరబడి తిరుగుతున్న ఈబస్సులను నిబంధనల ప్రకారం అసలు వినియోగించకూడదు. అయినా మనపాలకులు పట్టించుకోరు. మరోవైపు పూర్తిగా అధ్వాన్నమైన రహదారులు. వీటి దయనీయ పరిస్థితి గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. ఈ నేపథ్యంలో ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని మరీ ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇటువంటి సమస్యలుగడపగడపకు వచ్చితెలుసుకోవాల్సినపనిలేదు. ప్రజాప్రతినిధులు వెంటనే కాలం చెల్లిన బస్సులను ప్రజారవాణాకు ఉపయోగించకుండా ప్రభుత్వాన్ని గట్టిగా కోరాలి.

- భారతీదేవి, ఏలూరు

### అప్పల రాజు వ్యాఖ్యలు కోడ్ ఉల్లంఘనే!

రాష్ట్ర శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రమంత్రి అప్పల రాజు శాసన మండలి రద్దు తీర్మానానికి కట్టుబడి ఉన్నామని కేంద్రం ఆమోదించడమే ఆలస్యం అని ప్రకటించారు. వాస్తవానికి మండలి రద్దు తీర్మానాన్ని నవంబర్ 2021లోనే ఉపసంహరించుకొని అప్పుడూ కేంద్రంపై నెపం నెట్టారు. మంత్రి మండలి, శాసనసభ, గవర్నర్ ఆమోదం పొందిన రద్దు ఉపసంహరణ తీర్మానాన్ని మరుగుపరచి ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్న మంత్రి అప్పల రాజు కోడ్ ఉల్లంఘనకు పాల్పడ్డారు. ఆయనపై రాష్ట్ర గవర్నర్, ఎన్నికల సంఘం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

-జి.రాము, కృష్ణాజిల్లా

### సెల్‌ఫోన్ మాట్లాడుతూ ప్రయాణం

రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కాలంలో జరుగుతూ ఉన్నఅనేక రోడ్డు ప్రమాదాలకుకారణం అధికంగాసెల్‌ఫోన్ వాడుతూ వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణాలుగా సర్వేలు చెబుతున్నాయి. సంబంధిత అధికారులు పెనాల్టీలు విధించకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్ వద్ద కూడా ఫోన్ మాట్లాడినా జరిమానా విధించకపోవడం. అలాగే రోడ్ల మీద నడిచే పాదచారులు కూడా సెల్ మాట్లాడుతూ కూడా ప్రమాదాలకు గురి అవుతూ ఉన్నారు. కారు ప్రయాణం చేసే వారు గంటల తరబడి ఫోన్ మాట్లాడుతూ మృత్యువాతపడిన సంఘటనలు కోకొల్లలు. ఆర్టీసీ బస్ డ్రైవర్లుకూడా అధికంగా ఫోన్ మాట్లాడుతూ బస్‌లను తోలుతూ ఉన్నారు. అధికారులు స్పందించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారి మీద చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జడలపేట, భూపాలపల్లిజిల్లా

### సంఘాలా లేక కిరాయి బ్రోకర్లా?

ఇటీవలికాలంలో సమాజంలో వివిధ సంఘాల నేతల వైపరీత్య ధోరణి చాలా జుగుప్సాకరంగా మారింది. అది కులసంఘమైనా, ఉద్యోగ సంఘమైనా, జర్నలిస్టుల సంఘమైనా మరేదైనా! ఈ పెద్దలంతా ఓ రహస్య ఎజెండాతో నిత్యం మీడియా ముందుకు వస్తూ సమాజాన్ని భ్రష్టుపట్టిస్తున్నారు. మా కులం వారికి ఎమ్మెల్సీ సీటు ఇస్తానని మోసం చేశారంటూ ధ్వజమెత్తుతారు. నిజానికి ఇప్పటికే ఆయా కులాలకు చెందిన ప్రతినిధులు వారి వారి కులాల్లోని పేదలకు సహాయపడింది శూన్యం. ఈ ఘరానా పెద్దలుతమ మనుగడ కోసమే ఈకులం కార్డును వాడుతున్నారని వేరే చెప్పనవసరం లేదు. ఉద్యోగ సంఘాలదీ అదే తీరు. తమ హక్కుల సాధనకు ప్రభుత్వం సలహాదారుని కలవడమేమిటి? అంటే ఉద్యోగులకే తెలియని లాలూచి నడుస్తుందని స్పష్టం అవుతుంది.

-గరిమెళ్ల కృష్ణ, ముస్తాబాద్

### ప్రమాదకర వృత్తుల్లో బాలకార్మికులు

మనదేశంలో బాలలను ప్రమాదకర వృత్తుల్లో పనిచేయించడాన్ని నిషేధిస్తూ 1986లో భారత ప్రభుత్వం ఒక చట్టం తీసుకొచ్చింది. దాని ప్రకారం 18 ప్రమాదకర వృత్తులను, 65 ప్రమాదకర ప్రక్రియలను గుర్తించారు. అందులో మందుగుండు సామగ్రి తయారీ, గాజులు, అద్దాల తయారీ వంటి పరిశ్రమలు ఉన్నాయి. కానీ ఇప్పటికీ శివకాశీ టపాసుల తయారీలో బాలలు పెద్ద సంఖ్యలోనే పాల్గొంటున్నారనే పరిశీలన ఉంది. చట్టాలు చేసినా, చిత్తశుద్ధి లేకపోతే పరిస్థితి ఇలాగే కొనసాగుతుంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తున్న రాజకీయాలు!

***రాజకీయాలు పాలనప్రజల కేంద్రంగా జరగాలికానీ దేశంలోరాష్ట్రాలలో రాజకీయపార్టీలు అధికారం ఎలాగైనా సంపాదించాలనే రాజకీయ వ్యూహాలతో ముందుకెళుతున్నాయి అనేదివాస్తవం. రాజకీయాలు, నాయకులు మారాలి. నీతివంతమైన పాలనరావాలి అని ప్రజలు మాట్లాడుకోవడం ద్వారానో ఎదురుచూడటం ద్వారానో మార్పురాదు. కాబట్టి ప్రజలు కోరుకునే మార్పుకోసం ప్రజలు చైతన్యంతో వివేకంతో వ్యవహరించినప్పుడే నాయకులు పార్టీలు అధికారంకోసం కాకుండా ప్రజలకోసం పనిచేసే రోజులు వస్తాయి. 75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ప్రజలు ఓడి పార్టీలు గెలిచిన రాజకీయాలను చూస్తున్నాం. కానీ ప్రజల కోసం పనిచేసే పార్టీలు నాయకులు వచ్చినప్పుడే పేదవాడికి సహాయం, న్యాయం దొరికి సామాజిక న్యాయంతో కూడిన నవభారత నిర్మాణం జరిగేరోజు కోసం ఎదురుచూద్దాం.***



డాక్టర్ తిరునహరి శేషు

మన రాజకీయాలు మేడిపండు మన దారిద్ర్యం రాచపుండు అని ప్రముఖ కవి ఆరుద్ర చెప్పినట్లే భారతదేశ రాజకీయాలు కనిపిస్తున్నాయి. రాజకీయాలలో రోజురోజుకీ విలువలు పతనమవుతున్నట్లుగానే స్పష్టంగా కనిపిస్తుంది. రాజకీయ పార్టీలు ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, దేశం కోసం కాకుండా అధికారం కోసం, పదవుల కోసం పనిచేస్తున్నట్లుగానే కనిపిస్తుంది. ప్రజాస్వామ్యాన్ని దాని విలువలను ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలే కాపాడాలి. కానీ కంచే చేను మేసిన చందంగా ప్రజలను ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పార్టీలు, ప్రభుత్వాలు తమ అధికార దాహం కోసం తమ వ్యక్తిగత స్వార్థం కోసం పనిచేస్తూ ఆయా వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే కాదు ప్రజాస్వామ్య వ్యవస్థకి తద్వారా ప్రజలకి నష్టం కలిగిస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో సిద్ధాంతాల ప్రాతిపదికగా ఎన్నికలవేళ మాత్రమే రాజకీయాలు చేసిన పార్టీలు ప్రస్తుతం దేశంలోని రాజకీయ పార్టీలు అధికారం కోసం దానిని లాగైనా నిలుపుకోవడం కోసం ఏమైనా చేయడానికి సిద్ధపడటంతో రాజకీయాలు అధికారం, పదవులు చుట్టూ ప్రదిక్షణ చేస్తున్నట్లుగానే కనిపిస్తుంది. రాజకీయాలలో డబ్బు, కులం, మతం ప్రవేశంతో రాజకీయాల ప్రధాన లక్ష్యాలు దెబ్బతిన్నట్లుగానే కనిపిస్తుంది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌కి జరిగిన ఎన్నికల అనంతర మేయర్ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికలలో జరిగిన పరిణామాలు జుగుప్సాకరంగా కనిపించాయి. మూడు కార్పొరేషన్లుగా ఉన్న ఢిల్లీ ఒకే కార్పొరేషన్‌గా (ఎంసిడి) మారిన తరువాత జరిగిన ఎన్నికలలో 15 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ ఏలుబడిలో ఉన్న కార్పొరేషన్‌లో ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ కార్పొరేషన్ ఎన్నికలలో కూడా జయకేతనం ఎగరవేసింది. మొత్తం 247 కార్పొరేషన్ డివిజన్‌లు ఉన్న ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో 134 డివిజన్‌లలో ఆమ్ ఆద్మీ పార్టీ 104 డివిజన్‌లలో భారతీయ జనతాపార్టీ 9 డివిజన్‌లలో కాంగ్రెస్ పార్టీలు గెలుపొందాయి. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి కావలసిన మెజార్టీని ఆమ్ ఆద్మీ పార్టీ సాధించినా నామినేటెడ్ సభ్యులు ఎక్స్ అఫిషియో సభ్యుల బలంతో ఎలాగైనా మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని భారతీయ జనతాపార్టీ ప్రయత్నించడంతో అసలు వివాదం మొదలైంది. అనేక పర్యాయాలు మేయర్ ఎన్నిక వాయిదా పడిన దరిమిలా ఆప్ సుప్రీంకోర్టుకి వెళ్లటం, నామినేటెడ్ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనరాదనే తీర్పుతో ఎట్టకేలకి ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన షెల్లీ ఒబెరాయ్ మేయర్‌గా ఎన్నికైనారు. కానీ స్టాండింగ్ కమిటీల ఎన్నికల సమయంలో కూడా ఆమ్‌ఆద్మీ పార్టీ బిజెపి పార్టీలకు చెందిన కార్పొరేటర్ల మధ్య జరిగిన ఘర్షణ ప్రజాస్వామ్య విలువలను దిగజార్చే విధంగానే ఉన్నాయి. 15 సంవత్సరాలుగా ఢిల్లీ కార్పొరేషన్‌లో అధికారంలో ఉన్న భారతీయ జనతా



పార్టీ, మూడు పర్యాయాలు ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీలు ఢిల్లీ ప్రజలు ఎదుర్కొంటున్న కాలుష్య మురికి వాడలలో ఉన్న సమస్యలకి పరిష్కారంచూపలేని పార్టీలు భవిష్యత్తులో ఇదే విధమైన ఘర్షణాత్మకమైన వైఖరితో ప్రజలకు ఏవిధంగా మేలు చేస్తారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రెండు పార్టీలు ఢిల్లీ మేయర్ పీఠాన్ని చేజిక్కించుకోడానికి వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదే. ఢిల్లీ కార్పొరేషన్ మేయర్ పీఠం కోసం మెజార్టీ లేకపోయినా భారతీయ జనతాపార్టీ వ్యవహరించిన తీరు గతంలో చండీఘర్ కార్పొరేషన్‌కి జరిగిన ఎన్నికలలో కూడా ఆమ్ ఆద్మీ పార్టీకి మెజార్టీ వచ్చినా మేయర్ పీఠాన్ని బిజెపి చేజిక్కించుకున్న తీరు కర్ణాటక, మధ్యప్రదేశ్‌లో, గోవా మహారాష్ట్రలలో భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తీరు చూస్తుంటే దేశం కోసం ధర్మం కోసం అని చెబుతున్న భారతీయజనతాపార్టీ కూడా నిబంధనలను అడ్డం పెట్టుకుని రాజకీయ అధికారం కోసం అడ్డదారులు తొక్కుతుందనే అభిప్రాయం కలగకమానదు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆర్టికల్ 356ని ఉపయోగించి రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన పెట్టిన విధంగానే ఇప్పుడు భారతీయ జనతాపార్టీ కూడా గవర్నర్లను అడ్డం పెట్టుకుని ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్న తీరు ఆహ్వానించదగిన పరిణామం కాదు. లోక్‌పాల్ బిల్లు కోసం రాజకీయాలలో అవినీతి నిర్మూలన కోసం పాలనలో పారదర్శకత కోసం అన్నాహజారేతో కలిసి పోరాడిన కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీ పెట్టి ఢిల్లీ, పంజాబ్‌లలో అధికారంలోకి వచ్చిన తరువాత ఆప్ ప్రభుత్వాలపై మంత్రులపై, ఎమ్మెల్యేలపై వస్తున్న అవినీతి ఆరోపణలు స్వయంగా ఆప్‌లో కీలక నేతలైన కేజ్రీవాల్ మనిష్ సిసోడియాలపై ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ప్రమేయం ఉందనే ఆరోపణలు రావడంతోపాటు మనీష్ సిసోడియా అరెస్టుతో ఆప్ కూడా ఆతాను ముక్కే అని ప్రజలు విశ్వసించే అవకాశం లేకపోలేదు. గతంలో కాంగ్రెస్ అవలంబించిన తిరోగమన రాజకీయాలని అటుఇటుగా ఇప్పుడు భారతీయజనతాపార్టీ అనుసరిస్తుందనే చెప్పాలి. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు అధికార పార్టీలు ప్రతిపక్ష పార్టీలు అనే తరతమ బేధం లేకుండా అధికారంకోసం సిద్ధాంతాలను ప్రజలను పక్కనపెట్టి చేస్తున్న రాజకీయాలు జుగుప్సాకరంగా మారుతున్నాయనే భావన ఏర్పడింది. సెల్ కంపెనీల ఏర్పాటు అకౌంటింగ్‌లో మోసాలద్వారా భారతదేశానికి చెందిన కార్పొరేట్‌వ్యాపార దిగ్గజం అదాని ప్రపంచ కుబేరుల జాబితాలో మూడవ స్థానానికి చేరడానికి ప్రభుత్వ పెద్దలు సహకరించారని హిండన్‌బర్గ్ లాంటి సంస్థలు చేసిన ఆరోపణలకి బాధ్యతగా దేశ ప్రధాని కనీసం సమాధానం చెప్పడానికి కూడా ఇష్టపడడం లేదంటే రాజకీయాలు ప్రభుత్వాలు, పాలకులు ప్రజలకు జవాబుదారీగా ఉండనవసరం లేదు అనే భావనతో ఉన్నారనే అభిప్రాయం కలగక మానదు. రాజకీయాలు పాలన ప్రజల కేంద్రంగా జరగాలి కానీ దేశంలో రాష్ట్రాలలో రాజకీయ పార్టీలు అధికారం ఎలాగైనా సంపాదించాలనే రాజకీయ వ్యూహాలతో ముందుకెళుతున్నాయి అనేది వాస్తవం. రాజకీయాలు, నాయకులు మారాలి. నీతివంతమైన పాలన రావాలి అని ప్రజలు మాట్లాడుకోవడం ద్వారానో ఎదురుచూడటం ద్వారానో మార్పు రాదు. కాబట్టి ప్రజలు కోరుకునే మార్పు కోసం ప్రజలు చైతన్యంతో వివేకంతో వ్యవహరించినప్పుడే నాయకులు పార్టీలు అధికారం కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసే రోజులు వస్తాయి. 75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ప్రజలు ఓడి పార్టీలు గెలిచిన రాజకీయాలను చూస్తున్నాం. కానీ ప్రజల కోసం పనిచేసే పార్టీలు నాయకులు వచ్చినప్పుడే పేదవాడికి సహాయం, న్యాయం దొరికి సామాజిక న్యాయంతో కూడిన నవభారత నిర్మాణం జరిగేరోజు కోసం ఎదురుచూద్దాం. ●

# యుద్ధం ఆపే శక్తి భారత్‌కే ఉంది!

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి యేడాది పూర్తి అయిన తరుణంలో ముగింపునకు మార్గం ఏదీ కనపడలేదు. అసలు ఎవరిది పై చేయి అనేది కూడా స్పష్టం కావడం లేదు. ఉక్రెయిన్ ఎంత దెబ్బ తినిందో, రష్యా కూడా సుమారుగానే దెబ్బ తినింది. పట్టుదల, పట్టింపులు రెండు దేశాలు విడనాడటం లేదు. పై అంటే పై అనే ధోరణిలో ఉన్నాయి. ఈ దిశలో యుద్ధం ఆపాలనే శాంతి సంస్థ ఐక్యరాజ్యసమితి ఏ నిర్ణయం తీసుకోవడం లేదు. అగ్రరాజ్యం అమెరికా, ఉక్రెయిన్ పక్షం ఉన్నట్లు మొన్న బైడెన్ పర్యటనతో పూర్తిగా అర్థమయింది. దీనితో ఉక్రెయిన్‌కు క్రొత్త ఊపువచ్చినట్లు అయింది. భారత్ ఎప్పుడూ శాంతి కోరుకుంటుంది. అయితే ఏ దేశ అంతరంగిక వ్యవహారాలలో తలదూర్చదు అనే విషయం అందరికి తెలిసిందే. ఇక్కడ భారత్ సంధించిన ప్రశ్న ఏంటంటే రెండు దేశాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం ఎవరి దగ్గర ఉంది అనే ప్రశ్నకు ఏ దేశం కూడా స్పష్టమైన సమాధానంఇవ్వడం లేదు. ఉక్రెయిన్ శాంతి ముసాయిదాకు భారత్ దూరంగా ఉంది. ఎందుకనిప్రశ్నిస్తే రష్యాతో ఏళ్ల తరబడి ఉన్న స్నేహమే తప్పా ఇంకేమి లేదు. భారత్ అటు రష్యాకు కానీ, ఇటు ఉక్రెయిన్‌కు కానీ నచ్చజెప్పే స్థితిలో లేదు. అయితే భారత్‌ది శాంతిపక్షమే తప్పా ఏ దేశాలకు కొమ్ముకాయదు. రష్యాతో మాకు స్నేహమే తప్పా వైరుధ్యం లేదు అనే మిషతో భారత్ ఉంది. జనరల్ అసెంబ్లీలో ఉక్రెయిన్ ప్రవేశపెట్టిన శాంతి ప్రణాళికకు భారత్ సహకరించలేదు. శాంతి ప్రణాళికపై జరిగిన ఓటింగ్‌లో భారత్‌తో సహా ముప్పై రెండు దేశాలు దూరంగా ఉన్నాయి. ఉక్రెయిన్‌కు అనుకూలంగా మెజారిటీ ఓట్లు వచ్చినా భారత్ సహకరిస్తేనే యుద్ధం ఆగుతుంది. యుద్ధం ఆపే శక్తి భారత్‌కు మాత్రమే ఉంది. రష్యాకు, భారత్ కాస్త తీవ్రంగా, సుతిమెత్తగా చెబితే యుద్ధం ఆగుతుంది. శాంతి చర్చలు ఫలిస్తాయి. అయితే రష్యాకు చెప్పే స్థితిలో భారత్ లేదు. రెండు దేశాలమధ్య స్నేహసూత్రం బలంగాఉంది. అటుమాస్కో, కీవ్ రెండింటికి సమదూరం భారత్ పాటిస్తూ స్వతంత్ర వైఖరి అనుసరిస్తోంది. అందుకే అమెరికా కూడా భారత్‌ను ఏమి ప్రశ్నించలేని స్థితి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కి భారత్‌లో పర్యటిస్తే యుద్ధం ముగింపుకు ఓ ప్రణాళిక ఏర్పడవచ్చు. అదే దిశలో రష్యా అధినేత పుతిన్ కూడా భారత్‌కు వస్తే యుద్ధ నివారణకు మార్గం ఏర్పడుతుంది. ఇక్కడ భారత్ తెలివిగా వ్యవహరించితే రెండుదేశాలను ఒప్పించవచ్చు. అలా ఒప్పించేశక్తి భారత్‌కే ఉంది. భారత్‌ది ఎప్పటికీ శాంతి పక్షమే అని రెండు దేశాలు తెలుసుకుని, భారత్ నెరిపే శాంతిదౌత్యం రెండు దేశాలు అంగీకరించాలి. ఒకవేళ ఆయా దేశాధినేతలు భారత్‌కు రాకపోవడానికి సుముఖత చూపకపోతే మధ్యేమార్గంగా మరో దేశాన్ని ఎన్నుకోవాలి. యుద్ధం ఆగిపోవాలని టర్కీ, ఫ్రాన్స్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి నెరవేరలేదు. టర్కీ ముందుకు వచ్చినా ఆ దేశంలో వచ్చిన తీవ్ర భూకంపాల సమస్యలతో సతమతమవుతోంది. ఇక ఫ్రాన్స్ దేశం ముందుకు వచ్చి భారత్‌ను ఆహ్వానిస్తే యుద్ధం ఆగిపోవడానికి వీలు ఉంటుంది. అయితే భారత్ చేసే శాంతి విధానాలు రష్యా, ఉక్రెయిన్ దేశాలు ఎంతవరకు ఆమోదిస్తారనే విషయం తెలపడం లేదు. ఈ విషయంలో రష్యాకు, భారత్ నచ్చచెప్పినా, ఉక్రెయిన్ శాంతి మార్గం అనుసరించాలి. రష్యా కూడా భారత్ శాంతి ఫార్ములాను ఆమోదించాలి. మొత్తానికి రెండు దేశాలమధ్య వైరుధ్యాలు, దాడులు పోయి శాంతి నెలకొనాలి అంటే అది భారత్‌కే సాధ్యం. కనుక భారత్ శాంతి విధానాలు రష్యా, ఉక్రెయిన్ దేశాలు ఆమోదించాలి. అప్పుడే యుద్ధం సమాప్తం కాగలదు. ●

# పరిశోధన, అభివృద్ధికి ఏదీ ప్రాధాన్యం?

ఐ.ప్రసాదరావు

సి.వి.రామన్ 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న తేదీ ఫిబ్రవరి 28నే. 1987నుంచి మనదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నాం. అనాదిగా భారత విద్యావ్యవస్థలో జ్ఞాన సముపార్జనతోపాటు అనేక ఆవిష్కరణలకు నాంది పలికారు. ఆర్యభట్టు, వరహామిహిరుడు, భాస్కరాచార్యులు, సుశ్రుతుడు గణిత, ఖగోళ, వైద్యశాస్త్రాల్లో అనేక కొత్త విషయాలు ఆవిష్కరణచేసి, దేశ విదేశాల్లో మనదేశ గొప్పతనాన్ని ఇతర దేశాలకు ప్రచురింపచేశారు. తదుపరి సమాజంలో ఉన్న అసమానతలపై, మూఢనమ్మకాలపై రాజారామ్ మోహన్ రాయ్, జ్యోతిరావుఫూలే, కందుకూరి వీరేశలింగంపంతులు, గురజాడ అప్పారావు, అంబేద్కర్ వంటి వారు తమతమ రచనలు, క్రియలుద్వారా ప్రపంచానికి నూతన సందేశం ఇచ్చారు. గత శతాబ్దంలో సి.వి.రామన్, జగదీష్ చంద్రబోస్, శ్రీనివాస రామానుజన్, యల్లాప్రగడ సుబ్బారావు, మదర్ థెరీసా, అమర్త్యసేన్, అబ్దుల్ కలామ్, కైలాస సత్యార్థి వంటి వారు వివిధ రంగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి దేశానికి ఖ్యాతి తెచ్చారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం మనదేశంలో ఉన్న నిరక్షరాస్యత, అంధ విశ్వాసాలను నిర్మూలించడానికి విద్యతోపాటు 'సైంటిఫిక్ టెంపర్' కలిగి ఉండాల్సిన అవసరం ఉందని సాక్షాత్తు రాజ్యాంగంలో నిర్దేశించారు. ఆ లక్ష్యాన్ని సాధించడానికి వివిధ విశ్వవిద్యాయాలు స్థాపించారు. ముఖ్యంగా శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం ద్వారా నూతన ఆవిష్కరణలు చేయాలి అనే భావనతో అంతర్జాతీయ స్థాయిలో మనదేశంలో పౌరులు విజ్ఞాన సముపార్జన చేయాలనే ఉద్దేశంతో ఐఐటీలు, ఐఐఎం, వైద్యకళాశాలలు ఎయిమ్స్, అంతరిక్ష పరిశోధనా సంస్థలు, లేబరేటరీలు, గ్రంథాలయాలు, అణుశక్తి కేంద్రాలు ఏర్పాటుచేశారు. వాటిఅభివృద్ధికి, పరిశోధనలకు తగిన నిధులు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. అందుచేతనే స్వాతంత్ర్యం వచ్చిన మూడు దశాబ్దాల కాలంలోనే అనేక ఇనుము ఉక్కు కర్మాగారాలు, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, విద్యుత్ కేంద్రాలు, వైద్యపరీక్షలు, ఆస్పత్రులు, అంతరిక్ష పరిశోధనా సంస్థలు ఏర్పాటు చేసుకోగలిగాం. ముఖ్యంగా ఇందిరాగాంధీ హయాంలోనే అణుపరీక్షలు నిర్వహించాం. స్వదేశీ పరిజ్ఞానంతో నేడు అంతరిక్షంలోకి వివిధ శాటిలైట్స్‌ను పంపగలుతున్నాం. వందేభారత్‌రైళ్లు కూడా స్వదేశీ పరిజ్ఞానంతో నడుస్తున్నాయి. ఇతర దేశాల ఉపగ్రహాలను కూడా విజయవంతంగా రోదసీలోకి పంపగలుగుతున్నాం. దీనికంతటికి కారణం ప్రభుత్వాలు, పాలకులు విద్య, వైద్యానికి ఎక్కువ నిధులకు ప్రాధాన్యత ఇచ్చుటయే. అదేవిధంగా పరిశోధనలకు, అభివృద్ధికి (ఆర్ అండ్‌డి) ఎక్కువగా నిధులు మంజూరు చేయడం జరిగింది. నేషనల్ సైన్స్ కాంగ్రెస్ సదస్సుల ద్వారా అనేక విషయాలు చర్చలు జరిపి, విజ్ఞానాన్ని సమాజానికి అందించేవారు. ముఖ్యంగా పి.ఎమ్ భార్గవ్ చేసిన కృషి మరువలేనిది. సాధారణంగా మానవ మనుగడ, అభివృద్ధి ఈ సమాజంలోని అసమానతలను ఎదుర్కొనుటద్వారా, ఏమిటి? ఎందుకు? ఎలా? అని ప్రశ్నించుకొనుట ద్వారా ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని నిలబడుట ద్వారా సాధ్యమవుతుంది అనిగ్రహించాలి. అదే సమయంలో దేశాధినేతలు రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, టెక్నాలజీ, విద్యావైద్యరంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. విశ్వవిద్యాలయాల్లో నూతన కోర్సులు, సబ్జెక్టులు ప్రవేశపెట్టారు. విజ్ఞానవంతులను, అనుభవం నైపుణ్యాలు ఉన్నవారిని యూనివర్సిటీ ఛాన్సలర్‌గా నియమించేవారు. స్వయం ప్రతిపత్తిగా విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, యుజిసి. యన్.సి.ఈ.ఆర్.టి, సంస్థలు పనిచేసే విధానం ఉండేది. అందుచేతనే ఆ



సమయంలో అనేకమంది మేధావులు డాక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు దేశంలో ఉద్భవించారు. ప్రజలకు దేశానికి సేవ చేసి, పేరుప్రఖ్యాతులు పతకాలు సాధించారు. అయితే ఇటీవల కాలంలో ముఖ్యంగా 2014 నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం విద్యావ్యవస్థలో శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రమోట్ చేయడానికి బదులు, కాషాయికరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. పాఠ్యాంశాల్లో మతపరమైన అంశాలు, దేశభక్తి పేరుతో వాస్తు, సంస్కృతం వంటి అంశాలకు ప్రాధాన్యం కల్పిస్తున్నారు. యూనివర్సిటీల్లో చదువుకున్న విద్యార్థుల్లో కూడా మత, భాషా, ఆహార పదార్థాలకు, సంబంధించిన వివిధ ఘర్షణలు చోటుచేసుకునేవిధంగా ప్రభుత్వాలు పరోక్షంగా ప్రోత్సహిస్తున్నట్లు కనపడుతుంది. అధికార పార్టీ నాయకులకు పార్టీ సిద్ధాంత అనుచరులకు యూనివర్సిటీల్లో పెద్ద పీటవేస్తూ మతపరమైన అంశాలకు ప్రాధాన్యం ఇచ్చే విద్యను అందించేందుకు కృషి చేయడం జరుగుతుంది. భారత రాజ్యాంగం ఆశయాలైన ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద సమాఖ్య వ్యవస్థకు తక్కువ ప్రాధాన్యత కలిగించే రీతిలో పాఠ్యాంశాలు తయారు చేస్తున్నారు. ఈ ఆధునిక కాలంలో ప్రపంచ దేశాలన్నీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగుతుంటే దీనికి భిన్నంగా మనదేశంలో యన్.ఇ.పి-2020 ద్వారా భారత సమాజాన్ని తిరోగమనంవైపు పయనించేటట్లు చేయడం బాధాకరం. అన్నిటికంటే ముఖ్యంగా విద్యను కమర్షలైజేషన్, కమ్యూలైజేషన్, కార్పొరేటీకరణ చేస్తూ, ఇంకా అసమానతలను పెంచేవిద్యను అందించేందుకు కృషి చేయడం జరుగుతుంది. రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధాన్యత తక్కువగా ఇస్తున్నారు. బడ్జెట్లో నిధులు కేటాయింపులు అరకొరగా ఉండుట గమనార్హం. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం లేదు. నూతన పరిశోధనలకు కనీసం రిసెర్చ్ పేపర్స్ సమర్పించే వారి సంఖ్య కూడా అతి తక్కువగా ఉండుట గమనార్హం. పేటెంట్ రైట్స్ కోసం తాపత్రయం పడేవారి సంఖ్య తక్కువగా ఉంటుంది. అందుచేతనే 'నోబెల్ బహుమతి' గ్రహీతలు మనదేశం నుంచి ఇటీవల కాలంలో ఉండుటలేదు. ఇకనైనా పాలకులు గ్రహించాలి. కొద్దిపాటి సహాయం ప్రభుత్వాలు అందిస్తే ఎంత అద్భుతమైన ఆవిష్కరణలు జరుగుతాయో. తాజాగా కరోనా వైరస్ టీకాలు భారత బయోటెక్ కంపెనీ 'కోవాక్సిన్' తయారు చేయడం ద్వారా తేటతెల్లమయింది. అంతేగాని కరోనా వైరస్ వచ్చిన సమయంలో గంగలో మునగండి, గోమూత్రం తాగండి వంటివి ప్రచారం చేయడం ద్వారా ఎంత నష్టం వాటిల్లిందో మనం అందరం ప్రత్యక్షంగా చూశాం. ఇటువంటి మూఢనమ్మకాలను ప్రచారం చేయడం పాలకులకు, ప్రజాప్రతినిధులకు తగని పని. పాలకులు ప్రభుత్వాలు పౌరులను వివేచనా పౌరులుగా తీర్చిదిద్దాలి. మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలపై సైన్స్ ఆధారంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఎదుర్కొనే విధంగా ప్రోత్సహించాలి. యూనివర్సిటీల్లో ఆధునిక కాలంలో దేశ ప్రజలకు అదే సమయంలో అంతర్జాతీయస్థాయిలో భారతీయులు విజ్ఞానంతో జీవించేవిధంగా నూతన కోర్సులు సబ్జెక్టులు ప్రవేశపెట్టాలి. రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధాన్యత ఎక్కువగా ఇవ్వాలి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు డబ్బులు సంపాదించే చదువులకే ప్రాధాన్యత ఇచ్చే స్థితినుంచి బయటపడాలి. సమాజానికి, దేశానికి ఉపయోగపడే వ్యక్తులుగా, రిసెర్చ్ చదువులను ప్రోత్సహించాలి. మత మూఢవిశ్వాసాలను, ఆచారాలను విడిచిపెట్టడం నేర్పాలి. అందరూ సమానమే అనే భావన అందరిలో రావాలి. కుల, మత, జాతి లింగబేధం లేకుండా అందరూ కలిసిఉండే తత్వాన్ని ప్రోత్సహించాలి. దీనికి కారణమయ్యే విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలి. చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా, నైపుణ్యాలుండే విద్య అందించాలి. సృజనాత్మక ఆలోచనలు చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు అవసరమయ్యే ఆవిష్కరణలు చేయడానికి వీలుగా నేటి విద్యార్థులకు రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్, టెక్నాలజీ విద్యకు, సామాజిక శాస్త్రాలకు, వైద్యవిద్యకు అధికప్రాధాన్యత ఇవ్వాలి. విద్య, వైద్య రంగాలకు ఏప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తారో, ఆ దేశాలు అన్ని ప్రపంచంలో అన్నింటా ముందంజలో ఉంటాయి అని నేటి పాలకులు గ్రహించుటయే ఈ జాతీయ సైన్స్ దినోత్సవం పరమార్థం. 'ప్రపంచ మానవ శ్రేయస్సుకోసమే సైన్స్' అనే థీమ్‌తో ఈ సంవత్సరం మనదేశంలో జరుపుకుంటున్న జాతీయ సైన్స్ దినోత్సవం ఆశయం నెరవేరుతుంది. ●

విజయవాడ వార్త

# మరిన్ని పతకాలు సాధించి,పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలి

**: సిపి క్రాంతి రాణా టాటా**

**విజయవాడ క్రైం,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త**

మరిన్ని పతకాలను గెల్చుకొని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో పతకాలు సాధించిన పోలీస్ అధికారులను సోమవారం ఆయన తన కార్యాలయంలో అభినందించారు. ఈ నెల 13న



మధ్యప్రదేశ్ రాష్ట్రం,భోపాల్‌లో 66వ అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌ను నిర్వహించగా,దీనిలో పోలీస్ వృత్తి నైపుణ్యాలకు సంబంధించిన 11 విభాగాల్లో నిర్వహించిన పోటీలలో రెండు వేల మంది పోలీసు అధికారులు దేశ వ్యాప్తంగా పాల్గొనగా,ఎన్టీఆర్ జిల్లా సిటీ స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న సిఐ జెఆర్‌కరె హనీష్ ఒక స్వర్ణం,ఒక రజత పతకం,మహిళా ఎస్ఐ యు.హైమావతిలు పాల్గొని ఒక రజతాన్ని సాధించారు. ఈ సందర్భంగా వీరిద్దరిని తన కార్యాలయంలో సిపి అభినందించారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి విశాల్ గున్ని,సిఎస్‌బి ఏడిసిపి సిహెచ్ లక్ష్మీపతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బుడమేరు ప్రాంత వాసులు నివేశన స్థలాలు కొనుగోలు చేసేటపుడు అన్ని అనుమతులు తీసుకోవాలి

**: సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్**

**విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త**

పట్టణ ప్రజలు బుడమేరు పరివాహక ప్రాంతాల్లో ఇంటి నివేశన స్థలాలను కొనుగోలు చేసేటపుడు,తప్పనిసరిగా అనుమతులన్నీ ఉన్నాయా,లేదా స్వయంగా తెలుసుకొని,మున్సిపల్ పట్టణ ప్రణాళికా విభాగంతో కాని, మున్సిపల్ లైసెన్స్‌డ్ సర్వేయర్,ఇంజనీర్లను కాని సంప్రదించి,రెవిన్యూ,ఇరిగేషన్ శాఖల నుండి అవసరమయ్యే ఎన్‌ఓసి నిబంధనలను తెచ్చుకొని కొనుగోలు చేసుకోవాలని మున్సిపల్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్ తెలిపారు. అలా చేయని పక్షంలో వాటిని నిర్మూలిస్తామని ఆయన పేర్కొన్నారు. నగరపాలక సంస్థ,58వ డివిజన్,ఇందిరానాయక్ నగర్,పోస్ట్‌మాన్ రామచంద్రరావు వీధి లోని ప4వ దక్షిణ క్రాస్ రోడ్డులో శనివారం రాత్రి నుండి ఆర్ఎస్ నెం.63లో బుడమేరుకు సంబంధించిన భూమిని మెరక ఆక్రమణ చేసి,ఇంటి నివేశన స్థలంగా మార్పు చేసే ప్రయత్నాలను గమనించామని, చీఫ్ సిటీ ప్లానర ఆదేశాల మేరకు అసిస్టెంట్ సిటీ ప్లానర్-2 బాలాజీ పర్యవేక్షణలో,విజయవాడ ఉత్తర మండల తహశీల్ధారు కార్యాలయపు సర్వేయర్‌చే సరిహద్దు కొలతలు సర్వే నిర్థారణ చేసి,స్థానిక విఆర్ఓ,ఇరిగేషన్ సిబ్బంది సహకారంతో విజయవాడ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా సిబ్బంది,సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలు సదరు చదును చేసిన భూమిని జెసిబితో తొలగించినట్లు ఆయన వెల్లడించారు. అనధికార ప్రాంతాలల్లో కొనుగోలు చేస్తే,మౌలిక సదుపాయాలైన విశాలమైన రహదార్లు,మంచినీటి సరఫరా లైన్లు,వీధి దీపాలు,డ్రైనేజి పార్కులు,కరెంట్ స్థంబాలు తదితరాలను ఏర్పాటు చేయమని ఆయన పేర్కొన్నారు. సదరు అనధికార స్థలాల యందు భవన నిర్మాణ అనుమతి మంజూరు ఉత్తర్వులు నిరాకరించడమే కాక,రిజిస్ట్రేషన్ సమయంలో ఇబ్బందులు,బ్యాంక్‌ల నుండి లోన్ మంజూరుకు ఆటంకాలు కల్గుతాయని,చట్ట ప్రకారం తీసుకొనే కఠిన చర్యలకు భాధ్యులవుతారని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. పుర ప్రజలు ఇంటి స్థలాల కొనుగోలు విషయంలో ముఖ్యంగా బుడమేరు సమీపంలో స్థలాలు కొనదల్చినపుడు,తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్ పేర్కొన్నారు.

# గులికలు మింగి కౌలు రైతు ఆత్మహత్య యత్నం..

**చావు బతుకుల మధ్య ఆసుపత్రిలో చికిత్స**

**ముసునూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**


మండల కేంద్రమైన ముసునూరులో వేముల వెంకటరావు అనే యువకౌలు రైతు ఏడు ఎకరాల మొక్కజొన్న ఆరుగాలం కష్టించి సాగు చేసిన పంట చేతికి రాకపోవడంతో అప్పుల బాధతాళలేక పురుగుమందు గుళికలు సేవించి ఆత్మహత్యాయత్నానికి ఒడికట్టుకుని నూజివీడు ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. దీనిపై మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు ఆదివారం పంటను పరిశీలించి వివరణ ఇస్తూ కౌలు రైతు వెంకటరావు ముసునూరు గ్రామంలో 7 ఎకరాల్లో సిపి కంపెనీకి చెందిన విత్తనాన్ని సాగు చేశాడని, ఎటువంటి అగ్రిమెంట్లు లేకుండా ఈ కంపెనీ రైతులకు విత్తనాలు ఎలా అందిస్తుందనే దానిపై విచారణ జరుపుతున్నట్లు



ఏలూరు జిల్లా ఉన్నతాధికారులకు ఈ సంఘటనపై పూర్తి నివేదిక పంపడం జరుగుతుందని ఏవో శ్రీనివాసరావు తెలిపారు. ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ముసునూరు గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో సాగుచేసిన మొక్కజొన్న పంటకు కండెలు సరిగా రాకపోవడంతో అప్పుల ఊబిలో ఉండి అప్పులు ఎలా చెల్లించాలనే మనస్థాపంతో గుళికలు మింగిన ఆత్మహత్య సంఘటన ముసునూరు గ్రామంలో సంచలనం రేకెత్తించింది. ఇదిలా ఉండగా పలుచోట్ల ఈ కంపెనీ విత్తనం ఈ ఏడాది పెద్దగా దిగుబడులు రాలేదని రైతులు, కౌలురైతుల ఉండి ఆరోపణలు వినవస్తున్నాయి. బాధిత రైతు నూజివీడు మండలం పోలసానిపల్లి గ్రామానికి చెందిన రైతుగా వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కౌలురైతు సాగు చేసిన మొక్కజొన్న పంటకు వైరస్ సోకినట్లుగా గుర్తించి సీడ్ అందించిన సిపి కంపెనీ ఆర్గనైజర్‌పై వ్యవసాయ శాఖ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇకనైనా ఈ సిపి కంపెనీపై చర్యలు తీసుకుని బాధిత రైతులకు న్యాయం చేయాలని రైతులు కౌలు రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# దాల్మియా భారత్ సిమెంట్‌కు ఇండియన్ రివ్యూ సిమెంట్ అవార్డు

**విజయవాడ,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**



దాల్మియా భారత్ సిమెంట్ కంపెనీ దాల్మియా భారత్ లిమిటెడ్ 6వ ఎడిషన్ ఇండియన్ సిమెంట్ రివ్యూ అవార్డులు 2022-23 భారీ విభాగంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న మూడవ సిమెంట్ కంపెనీగా అవార్డు పొందింది. హైదరాబద్‌లో జరిగిన ఈ అవార్డు వేడుకలో దాల్మియా సిమెంట్ యూనిట్ హెడ్ ముకేష్ సిన్హా కంపెనీ తరపున ఫస్ట్ కన్‌స్ట్రక్షన్ కౌన్సిల్ వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు ప్రతాప్ పదోద్ మరియు ఏసిసి మాజీ ఎండి సుమిత్ బెనర్జీ చేతుల మీదుగా అందుకున్నారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు మాకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉండడంతో పాటు మా లక్ష్యాలను చేరుకోవడంలో నూతన ఒరవడిని సృష్టించనున్నామన్నారు.

# ఆటోవాలా కుశలమేనా.. జరభద్రం..

**ఎమ్మెల్యే రక్షణనిధి సలహా**

**ఎ కొండూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి రాజవరం గ్రామంలో తనకు ఎదురుపడ్డ ఆటో డ్రైవర్‌తో ముచ్చటిస్తూ బాడుగ ఎలా ఉంది, ఇంట్లో అందరు కుశలమేనా అని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆటోవాల (డ్రైవర్) ఉబ్బితబ్బిబ్బయ్యాడు. తనకు ఎమ్మెల్యే ఆటో ఆపి కిరాయి (బాడుగ) విషయంలో ఆరా తీయడం, అలాగే డ్రైవింగ్ సమయంలో ఏకాగ్రత పాటించాలని, డ్రైవింగ్ తగిన పత్రాలతో రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటిస్తూ జరబద్రంగా ఆటో



నడుపుతూ కెపాసిటికి మించి జనాన్ని ప్రజలున్నూ ఎక్కించవద్దని ఆటోవాలకు ఎమ్మెల్యే రక్షణనిధి సలహా ఇచ్చారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఎమ్మెల్యే ఆటోవాలాలపై ప్రేమ చూపించి ఉంటారని పలువురు గుసగుసలాడుకున్నారు.

# పర్యావరణ గ్రామీణాభివృద్ధికి హెచ్‌సీఎల్ ఫౌండేషన్ మద్దతు

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** హెచ్‌సీఎల్ ఫౌండేషన్ తమ ప్రతిష్టాత్మక కార్యక్రమం హెచ్‌సీఎల్ గ్రాంట్ 2023ఎడిషన్‌కోసం ఎన్‌జీవోలను ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వెల్లడించింది.భారతదేశంలో పర్యావరణ అనుకూల గ్రామీణాభివృద్ధికి మద్దతును ఈ హెచ్‌సిఎల్ గ్రాంట్ అందిస్తుంది.హెచ్‌సిఎల్ టెక్ యొక్క కార్పొరేట్ సామాజిక బాధ్యత లక్ష్యాలను హెచ్‌సిఎల్ ఫౌండేషన్ చేరుకునేందుకు కృషిచేస్తుంది.మూడు ఎన్‌జీఓలు,ప్లానెట్ ఎర్త్,ఇన్నోవేటర్స్ ఇన్ హెల్త్(ఐఐహెచ్) ఇండియా,మేఘశాల ట్రస్టులు ఒక్కొదానికి ఐదుకోట్ల రూపాయలు చొప్పున హెచ్‌సిఎల్ గ్రాంట్ ఎండోమెంట్ కింద తమ ప్రాజెక్టులకు అందుకున్నాయి.హెచ్‌సిఎల్ టెక్ బోర్డు సభ్యులు,హెచ్‌సిఎల్ గ్రాంట్ జ్యూరీ చైర్‌పర్సన్ రాబిన్ అన్ అబ్రామ్స్ మాట్లాడుతూ "అత్యంత కీలకమైన విభాగాలైనటువంటి పర్యావరణం,ఆరోగ్యం,విద్యారంగాల్లో సమ్మిళిత మార్పును తీసుకువస్తుంది" అని అన్నారు.

# రోడ్డు నాణ్యత పనుల పరిశీలన

**విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త**

సర్కిల్-2 పరిధి,సత్యన్నారాయణపురంలో నూతనంగా అభివృద్ధి చేసిన సిసి రోడ్లను రీబౌండ్ హ్యామర్‌తో పనుల నాణ్యతను,రోడ్డు లోతు పరిమాణంలు నిబంధనల ప్రకారం ఉన్నదీ లేనిదీ మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం సదరు రోడ్ల యందు

## పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు
## మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

జరుగుతున్న డ్రెయిన్‌ల పురోగతిని పర్యవేక్షించి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా సోమవారం ఆయన వీటితో పాటు సింగ్‌నగర్ లోని ఎక్సెల్ ప్లాంట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్లాంట్ ఆవరణలో మిగిలిపోయిన సిసి రోడ్లను వేయాలని, కొత్తగా ఆఫీస్ బిల్డింగ్ నిర్మాణాన్ని చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలెన్ ఇండస్ట్రీస్ వారి నిర్వహణలో గల చెత్త వేయింగ్ పని తీరును పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. ప్లాంట్ ఆవరణలో ప్రహరీ గోడ ప్రక్కన ఏర్పాటు చేసిన గ్రీనరీని పరిశీలించి ఖాళీగా ఉన్న ప్రదేశాలలో పూర్తి స్థాయిలో గ్రీనరీని పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. షేడింగ్ మిషన్ ద్వారా చెట్ల కొమ్మలను క్రషింగ్ చేసే విధానాన్ని పరిశీలించి చెట్ల కొమ్మలు ప్లాంట్ ఆవరణలో ఉన్న అన్ని కొమ్మలు త్వరగా క్రాష్ అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్) కెవి సత్యవతి,జోనల్ కమీషనర్-2 యు.సృజన,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సత్యన్నారాయణరావు,ఏఎస్ఎన్ ప్రసాద్,ఏడిహెచ్ శ్రీనివాసు,శానిటరీ ఇనస్పెక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# జనరేటర్ ఢీకొన్న దుర్ఘటనలో ఇద్దరు మృతి

**తెనాలి,పిబ్రవరి 27 ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామ శివారు గరువుపాలెం వద్ద సోమవారం ఉదయం ఆటోను జనరేటర్ ఢీకొన్న దుర్ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా





ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.మరో 9 మందికి గాయాలు అయ్యాయి.ఒక ప్రవేట్ పార్టీ ముగించుకుని తెనాలికి జనరేటర్‌ను తాడుతో ఆటోకు కట్టుకుని తీసుకెళుతుండగా తాడు తెగిపోవటంతో వెనుక ఉన్న జనరేటర్ వేగంగా వచ్చి దండుపాలెం నుండి వస్తున్న ఆటోను ఢీ కొట్టింది.మృతి చెందిన ఇద్దరుతో పాటుగా మరి కొంతమందిని గుంటూరు ప్రభుత్వ మరియు డివివి ఆసుపత్రికి తరలించారు.చేబ్రోలు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఉత్సాహంగా ముగిసిన కెనరాబ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ సర్కిల్ లెవల్ స్పోర్ట్స్ మీట్

**అమరావతి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రముఖ బ్యాంకింగ్ రంగ సంస్థ కెనరాబ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ సర్కిల్ లెవల్ స్పోర్ట్స్ మీట్





విజయవంతంగా ముగిసింది.. విజయవాడలో ఈనెల 25, 26 తేదీల్లో అసోసియేషన సర్కిల్‌స్థాయి స్పోర్ట్స్ మీట్ జనరల్ సెక్రటరీ రవికుమార్ ఆధ్వర్యంలో సర్కిల్ లెవల్ బ్యాంకు సిబ్బంది ఘనంగా జరిపారు. తొలిరోజున విజయవాడల లయోలా కాలేజీ మైదానంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో 15 టీములు పాల్గొన్నారు. కాగా ఈ పోటీలో కడప ఆర్వో జట్టు విజేతగా నిలవగా, గుంటూరు ఆర్వో జట్టు రన్నర్స్ అప్‌గా నిలిచింది.. కాగా రెండో రోజు పోటీలను జనరల్ సెక్రటరీ రవికుమార్ ఆధ్వర్యంలో సిబిఓఏ బృందం విజయవంతంగా నిర్వహించింది. బాడ్మింటన్, క్యారమ్స్, చెస్ (మహిళలు, పురుషులు) విభాగాల్లో నిర్వహించారు. టోర్నీలో విజేతలకు బహుమతులు అందజేశారు.

# వైభవంగా గౌరీశంకర్ స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :**

స్థానిక మారుతీనగర్‌లోని శ్రీకంచి కామకోటి పీఠ మారుతీ దేవాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న 36వ వార్షిక బ్రహ్మోత్సవాలు మహా కుంభాభిషేకం సహిత జీవ ద్వజ పున:ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా 5వ రోజు నాటి కార్య క్రమాల్లో భాగంగా గంగా గౌరి సమేత గౌరీశంకర్‌స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఉదయం నుండి గంగా గౌరీశంకర్ స్వామివారి ఊరేగింపు కోటి కుంకుమార్చన పూజలు ఆధ్యాత్మిక తాళ భజన పోటీలు ప్రారంభించి నిర్వహించడం జరిగింది. కార్యక్రమాలను ప్రారంభించుటకు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శంకరానందస్వామి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.సాయంకాలపు కార్యక్రమంలో భాగంగా వాగ్గేయకార భక్తి సంగీత వైభవం పెరవలి నందకుమార్ ఆధ్వర్యంలో అధ్యాపకులు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల గుంటూరు వారిచే సంగీత కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో దుద్దాల కోటేశ్వరరావు తదితర పెద్దలు పాల్గొని అందర్ని ఆశీర్వదించారు.డాక్టర్ శేషయ్య దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లలను ఆశీర్వదించారు.కార్యక్రమాలను తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

# 'స్పందన' అర్జీలకు తక్షణ పరిష్కారం

**-అధికారులకు కలెక్టర్ ఆదేశం**

**గుంటూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:**

'స్పందన'కు ప్రజలనుంచి వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోనిఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలోనిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'స్పందన' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లారెవెన్యూ అధికారి కే.చంద్రశేఖరరావు, కలెక్టరేట్ ఏఓ పూర్ణచంద్రరావు జిల్లాలో వివిధ ప్రాతాలనుంచి వచ్చిన ప్రజలనుంచి ఉదయం 11 గంటలనుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 137 అర్జీలను స్వీకరించారు. అర్జీలను సంబంధిత అధికారులకు పంపటం జరుగుతుందని వాటిని పరిశీలించి హేతబద్ధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ మనోరంజని, డిఎస్ఓ పద్మశ్రీ, డిపిఓ కేశవరెడ్డి, లీడ్‌బ్యాంకు మేనేజర్ ఈదర రాంబాబు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిఎంసీ స్పందన..కు 56అర్జీలు

**గుంటూరు నగరపాలక సంస్థ, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** ప్రజల నుండి సమస్యలపై అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని,పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులు,సచివాలయ కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమీషనర్ కీర్తి



చేకూరి స్పష్టంచేశారు.సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో స్పందన నిర్వహించారు.స ్పందనలో 56ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 17,ఇంజనీరింగ్ విభాగం 16,ప్రజారోగ్య విభాగం 8,రెవెన్యూ విభాగం 11, ఉపాసెల్ విభాగం 1, అకౌంట్స్ విభాగం 3,ఫిర్యాదుల వచ్చాయని,ఫిర్యాదులను నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కమీషనర్ పి.రోజా,డిప్యూటీ కమీషనర్ బి.శ్రీనివాసరావు,ఎస్ఈ భాస్కర్,డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య,ఎం.హెచ్.ఓ డాక్టర్ భానుప్రకాష్, మేనేజర్ శివనా ్నరాయణ,ఉపా సెల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఏసిపీలు,ఆర్ఓలు,ఈఈలు,ఎస్ఎస్‌లు,సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# 2024లో కాంగ్రెస్‌ని అధికారంలోకి రావటానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**పెదకాకాని,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:**

రాయ్‌పూర్‌లో ఫిబ్రవరి24నుండి26వరకు జరిగిన కాంగ్రెస్‌పార్టీ 85వప్లీనరీ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నుండి పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు,పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్‌మస్తాన్‌వలీనాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీరాష్ట్రఅధికారప్రతినిధి గద్దం పాల్ విజయకుమార్ ప్లీనరీ సమావేశంలో పాల్గొన్నారు,ఈ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పూర్వ, ఏఐసిసి అధ్యక్షులు సోనియాగాంధీ,రాహుల్‌గాంధీ,ఏఐసీసీ ప్రధానకార్యదర్శి ప్రియాంకాగాంధీ,చత్తీస్గడ్ ముఖ్యమంత్రి భూపేష్‌బాగేల్,వివిధ రాష్ట్రా ముఖ్యమంత్రులు తమ సందేశాలు వినిపించినట్లు తెలిపారు,రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడ్ యాత్ర విజయవంతం అయిన తర్వాత నిర్వహించిన ఈప్లీనరీ సమావేశాలు కుడా విజయవంతంగా జరిగాయిని తెలిపారు,2024లో కాంగ్రెస్‌పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావటానికి ప్రతి కార్యకర్త,నాయకులు కృషి చేయాలని ప్లీనరీలో పిలుపునిచ్చారాని అన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు

**రేపల్లె,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తుందని రాష్ట్ర సభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ తెలిపారు. మండల పరిదిలోని బేతపూడి గ్రామంలో తురక పాలెం, ఉయ్యూరువారి పాలెం వార్డుల్లో సోమవారం గడప గడపకుమన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి రూ.1లక్ష నుంచి రూ.7 లక్షల వరకు లబ్ధి చేకూరి ప్రజలు



సంతోషంగా ఉన్నారన్నారు. కాని ప్రతిపక్షనాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చెపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు యువత కోసం లక్షల ఉద్యోగాలు కల్పించారన్నారు. లోకేష్ పాదయాత్రలో అనేక తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. నారా చంద్రబాబు నాయుడు అబద్దాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. తెలుగుదేశం నాయకులు చెపే్ప మాటలను ప్రజలు నమ్మే స్థితిలోలేరన్నారు. రానున్నరోజుల్లో వైసిపి విజయం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, రవితేజారావు, ప్రభాకరరావు, రవికిరణ్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్ నాగరాజుకు అంతర్జాతీయ పురస్కారం

**బాపట్ల, ఫిబ్రవరి27, ప్రభాతవార్త :** బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ పివియస్ నాగరాజుకు అంతర్జాతీయ పురస్కారం లబించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నికోసియా ఫోటోగ్రాఫిక్ సోసైటీ, సైప్రస్ దేశం వారు డిసెంబర్ 2022లో నిర్వహించిన అంతర్జాతీయ పురస్కారాల్లో భాగంగా తాను కలర్



విభాగంలో తీసిన ఫోటోకు ఎఎన్‌పిఎస్ హానర్ లబించిందన్నారు. సోసైటీ ,చైర్‌పర్సన్ బుకెట్ ఓజాటే ఈ మెయిల్ ద్వారా ప్రత్యేక అభినందనలు తెలియజేసారన్నారు. ఇప్పటి వరకు జాతీయస్థాయిలో 81, అంతర్జాతీయ స్థాయిలో 55 మొత్తం 136 అవార్డులు వచ్చాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పురస్కారం అందుకున్న నాగరాజుకు ప్రముఖులు, ఫోటోగ్రాఫర్స్ అభినందించారు.

## సింహా స్వప్నం అజాద్

**బాపట్లరూరల్,, ఫిబ్రవరి27, ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర చరిత్రలో సాయుధ పోరాట బాట పట్టిన వారిలో అగ్రగణ్యుడు చంద్రశేఖర్ అజాద్ అని ఫోరంఫర్‌బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. అజాద్ 92వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఫోరంఫర్ బెటర్ అద్వర్యంలో మండల కార్యాలయం వద్ద ఆయన



విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయులపై ప్రతికారం తీర్చుకుని భారతీయుల సత్తా చాటారన్నారు. లాహోర్ అసెంబ్లీపై బాంబుదాడీ, కకోరి రైలు దోపిడి వంటి చర్యల ద్వారా బ్రీటీష్ వారి గుండెల్లో రైలు పరిగెత్తించారన్నారు. అజాద్‌ను బ్రీటీష్ పోలీసులు చుట్టుముట్టగా తనకు తాను కాల్చుకుని అమరుడైయ్యాన్నారు. అయన చిన్న వయస్సులోనే దేశం కోసం చేసిన త్యాగం నిరుమానమైనదన్నారు. ఆయన రుణం మనం ఎప్పటికి తీర్చుకోలేమన్నారు. ఆయన అశయ సాధనకోసం పనిచేయడమే మనం అయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈకార్యక్రమంలో న్యాయవాది జమ్రుద్‌బాషా, బాస్కరరావు, ఫోరం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు మహిళల ఆధ్వర్యంలో "మాట - మంతి"

**తాడేపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మంగళగిరి పట్టణంలోని 3వవార్డులో తెలుగు మహిళల ఆధ్వర్యంలో "మాట-మంతి" కార్యక్రమం జరిగింది. ఇందులో మంగళగిరి పట్ట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగింది. కార్యక్రమం



లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ, పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఉట్ల దుర్గామలే్లశ్వరీ, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, నియోజకవర్గ అంగన్‌వాడీ సెల్ ఉపాధ్యక్షురాలు మోతుకూరు సుజాత, నియోజకవర్గ అంగన్‌వాడీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి దివి లక్ష్మీ, నియోజకవర్గ తెలుగు మహిళా కార్యదర్శి దామర్ల పద్మజ, వార్డు తెలుగు మహిళా అధ్యక్షురాలు జగన్నాధం తులసీ, వార్డులో మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ఏపిలో చేనేతల సంక్షేమానికి ప్రభుత్వం కృషి భేష్

### -గ్లోబల్ పద్మశాలి సమ్మిట్‌లో ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

**మంగళగిరి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పద్మశాలీ కుల బాంధవులందరూ ఐక్యంగా ముందుకు సాగితే రాజ్యాధికారానికి రాచబాట పరుచుకుంటుందని ఆప్కో చైర్మన్, వైసీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి అన్నారు. నార్త్ అమెరికన్ పద్మశాలి అసోసియేషన్, నేత ఈవెంట్స్ సంయుక్తాధ్వర్యంలో దుబాయ్ వేదికగా ఈనెల 25, 26తేదీల్లో రెండురోజుల పాటు గ్లోబల్ సమ్మిట్ జరిగింది. ఇదే వేదికపై గ్లోబల్ పద్మశాలి అసోసియేషన్ ఆవిరా ్భవాన్ని ప్రకటించారు. ప్రపంచ నలుమూలల నుంచి వివిధ రంగాల్లో నిపుణులైన పద్మశాలి ప్రముఖులు ఈ సదస్సుకు హాజరయ్యారు. పద్మశాలి సమాజం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థికపరమైన అంశాలపై చర్చించారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కుముఖ్యఅతిధిగా హాజరైన ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి మాట్లాడుతూ మరే సామాజిక వర్గానికి లేని విధంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పద్మశాలీయులను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు గ్లోబల్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే పద్మశాలీలు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో మరింత రాణించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్ి థకంగా స్థిరపడిన వారు పేదరికంలో ఉన్న కులబాంధవులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలను అందించాల



ని కోరారు. చేనేత కళాకారులు తయారు చేస్తున ్న ఉత్పత్తులకు అంతర్జాతీయంగా మార్కెటింగ్ సౌకర్యం కల్పించే అవకాశాలను మెరుగుపరచాలని, ఆన్‌లైన్‌లో వస్త్ర ఉత్పత్తులను దేశ, విదేశాల్లో విక్రయించుకునేందుకు వీలుగా పెద్దలు సహకారం అందించాలని విజ్ఞప్తిచేశారు. ఏపిలో చేనేత వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగనో ్మహనరెడ్డి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారని చెప్పారు. ఇతర రాజకీయ పార్టీలు చేనేతలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్న తరుణంలో చేనేతల సాధకబాధలు స్వయంగా పరిశీలించిన సీఎం జగన్మోహనరెడ్డి చేనేత సంక్షేమం కోసం అనేక పథకాలను అమలుచేస్తున్నారని తెలిపారు. రాజకీయ రంగంలో ఉన్న వ్యక్తులు ఈ పరిణామాలన్నింటినీ ఎప్పటికప్పుడు గమనిస్తూ రాజకీయ రంగంలో పద్మశాలీలు ఎదిగేందుకు సహాయ సహకారాలను అందించాలని చిరంజీవి విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సమ్మిట్‌లో ఏపి పద్మశాలి సంఘం అధ్యక్షులు జగ్గారపు శ్రీనివాసరావు, నార్త్ అమెరికన్ పద్మశాలి అసోసియేషన్ ఏపి కన్వీనరు పంచుమర్తి లక్ష్మీభీమేష్, చేనేత కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ వావిలాల సరళాదేవి, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పోరల రాజు, నేతలు ఆకుల నాగేశ్వరరావు, పిబిఎస్ కళ్యాణి, తెలంగాణా ఎమ్మెల్సీ ఎల్.రమణ, వరంగల్ నగరపాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, వరంగల్ జడ్పి మాజీ చైర్మన్ ఎస్.సమ్మారావు, నార్త్ అమెరికన్ పద్మశాలి అసోసియేషన్ అధ్యక్షులు అజయ్ బూదాటి, ప్రతినిధులు గుత్తికొండ రవిచంద్ర, గెంటాల రమేష్, జిల్లా బాలాజీ, సాయిని శ్రీనివాస్, డాక్టర్ ఇప్పనపల్లి హరి, పద్మశాలి ప్రముఖులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## స్పందన పిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

**బాపట్లరూరల్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త :** స్పందన పిర్యాదులను అధికారులు నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చిన పిర్యాదులని ్నటిని సంబందిత పోలీస్ అధికారులు గడువులోగా పరిష్కరించాలన్నారు. పిర్యాదు దారులకు చట్ట పరిదిలో



సత్వర న్యాయం అందించాలన్నారు. స్పందన పిర్యాదులపై తీసుకున్న చర్యలకు సంబందించిన నివేదికలను పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపించాలన్నారు. స్పందన కార్యక్రమంలో భూమి వివాధాలు, కుటుంబ కలహాలు, ఆర్ధిక లావాదేవిలకుసంబందించిన మొత్తం 43 పిర్యాదులు అందాయన్నారు. వీటన్నింటిని సంబందిత పోలీస్‌స్టేషన్‌లకు పంపించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన సెల్ ఇన్స్‌పెక్టర్ మాలకొండయ్య, సిబ్బ ంది, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వంలో దివ్యాంగులకు తీవ్ర అన్యాయం

**బాపట్ల, ఫిబ్రవరి27, ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలోని దివ్యాంగులందరికి తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు జి.కోటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని చీల్‌రోడ్డులో సోమవారం బాపట్ల పార్లమెంట్ విభిన్న ప్రతిభావంతుల అధ్వర్యంలో దివా ్యంగుల మహా ధర్నా కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ



సందర్బంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విభిన్న ప్రతిభావంతులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. వారందరికి న్యాయపరంగా రావల్సిన సంక్షేమ పథకాలు కూడా వైసిపి ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. నిభందనల పేరుతో దివా ్యంగులకు ఫెక్షన్‌లు ఇతర సంక్షేమ పథకాలు నిలుపుదల చేయడం దారుణమన్నారు. టిడిపి పాలనలో దివ్యాంగులకు అనేక సంక్షేమ పథకాలతో పాటు ట్రైసైకిల్, మోటర్‌బల్లు, వాహన ప్రోత్సాహకాలు, ఉపాధి కోరకు సబ్సీడీ రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ పరిదిలోని అన్ని నియోజకవర్గాల టిడిపి విభిన్న ప్రతిభావంతుల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**బాపట్ల, ఫిబ్రవరి27, ప్రభాతవార్త :** స్పందన అర్జీలను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. స్థానిక జిల్లా కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలు గడువులోగా పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో




మంజూరైన గృహ లబ్దిరులందరూ త్వరిత గతిన గృహాలు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా లెంటల్ లెవల్, రూఫ్ లెవల్‌లో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పునాదుల స్థాయిలో ఉన్న గృహనిర్మాణ లబ్ధిదారులకు డిఆర్‌డిఏ ,మెప్మా ద్వారా బ్యాంకు రుణాలు ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి లక్ష్మిశివజ్యోతి, గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్, ద్వామా పిడి శంకర్‌నాయక్, వ్యవసాయశాఖ జెడి అబ్దుల్‌సత్తార్, పౌరసరఫరాలశాఖ డిఎం శ్రీలక్ష్మి, డిఎస్‌వో విలియమ్స్, తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని శక్తివంతం చేయాలంటే యువశక్తితోనే సాధ్యం

**పొన్నూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** దేశాన్ని అభివృద్ధితో పాటు శక్తివంతంగా తయారు చేయాలంటే యువశక్తితోనే సాధ్యమని చెన్నైలోని ప్రొపెల్లర్ టెక్నాలజీస్ ఫౌండర్ సీఈవో, జఫీ రోబోట్స్ కో-ఫౌండర్ ఆషిక్ రహమాన్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ ఈసెల్ ఆధ్వర్యంలో ఇట్స్ మై స్టోరీ అనే ఇతివృత్తంతో సోమవారం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ఆన్‌లైన్‌లో ముఖ్య అతిథిగా హాజరైన ఆషిక్ రహమాన్ మాట్లాడుతూ కోవిడ్-19 మొదటి వేవ్ సమయంలో కరోనా బాధితులకు సేవలందించేందుకు 100రోబోలను తయారుచేసి తమిళనాడు ప్రభుత్వానికి అందజేశామన్నారు. వీటితోపాటు గడిచిన ఆరు సంవత్సరాల కాలంలో 250కిపైగా విద్యాసంస్థలను సందర్శించి విద్యార్థులకు రోబోటిక్స్, 3డీ ప్రింటింట్, డ్రోన్స్, మొబైల్ అప్లికేషన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే అంశాలపై విద్యార్థులకు కూలంకషంగా వివరిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులందరూ ఎంటర్ ప్రెన్యూర్స్‌గా ఎదగాలన్నారు. విద్యార్థులు దేశంలో వివిధ రకాల ఎంటర్ ప్రెన్యూర్స్‌ను స్థాపిస్తేనే దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపవచ్చన్నారు. ప్రతి విద్యార్థి ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా టెక్నికల్ నాలెడ్జ్, నైపుణ్యాభివృద్ధితోనే జీవితంలో మంచి ఉపాధిని, ఉన్నత స్థానాలను పొందగలరన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, డైరెక్టర్లు, విజ్ఞాన్ ఈ-సెల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలతో అల్లాడుతున్నాం!!

**పొన్నూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మా ఉంటానికి ఇల్లు లేదు....పెన్షన్ రావడంలేదు...కాలువలు లేవు...మురుగునీరు వెళ్ళే మార్గం లేదు...ధరలు పెరిగి జీవనం దుర్భరంగా మారిందంటూ పలువురు మహిళలు ఇదేం ఖర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు ఏకరవు పెట్టారు. పట్టణంలోని 7వ వార్డులో సోమవారం నరేంద్రకుమార్ ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. వార్డులోని యువత నరేంద్రన్నా....ఈసారి విజయం



మనదేనన్నా....ఈసారి మనమే గెలవాలన్నా....అంటూ.....నినాదాలు చేశారు. ఆహా....ధూళిపాళ్ళ......ఓహో ధూళిపాళ్ళ....అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈసారి మనమే గెలవాలన్నా అనే మాటలకు నరేంద్రుని వదనంలో చిరు మందహాసం కన్పించింది. ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డి అధికారాన్ని చేపట్టాక ప్రజలంతా అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిత్యావసరాల ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో జగన్మోహనరెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికి తీసుకెళ్లడంలో నరేంద్రకుమార్ సఫలీకృతులయ్యారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణచౌదరి, చలమశెట్టి సీతారామయ్య, బండ్లమూడి బాబూరావు, షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, మున్నంగి సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అక్కడ పైసలివ్వందే పనులు జరగవు!!

### - మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** పొన్నూరు పురపాలక సంఘంలో పనులు కావాలంటే పైసలిచ్చుకోవాల్సిందేనని, ఎంత బరువు పెడితే అంత త్వరగా పనులు జరుగుతున్నట్లు ప్రజలు తమ దృష్టికి తెచ్చారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక ఏడవ వార్డులో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుమతులకు విరుద్ధంగా కట్టడాలు నిర్మిస్తున్న వైకాపా నాయకులపై ఎటువంటి చర్యలు తీసుకోరని, సామాన్యులపై మాత్రం దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఆస్థిపన్ను, చెత్తపన్ను విపరీతంగా పెంచుతూ సామాన్యులు బతకలేని పరిస్థితిని తీసుకొస్తున్నారన్నారు. డీవీసి కాలనీలో గత ఆరు నెలలుగా మునిసిపల్ వాటర్‌పైప్ పాడైపోయినప్పటికీ ఇంతవరకు బాగుచేయకపోవడం మునిసిపల్ పాలనకు నిదర్శనమన్నారు. వివిధ



రకాల పన్నుల రూపంలో వసూలు చేస్తున్న మునిసిపల్ అధికారులు కనీసం చేతి పంపులు కూడా బాగుచేయించలేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇక పోలీసుల విషయానికి వస్తే ఒకే ఇంట్లో రెండుసార్లు ఛోరీ జరిగిన నగదును దోచుకెళ్ళినా ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదంటే పోలీసుల పనితీరు ఏ విధంగా ఉందో అర్ధమవుతుందన్నారు. కాలువలో పడి చనిపోయిన వ్యక్తికి ఇంత వరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందలేదనానరు. గత టిడిపి హయాంలో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి అదే రోజు రూ.5వేలు మట్టి ఖర్చుల కింద ఇవ్వడం జరిగిందన్నారు. సామాన్యుల బ్రతుకులను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఏడవ వార్డులో స్కూల్ వద్ద డంపింగ్‌యార్డు నిర్మాణాన్ని ప్రజలు వ్యతిరేకించినా డంపింగ్‌యార్డు నిర్మాణం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. బ్రతుకు జీవనం కోసం ఇంటి ముందు చిన్న బడ్డీ కొట్టు పెట్టుకొట్టో.....టిఫిన్ బండో ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తుంటే వారి వద్ద నుంచి అక్రమంగా అధిక పన్నులు వసూలు చేస్తున్నారన్నారు. వైకాపా నాయకులు కట్టే అక్రమ కట్టడాలకు...బిల్డింగులకు ఎలాంటి పన్నులు ఉండవన్నారు. మునిసిపల్ అధికారులు ప్రతి పనికి ఒక రేట్ ఫిక్ ్స చేసి దందాలకు పాల్పడుతున్నారన్నారు. అవినీతి, అక్రమాలపై టిడిపి ఆధ్వర్యంలో ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామన్నారు. అవసరమైన న్యాయపోరాటం కూడా చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో అహ్మద్‌ఖాన్, బండ్లమూడి బాబూరావు, బాజిసాహెబ్, మాదల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దాతల ఉదారతను సద్వినియోగం చేసుకోవాలి

**పొన్నూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** విద్యార్థులు దాతల ఉదారతను సద్వినియోగం చేసుకొని ఉన్నతులుగా ఎదగాలని రోటరీక్లబ్ అధ్యక్షుడు బోడపాటి రామారావు సూచించారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు దాత దాసరి విజయకుమార్ నేతృత్వంలో భోజనం చేసేందుకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రోటరీక్లబ్ విద్య,



వైద్యం, వ్యవసాయ రంగాలపై దృష్టిపెట్టి వాటి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. గతంలో పోలియో రహిత సమాజస్థాపన కోసం ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని పనిచేసి పోలియో రహిత సమాజాన్ని స్థాపించడం జరిగిందన్నారు. ప్రస్తుతం విద్య ద్వారానే రాష్ట్రా, దేశాభివృద్ధిసాధ్యమని నమ్మి ఆయా రంగాలను బోలపేతం చేసే దిశంగా రోటరీ ఇంటర్నేషనల్ అడుగులు వేస్తుందన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రతివిద్యార్థి లక్ష్యాన్ని నిర్ధేశించుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రుద్రపాటి వసుంధరాదేవి, ఫిరోజ్‌ఖాన్, బండారుపల్లి శ్రీనివాసరావు, రాధాకృష్ణ, కొల్లిపర అంజనేయులు, యన్.బాలకృష్ణ, ఎన్.మేఘనాథ్, శివరామకృష్ణ, తోట భాను, ఎంఎం ఖుద్దూస్, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### - పార్లమెంట్ సభ్యులు ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి

**పొన్నూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో ఈసారి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్లమెంట్ సభ్యుడు ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి నూతనంగా ఎన్నికైన ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు పెరికల కృష్ణమోహన్‌కు సూచించారు. నూతనంగా ఎన్నికైన కృష్ణమోహన్ సోమవారం నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అయోధ్యరామిరెడ్డి, కిలారి వెంకటరోశయ్య, మర్రి రాజశేఖర్‌లు పెరికల కృష్ణమోహన్‌కు అభినందనలు తెలిపారు. టిడిపికి కంచుకోటగా ఉన్న



నియోజకవర్గాన్ని కిలారి వెంకట రోశయ్య కైవసం చేసుకొన్నారని, అదే విధంగా 2024ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించే దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పెరికల కృష్ణమోహన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎస్సీసెల్ జిల్లా అధ్యక్ష పీఠాన్ని కట్టబెట్టారని, నమ్మకాన్ని వమ్ముచేయకుండా పార్టీని బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించే దిశగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు, యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు యందేటి వెంకటసుబ్బయ్య, దండమూడి సర్పంచి భవనం వంశీరెడ్డి తదితరులున్నారు.

## నన్నపనేని మృతి పార్టీకి తీరనిలోటు

**పొన్నూరు, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త:** చేబ్రోలు మండల టిడిపి మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత గుంటూరు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి నన్నపనేని కోటేశ్వరరావు(70) అకాలమరణం పార్టీకి తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు.



30సంవత్సరాల నుంచి మండల పార్టీ అధ్యక్షుడుగా కొనసాగుతూ విశేషమైన సేవలందించారన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నన్నపనేని చేసిన సేవలు నిరుపమానమన్నారు. మంచి ఆప్తుడిని, నాయకుడికి కోల్పోవడం దురదృష్టకరమన్నారు. పార్టీ కష్టకాలంలో కూడా పార్టీకి వెన్నంటి నిలిచిన గొప్ప వ్యక్తి నన్నపనేని అని కొనియాడారు. చేబ్రోలు మండలంలో టిడిపికి తీరని లోటన్నారు. తొలుత నన్నపనేని మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నరేంద్రకుమార్ వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బెదిరిస్తున్న బిఎల్వోలపై చర్యలు తీసుకోండి

**పొన్నూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ఓటరు గుర్తింపు కార్డుకు ఆధార్‌ను తప్పని సరిగా అనుసంధానం చేయాలని ఓటర్లను బిఎల్వోలు బెదిరిస్తున్నారని, ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఉల్లంఘిస్తున్న బిఎల్వోలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ టిడిపి నాయకులు సోమవారం తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ నలబోట్ల వాసుకు వినతిపత్రం అందజేశారు. ఓటరు గుర్తింపు కార్డుకు ఆధార్ అనుసంధానం



తప్పని సరి అని ఎన్నికల కమీషన్ ఎక్కడా చెప్పలేదని, అయితే బిఎల్వోలు మాత్రం అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేయకపోతే ఓటును తొలగించడం జరుగుతుందని బెదిరిస్తున్నారని, ఇది సరైన విధానం కాదన్నారు. ఎన్నికల కమిషన్ ఆధార్ తప్పనిసరి అని ఎక్కడా చెప్పలేదన్నారు. కనుక ఉన్నతాధికారులు ఉల్లంఘనలకు పాల్పడిన బిఎల్వోలపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, ఎద్దు సోంబాబు, వడాలశెట్టి శ్రీనివాసరావు, గణిపిశెట్టి రామకృష్ణ, హజరత్ అలీ, ఆరె వరప్రసాద్, షేక్ సిలార్‌బాషా, కరిముల్లా బాజి, నిమ్మగడ్డ వెంకటధర్మారావు, గరిగంటి సాయిబాబు, బుడ్డా బీరయ్య, తోట రాధాకృష్ణ, పిల్లి శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# గరికపాటి కుటుంబానికి అన్నివిధాలా అండగా వుంటా...



**దాచేపల్లి, పిబ్రవరి 27, ప్రభాతవార్త:** నగరపంచాయితీ కార్యాలయంలో వాటర్ ప్లంబర్‌గా విదులు నిర్వహిస్తున్న గరికపాటి కోటేశ్వరరావు హత్యకు గురికాగా వారి కుటుంబాన్ని సోమవారం గురజాల మాజీ శాసనసభ్యులు పరామర్శించి వారికి ధైర్యం చెప్పి అన్ని విధలా వారి కుటుంబానికి అండగా వుంటానని హంతకునికి తగిన శిక్ష పడేలా న్యాయ పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యాక్రమంలో తేదేపా నాయకులు బెల్లంకొండ భారతి చంద్రశేఖర్, తంగెళ్ళ శ్రీనివాసరావు, అక్కినపల్లి బాలయ్య, బొమ్మిరెడ్డి నారాయణ, తదితర నేతలు కార్యకర్తలు పాల్గోన్నారు.

# యూటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా వి. నాగేశ్వరరావు ఎన్నిక



**దాచేపల్లి, పిబ్రవరి 27, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా నరసరావుపేటలోని కొత్తా రఘురామయ్య కళాశాల నందు ఆదివారం యూటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధమ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యవర్గంలో పల్నాడు జిల్లా దాచేపల్లిలోని ఏలియంపేట ప్రధమిక పాఠశాలలో ప్రధానోపాధ్యయులుగా పనిచేస్తున్న వట్టుపు నాగేశ్వరరావును జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయుల సమస్యలపై స్పందించే నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల మండల ఉపాధ్యాయులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు అభినందనలు తెలియజేసారు.

# వైసీపీ, టీడీపీ నేతల మధ్య దాడులు

## ఇరువర్గాలూ పోలీస్‌స్టేషన్లో పరస్పర ఫిర్యాదులు



**కారంపూడి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య సోమవారం పరస్పర దాడులు జరిగాయి. టీడీపీ కార్యకర్త గోర్లంట్ల నాగేశ్వరరావు వైసీపీ కార్యకర్తలు దాడి చేసి గాయపరిచారు. నాగేశ్వరరావు గతంలో క్రికెట్ బెట్టింగులు నిర్వహించేవాడు. కారంపూడికి చెందిన షేక్ మస్తాన్, ఒప్పిచర్లకు చెందిన చిరుమామిళ్ల శ్రీకాంత్‌లకు సంబంధించి నాగేశ్వరరావు బకాయి ఉన్నట్లు సమాచారం. ఎన్నిసార్లు డబ్బులు ఇవ్వాలని అడిగినా సమాధానం చెప్పకపోవడంతో స్థానిక అంకాళమ్మ గుడి వద్ద నాగేశ్వరరావు, శ్రీకాంత్‌ల మధ్య డబ్బుల విషయంపై మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. ఘర్షణలో నాగేశ్వరరావుకు గాయాలయ్యాయి. వైసీపీ నాయకుడు చిరుమామిళ్ల శ్రీకాంత్‌పై గుర్తు తెలియని వ్యక్తులు ఇనుపరాడ్లు, కత్తులతో దాడి చేశారు. కారంపూడిలోని ఓ రెస్టారెంట్‌లో ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసినట్లు సమాచారం. టీడీపీ నాయకుడు గోరంట్ల నాగేశ్వరరావుపై దాడి ఘటనలో శ్రీకాంత్ ఉండడంతో ప్రతికార చర్యగా దాడి జరిగినట్లు తెలుస్తోంది. శ్రీకాంత్‌ను గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్య సేవలందిస్తున్నారు. ఇరువర్గాలు స్థానిక పోలీస్‌స్టేషన్లో పరస్పర ఫిర్యాదులు చేసుకున్నారు. ఎస్ఐ రామాంజినేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



**నాగేశ్వరరావును పరామర్శించిన టీడీపీ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి**

దాడిలో గాయపడి నరసరావుపేట వైద్యశాలలో చికిత్స పొందుతున్న నాగేశ్వరరావును టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి పరామర్శించారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే దారుణంగా దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. టీడీపీ కార్యకర్తలకు ఓపిక నశిస్తే పరిస్థితి దారుణంగా ఉంటుందన్నారు. పోలీస్‌స్టేషన్ లోపలికి వచ్చి వైసీపీ కార్యకర్తలు దాడులు చేశారని, పోలీస్‌స్టేషన్‌ను కూడా వైసీపీ కార్యకర్తలకు అప్పగించారా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, పంగులూరి అంజయ్య, చప్పిడి రాము, గోళ్ల సురేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వేదికలో రూ. 1.60 లక్షల రికవరీకి ఆదేశించిన అధికారులు



**కారంపూడి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మండలంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ల వద్ద నుంచి రూ. 1.60 లక్షల రికవరీకి అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు ఏపీవో ఏడుకొండలు సోమవారం తెలిపారు. 2021 నుంచి 2022 సంవత్సరానికి గ్రామాల్లో రూ. 7.30 కోట్లతో చెరువులు, కుంటలు, పండ్లతోటలు, పంచాయతీరాజ్ భవనాల నిర్మాణం జరిగింది. వేపకంపల్లి గ్రామంలో మాత్రం పనులు సక్రమంగా జరగలేదని, చనిపోయిన వారికి, పనులకు రాని వారికి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని గ్రామానికి చెందిన కొత్తపల్లి నారాయణ డ్వామా పీడీ జోసఫ్‌కుమార్‌కు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. వేపకంపల్లి గ్రామానికి రూ. 67,595లు రికవరీ చేయాలని పీడీ ఆదేశించారు. గ్రామాల్లో జరిగిన పనుల వివరాలను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ఏపీడీ సురేంద్రకుమార్‌ను కోరారు. గాదెవారిపల్లెలో రూ. 14,011, కారంపూడిలో రూ. 5 వేలు, మిర్యాలలో రూ. 5188, పెదకొదమగండ్లులో రూ.1810, చింతపల్లిలో రూ. 6715, చినకొదమగుండ్లలో రూ. 1838, బట్టువారిపల్లెలో రూ. 4852, పేటసన్నిగండ్లలో రూ. 7283, చినగార్లపాడులో 2254, ఇనుపరాజుపల్లెలో రూ. 5740, కాచవరంలో 317, నరమాలపాడులో రూ. 5927, ఒప్పిచర్లలో రూ. 2521లు పీల్డ్ అసిసెంట్ల వద్ద నుంచి రికవరీ చేయాలని డ్వామా పీడీ ఆదేశించారు.

# భూకబ్జాలకు పాల్పడిన చరిత్ర టీడీపీది

## నిరుపేదలకు స్థలాలు పంపిణీ ఘనత ఎమ్మెల్యే పీఆర్కేది



**మాచర్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో భూగబ్జాలకు పాల్పడిన చరిత్ర టీడీపీదని, ఎంతోమంది నిరుపేదలకు నివేశన స్థలాలను అందించి వారి అభివృద్ధికి కృషి చేస్తున్న ఘనత ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిది అని వైసీపీ నేతలు అన్నారు. సోమవారం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ చైర్మన్ తురకా కిషోర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ టీడీపీ హయాంలో అభివృద్ధి పూర్తిగా శూన్యమని, నియోజకవర్గాన్ని అభిపథంలో నడిపిస్తూ ప్రజాధరణ పొందుతున్న ఎమ్మెల్యే పీఆర్కేపై విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు. కారంపూడిలో బెట్టింగ్ వివాదంలో గాయపడిన నాగేశ్వరరావు సంఘటనకు రాజకీయ రంగు పులుపుతున్నారన్నారు. ఎమ్మెల్యే పీఆర్కేను విమర్శించే స్థాయి బ్రహ్మారెడ్డికి లేదన్నారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న ఎమ్మెల్యే పీఆర్కేపై విమర్శలు మానుకోవాలని హితవు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, ఉప్పలపాడు జాని, కామనబోయిన కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సీనియర్ అసిస్టెంట్ నిర్మలకు గాయాలు



**మాచర్ల క్రైం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** దుర్గి మండల తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మాచర్ల మండలం విజయపురిసౌత్‌కు చెందిన నిర్మలకు సోమవారం రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. తన ద్విచక్రవాహనంపై వస్తూ కందిపప్పు మిల్లు వద్ద రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ సంఘటనలో గాయపడిన నిర్మలను పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నరసరావుపేటకు తరలించారు.

# క్రీడలలో ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాల విద్యార్థులు క్రీడలలో విజేతలుగా నిలిచారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శాంతి - శ్రీనివాసరెడ్డి విద్యార్థులను అభినందించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమన్నారు. ఈ నెల 25న గుంటూరులోని హిందూ ఫార్మసీ కళాశాల ఆవరణలో రాష్ట్రస్థాయి ఫార్మసీ కళాశాలల క్రీడా పోటీలు జరిగాయన్నారు. ఆ పోటీలలో పాల్గొన్న తమ విద్యార్థులు కబడ్డీ పోటీలలో విజేతలుగా నిలిచారన్నారు. వివిధ క్రీడల్లో విద్యార్థులను కళాశాల యాజమాన్యం ప్రోత్సహిస్తుందని అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భార్గవభూషణ్‌రావు, డాక్టర్ లక్ష్మిసురేఖ, జి.కిరణ్, సందీప్ పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# స్పందనలో ప్రతి సమస్యకు పరిష్కారం : ఎస్పీ



**నరసరావుపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని పోలీస్ అధికారులను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం స్పందన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. స్పందనలో వచ్చే ప్రతి సమస్యను శ్రద్ధగా పరిశీలించాలన్నారు. సమస్యలు తెలిపిన అర్జీదారులకు పరిష్కారం అవుతున్నాయనే ధైర్యాన్ని పోలీస్‌శాఖ ఇవ్వాలన్నారు. నిర్ణీత గడువులోనే దరఖాస్తులకు స్పందన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డితో పాటు అదనపు ఎస్పీ బిందుమాధవ్, దిశ డీఎస్పీ రవిచంద్ర, డీఎస్పీలు విజయభాస్కరరావు, జయరాం, సి.ఐ. సుభాషిణి, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

# కృష్ణవేణి కళాశాలలో విదేశీ విద్యపై అవగాహన సదస్సు



**నరసరావుపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో సోమవారం విదేశీ విద్యపై అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రభుత్వ ఓవర్‌సిస్ ఎడ్యుకేషన్ సలహాదారు అన్నవరపు కుమార్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విదేశీ విద్యకు సంబంధించి అందించే ప్రోత్సాహకాన్ని తెలియజేశారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విదేశీ ఉద్యోగ అవకాశాలు ఏ విధంగా ఉంటాయో తెలిపారు. విద్య, ఉద్యోగ సాధనకు విద్యార్థులు చేయాల్సిన అంశాలను తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విదేశీ విద్య, ఉద్యోగం వలన విద్యార్థులకు, వారి కుటుంబాలకు జరిగే మేలును వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నాసరయ్య, టి.సురేఖ, సర్దార్, యోగేశ్వరరావు, బాలకోటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగేశ్వరరావుకు టిడిపి నాయకుల పరామర్శ



**నరసరావుపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కారంపూడికి చెందిన గోరంట్ల నాగేశ్వరరావును టిడిపి మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మరరెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకర్లతో డాక్టర్ అరవింద్‌బాబు, బ్రహ్మారెడ్డిలు మాట్లాడారు. ప్రశాంతమైన పల్నాడులో వైకాపా వరుస దాడులు చేస్తుంటే పోలీసులు నిద్ర పోతున్నారా అని ప్రశ్నించారు. కేవలం సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నాడని, తెలుగుదేశం పార్టీ నాయకులతో తిరుగుతున్నాడని దాడి చేసి దారుణంగా కొట్టారన్నారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వరరావు బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే అక్కడ కూడా పోలీస్ అధికారుల ముందు దాడి చేయడం శోచనీయమన్నారు. ఇటువంటి పరిస్థితులలో తెలుగుదేశం నాయకులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రక్షణ కల్పించాల్సిన పోలీస్‌శాఖ వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందన్నారు. పోలీస్‌శాఖను వైఎస్సార్‌సీపీకి విలీనం చేశారా అని ప్రశ్నించారు. తిరునాళ్ళ ఫ్లెక్సీలను సైతం చించివేశారని, టిడిపి కార్యకర్త బత్తుల ఆవులయ్య ట్రాక్టర్ తగులపెట్టారన్నారు. అదే విధంగా బిసి సెల్ నాయకులు మున్నా రాంబాబు ఇంట్లో వేడుకలు జరుగుతుంటే ఫ్లెక్సీలు చించారని, కరెంట్ తీశారన్నారు. తమ సహనానికి ఓ హద్దు ఉంటుందని, హద్దులు దాటిన తర్వాత ఆపడం ఎవరి తరం కాదని మాచర్ల వైకాపా నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని డాక్టర్ అరవింద్‌బాబు, జూలకంటి బ్రహ్మరెడ్డిలు హెచ్చరించారు.

# తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



**నరసరావుపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఇస్రో శాస్త్రవేత్త వై.శివప్రసాద్ హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ డే ప్రాముఖ్యతను తెలిపారు. నోబుల్ బహుమతి సాధించి సీవీ రామన్ సైన్స్ రంగంలో దేశ ఖ్యాతిని పెంచారన్నారు. అబ్దుల్ కలాం చేసిన కృషిని గుర్తు చేశారు. నేటి యువత సైన్స్‌లో నూతన ఆవిష్కరణలు చేయాలని శాస్త్రవేత్త శివప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణలు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాంతమూర్తి, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల కమిటీకి రాకేష్ ఎంపిక

**నరసరావుపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల ప్రోగ్రాం ఆర్గనైజింగ్ కమిటీ సభ్యునిగా పట్టణానికి చెందిన కవి గూండాల రాకేష్ ఎంపికయ్యారు. శ్రీశ్రీ కళావేదిక ఛైర్మన్ కె.ప్రతాప్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీశ్రీ కళావేదిక, చేజర్ల ఇంద్రాణి ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ 9,10 తేదీలలో తిరుపతి కళాక్షేత్రంలో 48 గంటల పాటు ప్రపంచ రికార్డు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కవి రాకేష్ ఈ సందర్భంగా తెలిపారు. సాహితీ కళా చరిత్రలో ఈ బ్రహ్మోత్సవాలు వరల్డ్ రికార్డును కైవసం చేసుకోనున్నట్లు తెలిపారు. తనకు కమిటీ సభ్యునిగా అవకాశం కల్పించిన ఛైర్మన్ ప్రతాప్‌కు కవి గూండాల రాకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# కృష్ణకుమారికి గోవా అంతర్జాతీయ అవార్డు



**నరసరావుపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన సంఘ సేవకులు, మహిళా నాయకులు పూనూరి కృష్ణకుమారికి అంతర్జాతీయ అవార్డు లభించింది. గోవాలో జరిగిన కన్నతల్లి ఫౌండేషన్ ఆమెకు అవార్డును అందించింది. నిర్వాహకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్ద కాలం పైగా సేవా రంగంలోనూ మహిళలకు ఆర్థిక చేయూతను అందించడంలోనూ క్రియాశీలకంగా ఉన్నటువంటి కృష్ణకుమారికి అవార్డును బహూకరించడం సంతోషంగా ఉందన్నారు. వారి సేవలను సంస్థ పరిశీలించి అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులోనూ సమాజానికి మరింతగా వారు సేవలందించాలని ఆకాంక్షించారు. అవార్డు గ్రహీత పూనూరి కృష్ణకుమారి మాట్లాడుతూ రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమాజ సేవలో ముందు వెళ్తున్నామన్నారు. అవార్డులు రావడం తమ బాధ్యతను మరింత పెంచాయన్నారు. కన్నతల్లి ఫౌండేషన్ నిర్వాహకులకు కృష్ణకుమారి కృతజ్ఞతలు తెలిపారు.

# వేల్పూరులో గడప-గడపకు మన ప్రభుత్వం



**శావల్యాపురం, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** మండలంలోని వేల్పూరు గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే బొల్లా ప్రభుత్వ పధకాలు వివరించారు. ఇప్పటి వరకు అందించిన లబ్ధి వివరాలు తెలియజేశారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చుకోవాలి



**నూజెండ్ల, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** మండలంలోని పాతనాగిరెడ్డిపల్లె గ్రామంలోని హై స్కూల్ నందు సైన్ డే కార్యక్రమం నిర్వహించారు. వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఏపీ వర్కింగ్ ఛైర్మన్ దూలం మునిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చుకోవాలన్నారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, జయంఆర్ ట్రస్ట్ తరుపున స్కూల్ విద్యార్థుల కొత్త ఆలోచనలకు సపోర్టుగా ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం యుగంధర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులకు నోటిఫికేషన్

**వినుకొండ, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** వినుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో నూజెండ్ల మండంలోని మారెళ్ళ వారిపాలెం1 (బిసి-డి), పాత చెరుకుంపాలెం (జనరల్), పువ్వాడ 2(బిసి-బి), గ్రామాలకు అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులకు రిజర్వేషన్ల వారిగా అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. మార్చి 2వ తేదిలోపు వినుకొండ ప్రాజెక్టు కారా ్యలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

# కొండ్రముట్లలో పశు విజ్ఞానబడి కార్యక్రమం



**ఈపూరు, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు విజ్ఞానబడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏడిపి శ్రీనివాసమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పాడి రైతులకు పాల ఉత్పత్తి, పశువుల దాణా, పశువులకు సోకే వ్యాదులు తదితర అనేక అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఉచితంగా నట్టల నివారణ మందు సరఫరా చేస్తుందన్నారు. కార్యక్రమంలో కొండ్రముట్ల పశు వైద్యాధికారి వి. గోపాల్‌నాయక్, సిబ్బంది రిజ్వాన మౌనిక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యూటిఎఫ్ జిల్లా కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవం






**వినుకొండ, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** యూటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా యం.రవిబాబు, ఆర్. అజయ్‌కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూజెండ్ల మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అభినందనలు తెలిపారు. వినుకొండ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన అభినందన సభ కార్యక్రమంలో సన్మానించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు రామిరెడ్డి, అధ్యక్షులు బీమ్లా, సహాధ్యక్షులు అచ్యుత్‌కమార్, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ అధికారం కోసం కృషి చేయండి



**సత్తెనపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** ముప్పాళ్ళ మండలంలోని గోళ్ళపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి తిరునాళ్లను సోమవారం ఘనంగా నిర్వహించారు. తిరునాళ్ళ సందర్భంగా జనసేన పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆయన జన సైనికులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి జన సైనికుడు పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటితో ఈక్రాప్ నమోదుకు చివరి తేది : ఏఓ శాంతి



**పెదకూరపాడు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** మండలంలోని రబీ లో సాగు చేస్తున్న అన్ని పంటల వివరాలను 28 లోపు రైతులందరూ మీ గ్రామ రైతు భరోసా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు లేదా గ్రామ ఉద్యాన సహాయకులు వద్ద ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శాంతి సోమవారం తెలియజేశారు. అలాగే ఈకెవైసి కూడా పూర్తి చేసుకున్నట్లయితే వ్యవసాయశాఖ ద్వారా వచ్చే పథకాలకు, ఇన్‌పుట్ సబ్సిడీ, పంట ఉత్పత్తుల కొనుగోలుకు ఈ పంట నమోదు కీలకమన్నారు. మంగళవారం చివరి తేదీ కనుక మండలంలోని రైతులందరూ త్వరపడి ఈ పంట నమోదు పూర్తి చేసుకోవాలని తెలిపారు.

# నేడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు షెడ్యూల్

క్రోసూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు మంగళవారం సాయంత్రం 4 గంటలకు జరిగే క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమంలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, వైద్య ఆరోగ్యశాఖామంత్రి విడదల రజని, నరసరావుపేట ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, జెడ్పీ ఛైర్మన్ హెనీ క్రిష్టియానా, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, జంగా కృష్ణమూర్తి, మర్రి రాజశేఖర్, చంద్రగిరి ఏసురత్నం, రాతంశెట్టి సీతా రామాంజనేయులు, జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ పైలా సామినాయుడు పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

# అచ్చంపేట మండలంలో టిడిపికి భారీ షాక్



**అచ్చంపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** అచ్చంపేట మండలంలో టీడీపీకి ఎదురుదెబ్బ తగిలింది. అచ్చంపేట మండలం కొత్తపల్లికి చెందిన టీడీపీ మాజీ సర్పంచ్ మార్కపూడి దేవదానం వైకాపాలో చేరారు. గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వచ్చే ఎన్నికల్లో వైకాపాను గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో వైకాపా మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అవినీతి, అక్రమాలే ఆ పార్టీని ప్రజల నుంచి దూరం చేశాయన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు టీడీపీ కుట్రలు, కుతంత్రాలు చేస్తోందన్నారు. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజా ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకురావాలన్నారు.

# అంతా గర్వపడేలా చేశావ్ చరణ్: నాగబాబు

రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఆర్ఆర్ఆర్ మూవీ ఇంటర్నేషనల్ రేంజ్‌లో క్రేజ్‌ను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.. ఇప్పటికే పలు అంతర్జాతీయ పురస్కారాలను ఈచిత్రం అందుకుంది.. ఇటీవల హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ అవార్డులను కూడ సొంతం చేసుకున్న సంగతి విదితమే.. ఈచిత్రంతో ఇంటర్నేషనల్ రేంజ్‌కు చేరిన రామ్‌చరణ్‌ను పలువురు ప్రముఖులు, సినీ ప్రముఖులు అభినందించారు.. ఈమేరకు సంతోషం వ్యక్తం చేస్తూ మెసేజ్‌లు పోస్ట్‌చేస్తున్నారు.



తాజాగా ప్రముఖ నటుడు, నిర్మాత, చరణ్ బాబాయి అయిన నాగబాబు స్పందించారు.. రామ్‌చరణ్ ఎదుగుదలపై సంతోషం వ్యక్తం చేశారు. నా ప్రియమైన చరణ్‌బాబు మన కుటుంబ వారసత్వాన్ని అంతర్జాతీయ తీరాలకు నడిపించటం ద్వారా గుర్తింపు తెచ్చుకుని, మా అందరినీ మీరు గర్వపడేలా చేశావ్..లవ్:యూ అంటూ నాగబాబు పేర్కొన్నారు. నాగబాబు చేసిన పోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది

# జీవితాంతం గుర్తుంచుకునేలా ట్రిప్

నటనలో ఓవైపు శిఖరాలు దాటు తూనే అభిమానులకు వీలైనంత ప్రేమను అందిస్తున్నారు హీరో విజయ్ దేవరకొండ..ఏటా దేవర సాంటాగా మారి తన అభిమానులకు సంతోషాన్ని పంచే విజయ్ ఈఏడాది 100 మందికి జీవితాంతం గుర్తుంచు కునే జ్ఞాపకాలు అందిం చారు. తన స్నేహితులతో చిన్నపుడు ట్రిప్‌కు వెళ్లిన స్మృతులను గుర్తుచేసుకుంటూ తన దగ్గర సరైన సంపాదన లేనపుడు ఆ ట్రిప్‌కి తన స్నేహితులు తనని తీసుకెళ్లటం ఎంత సంతోషాన్నిచ్చిందో తెలిపారు..



అలాంటి సంతోషాన్ని పంచాలనే ఎంపిక చేసిన 100 మంది సామాన్యులను తన సొంత ఖర్చుతో మనాలి ట్రిప్‌కి తీసుకెళ్లమటే కాకుండా తన తల్లిదం డ్రులతోపాటు వెళ్లివారితోసమయం గడిపారు. తాజాగా ఆ ట్రిప్‌కు సంబంధించిన గ్లింప్స్‌ను విజయ్ తన హ్యాండిల్‌లో పోస్ట్ చేయగా, అందులో ట్రిప్‌లో భాగమైనానందం, విజయ్ మీద తన ప్రేమ, కృతజ్ఞత, తమ జీవితంలో ఈ ట్రిప్ ఎంత ముఖ్యమో తెలియజేశారు. చివర్లో అందరూ ఎమోషనల్ అయి విజయ్‌ను హగ్‌చేసుకోవటం ఆ 100 మంది ఒకరికొకరు ఎమోషనల్‌గా దగ్గరవ్వటం కన్పించింది.

# 'మైఖేల్'కు అనూహ్య స్పందన

యంగ్ టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ హీరోగా దివ్యాన్షా కౌశిక్ హీరోయిన్‌గా నటించిన చిత్ర ం మైఖేల్. ఈచిత్రానికి రంజిత్ జయకోడి దర్శకత్వం వహించారు.. సందీప్ నుంచి ఎన్నో అంచనాల మధ్య వచ్చిన పాన్‌ఇండియా సినిమా ఇది. ఈచిత్రం ఇపుడు ఓటిటిలోకి వచ్చేసింది.. తెలుగు స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ 'ఆహా'లో రిలీజ్ అయిన ఈచిత్రం ఇపుడు మాసివ్ రెస్పాన్స్‌ను



దకి ్కంచుకుంటోంది.. ఈనెల 24న స్ట్రీమింగ్‌కు వచ్చిన ఈసినిమా ఇపుడు 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్‌ను నమోదుచేసి ఓటిటిలో తన సత్తా చాటుకుంటోంది.. ఈచిత్రంలో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, గౌతమ్ మీనన్ కీలకపాత్రల్లో నటించారు. ఇందులో వరుణ్‌సందేశ్ విలన్‌గా కన్పించారు.

# 'సార్' తెలుగులో సెన్సేషన్ క్రియేట్

తమిళ స్టార్ హీరో ధనుష్ హీరోగా రూపొందిన తాజా చిత్రం సార్.. వెంకీ అట్లూరి ఈచిత్రాన్ని తెరకెక్కించారు. తమిళంలో 'వాది'గా రిలీజ్ అయ్యింది. ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్‌హిట్ దిశగా దూసుకుపోతోంది. అంతేకాదు తెలుగులో ఈసినిమా సెన్సేషనల్ రన్‌ను నమోదుచేస్తున్నట్టు




ట్రేడ్‌వర్గాల సమాచారం. తెలుగులో ఈసినిమా ఈ ఏడాది వచ్చిన సినిమాలను క్రాస్ చేసిందని తెలిసింది.. అయితే తమిళరంగంలో ఈఏడాది బిగ్ హిట్‌గా నిలిచింది.. ఈచిత్రానికి జీవి ప్రకాష్ సంగీతం అందించారు. ఈచిత్రంలో ధనుష్‌కు జోడీగా సంయుక్తామీనన్ నటించింది. ప్రముఖ నటులు సముద్రఖని,తనికెళ్ల భరణి కీలకపాత్రల్లో నటించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మించాయి.

# ఓటీటీలోకి వచ్చేసింది.

టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ మరో కీలక పాత్రలో నటించిన బ్లాక్‌బస్టర్‌మూవీ 'వాల్తేరు వీరయ్య'.. కొల్లి బాబీ ఈచిత్రాన్ని తెరకెక్కిం చారు. సంక్రాంతి కానుకగా విడుదలై టాలీవుడ్‌లో మొదటి బ్లాస్టింగ్ హిట్‌గా నిలిచింది.. మెగాస్టార్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్స్, లాభాలు ఇచ్చిన సినిమాగా ఇది నిలిచింది. 50 రోజుల



దిశగా ఈచిత్రం దూసుకెళ్తోంది.. ఈ గ్యాప్‌లో ఓటిటి రిలీజ్ డేట్‌ను కూడ ఫిక్స్ చేశా రు.ఈ చిత్రం స్ట్రీమింగ్ యాప్ నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చింది. కాగా సోమవారం నుంచి అదిరేటి ట్రీట్ ఇవ్వటం ప్రారంభించింది.. దేవిశ్రీ ప్రసాద్ ఈచిత్రానికి సంగీతం అం దించారు. శ్రుతిహాసన్ , కేథరిన్ థ్రెస్సా హీరోయిన్లుగా నటించారు. మైత్రీమూవీ మేకర్స్ ఈచిత్రాన్ని నిర్మించింది.



# నెవర్ బిఫోర్.. ఎవర్ ఆఫ్టర్!

కర్ణాటక సుందరాంగి రష్మిక మందన్న కన్నడ మూవీతో హీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది కానీ .ఆమెకు పూర్తిస్థాయిస్టార్ హీరోయిన్ హోదాను తెచ్చి ఇచ్చింది తెలుగు పరిశ్రమే .. తెలుగులో వరుసగా సూపర్‌హిట్లు అందుకున్న ఈ వయ్యారి వెంటనే బాలీవుడ్ కు పయన మైంది.. బాలీవుడ్ లోనూ వరుస ప్రాజెక్టులు అందిపుచ్చు కుం టోంది..ఇదిలా ఉంటే తాజాగా జీ సినిమా అవార్డులు -2023 ఈవెంట్‌లో ఈ అమ్మడు తళుక్కుమని మెరిసింది.. ఈ ఈవెంట్‌లో ఒక ఆఫ్ షోల్డర్‌లెస్ మినీడ్రెస్‌తో ఒక రాణి గెటప్‌లో రెడ్ కార్పెట్‌పై వాక్ చేసింది.. ఆమె డ్రెస్సు దెబ్బకి నెటిజన్లతో పాటు ఈవెంట్ హాజరైన అందరూ ఒక్కసారిగా ఆశ్చర్య పోయారు. రషిమక గతంలో ఫ్యాషన్‌డ్రెస్‌లు ధరించినప్పటికీ ఇపుడు 'నెవర్ బిఫోర్ ఎవర్ ఆఫ్టర్ ' అన్న రీతిలో ఉందని అంటున్నారు.. బ్లాక్ కలర్ డ్రెస్‌లో కన్పిస్తూ ఈ భామ సొగసును వడ్డించింది.. ఇకఅభిమానులైతే ఆమె లుక్‌కు ఫిదా అవుతున్నారు. అసలే వేసవికాలంలో .. అందులో ఎండలు ముదిరి ఉక్కబోస్తుంటే.. ఈ ఈవెంట్‌కు వచ్చిన ఈ భామ మరింత వేడి పెంచేస్తోందనే కామెంట్లు విన్పిస్తున్నాయి

# 'ఆర్ఆర్ఆర్' రీరిలీజ్ ట్రైలర్



యంగ్‌టైగర్ ఎన్టీఆర్, మెగాపవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోలుగా నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ ఆర్ఆర్ఆర్. రాజమౌళి తెరకెక్కించిన తీరుతో ఈచిత్రం ఇంటరే ్నషనల్‌స్థాయిలో పలు ప్రతిష్టాత్మక అవార్డులను దక్కించుకున్న సంగతి తెలిసిందే.. గత ఏడాది మార్చి 24న ఈచిత్రం విడుదలై ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సంచలన విజయం సాధించింది.. ఈమూవీ దాదాపు రూ. 1200 కోట్ల పైచిలుకు కలెక్షన్లును దక్కి ంచు కుంది.. కాగా ఈమూవీని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.. ఈమేరకు మేకర్స్ అన్నిఏర్పాట్లు సిద్ధం చేశారు. మార్చి 3న దాదాపుగా 200పైగా థియేటర్లలో ఈమూవీ రీరిలీజ్‌కానుంది.. రీ రిలీజ్‌ట్రైలర్‌ను సోమవారం సాయంత్రం మేకర్స్ విడుదలచేశారు.

# 'కబ్జా' టీంకు పవర్‌స్టార్ విషెస్

కన్నడ నుంచి వస్తున్న సినిమాలు ప్రస్తుతం పాన్‌ఇండియా స్థాయిలో ఒకింత అదరగొడుతున్నాయి. కేజీఎఫ్, కాంతారా, తర్వాత ఇపుడు పాన్‌ఇండియా స్థాయిలో మంచి అంచనాలు సెట్ చేసుకున్న మరో చిత్రం కబ్జా సిద్ధంగా ఉంది.. మరి స్టార్ అండ్ వెర్సటైల్ హీరో ఉపేంద్ర మెయిన్ లీడ్‌లో కిచ్చా సుదీప్ కూడ మరోకీలకపాత్రలో దర్శకుడు ఆర్.చంద్రు ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. టీజర్, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.. కన్నడ నుంచి నెక్ట్స్ వచ్చి సెన్సేషన్‌ను రేపిన సినిమాగా



ఇది నిలిచింది. తాజాగా కర్ణాటకలో సినిమా నుంచి మరోసాంగ్‌ను లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో దర్శకుడు ఓ సర్‌ప్రైజింగ్‌ను అభిమానులతపంచుకున్నారు. ఈసినిమా కోసం మొత్తం యూనిట్‌కు పవర్‌స్టార్‌పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారని అందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని పేర్కొన్నారు.

# కేంద్ర మంత్రికి మెగాస్టార్, 'కింగ్' సత్కారం

టాలీవుడ్ సీనియర్ నటులు మెగాస్టార్ చిరంజీవి,. 'కింగ్' నాగార్జున ఆసక్తికరమైన సినిమాలు చేస్తూ తాజాగా ఆసక్తికరమైన ఫొటోతోపంచుకున్నారు. కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను చిరంజీవి, నాగార్జున కలిశారు. ఈసందర ్భంగా కేంద్రమంత్రిని శాలువా కప్పి సత్కరించారు.



ఇండియన్ మూవీస్‌తోపాటు ఇతర అంశాలపై నా సోదరుడు నాగార్జునతోకలిసి మాట్లాడటం ఆనందంగా ఉందని చిరంజీవి పేర్కొన్నారు. ఈ సందర్భానికి సంబంధించిన ఫొటోలు కొన్ని వైరల్ అవుతున్నాయి.

# ఇళయరాజాను కలిసిన 'కస్టడీ' టీం

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీకాంబినేషన్‌లోరూపొందుతున్న ప్రతిష్టాత్మక తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం కస్టడీ... శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ప్రతి ష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఇటీవలే షూటింగ్ పూర్తిచేసుకుంది. రపస్తుతం యూనిట్ పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.. కాగా, లెజెండరీ కంపోజర్ ఇళయరాజా రాజా లైవ్ ఇన్ కాన్సర్ట్ కోసం హైదరాబాద్ వచ్చారు. కస్టడీ యూనిట్ ఆయన్ని కలుసుకుని అభినందించింది..



నాగచైతన్య ఫొటోలను షేర్ చేస్తూ బాయ్ మూమెంట్‌ను పంచుకున్నారు.. మాస్ట్రోఇళయరాజా సర్‌ని కలవటం గొప్ప సంతోషాన్నిచ్చింది. ఆయన పాటలు వింటూ జీవితంలోచాలా ప్రయాణాలు చేశాను. ఇపుడు రాజాసర్ కస్టరీ చిత్రం కోసం కంపోజ్ చేయటం చాలా ఆనందంగా ఉందని అని అన్నారు. ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. అరవింద్‌స్వామి విలన్‌పాత్రలోనటిస్తున్నారు. ప్రియమణి పవర్‌ఫుల్‌పాత్రలో కని ్పంచనున్నారు. శరత్‌కుమార్, సంపత్‌రాజ్, ప్రేమ్‌జీ, వెన్నెల కిశోర్, ప్రేమి విశ్వనాథ్ తదితరులు నటిస్తున్నారు. నాగచైతన్య కెరీర్‌లో అత్యంత ఖరీదైన చిత్రాల్లో కస్టడీ ఒకటి.. అత్యుత్తమ నిర్మాణవిలువలు , సాంకేతిక ప్రమాణాలతో ఈసినిమా రూపొందుతోంది.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. అబ్బూరి రవి డైలాగులు అందిస్తు న్నారు.ఈచిత్రం మే12న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుందని మేకర్స్ తెలిపారు.

# ఎదురాయే గురువైన దైవం..



టాలీవుడ్‌లో టాలెంటెడ్ డైరెక్టర్లలో హరీశ్ శంకర్ కూడ ఉన్నారు. సినిమాల విషయంపక్కన పెడితే సోషల్‌మీడియాలో ఆయన చాలా యాక్టివ్‌గా ఉంటారనే సంగతి తెలి సిందే..తాజాగా ఆయన సరికొత్త పోస్ట్‌ను షేర్ చేశారు. సంగీత దిగ్గజం, ఇళయ రాజాతోఉన్నఫొటో అది.. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కూడ ఈ ఫొటోలో కన్పిస్తున్నారు. 'ఎదురాయే గురువైన దైవం.. ఎదలాయే మంజీర నాదం' అంటూ ఈ ఫొటోకి క్యాప్షన్ పెట్టారు. అంతేకాదు ఈ అవకాశం కల్పించిన రాక్‌స్టార్ దేవిశ్రీకి థాంక్స్ తెలిపారు. 'వే వేల కృతజ్ఞతలు, జన్మంతా గుర్తుండిపోయే జ్ఞాపకాన్ని ఇచ్చారు..అంటూ పేర్కొన్నారు. దేవిశ్రీ, హరీశ్ శంకర్ కాంబోలు పలు సినిమాలు వచ్చాయి. కాగా హరీశ్ శంకర్ తదుపరి మూవీ పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్‌తో 'ఉస్తాద్ భగత్‌సింగ్' చేస్తున్నారు. ఈచిత్రానికి దేవిశ్రీ సంగీతం అందిస్తున్నారు.

# రిలీజ్ డేట్ వాయిదా

స్వాతిముత్యం సినిమాతో డీసెండ్ డెబ్యూ అందు కున్న యంగ్ హీరో బెల్లంకొండ గణేష్.. నటుడిగా మంచి మార్కులు అందుకు న్నారు. ఇక నెక్ట్స్ హీరోగా ఆయన చేసిన తాజా చిత్రం' నేను స్టూడెంట్ సార్'.. దర్శకుడు రాఖీ ఉప్పలపాటి తెరకెక్కించారు.. ఈసినిమా మంచి థ్రిల్లర్‌గా తెరకెక్కగా ఆ మధ్య వచ్చిన టీజర్‌తో సాలిడ్ రెస్పాన్స్ అందుకుంది.. దీంతో మేకర్స్ మార్చి10న ఈచిత్రాన్ని విడుదలచేయాలని భావించారు. కానీ ఇపుడు మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ను వాయిదా వేసినట్టు కన్ఫర్మ్‌చేశారు. కొత్త తేదీని ఇంకా అనౌన్స్ చేయలేదు.. కానీ సినిమాను వేసవి శెలవుల కానుకగా రిలీజ్‌కు సిద్ధం చేస్తున్నట్టు పేర్కొన్నారు.. అయితే త్వరలో తాజా రిలీజ్ డేట్‌పై క్లారిటీ రానుంది.. ఈ చిత్రంలో అవంతిక హీరోయిన్‌గానటిస్తోంది. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.



## జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా ఖుష్బూ



**చెన్నై,ఫిబ్రవరి 27:** బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలైన ఖుష్బూ సుందర్‌ను జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించారు. ఖుష్బూకు బిజెపి తమి ళనాడు అధ్యక్షుడు కె.అన్నామలై అభినందనలు తెలిపారు. మహిళా హక్కుల కోసం అలుపెరగక పోరాడుతున్నందుకే ఆమెకు గౌరవం దక్కిందన్నారు. తనపై నియామకం పట్ల ప్రధాని మోడీకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో పెద్దబాధ్యత అప్పజెప్పారన్నారు. దక్షిణాదిలో నటిగా పేరు తెచ్చు కున్న ఖుష్బూ తమిళంలో వందకుపైగా సినిమాల్లో నటించారు. రాజకీయాల పట్ల ఆసక్తితో 2010లో ఆమె డిఎంకెలో చేరారు. నాలుగేళ్ల తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. 2020 వరకూ ఆ పార్టీకి జాతీయ అధికార ప్రతినిధిగా ఉన్నారు. ఆ తర్వాత బిజెపిలో చేరారు.2021 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తరపున థౌసెండ్ లైట్స్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి డిఎంకె అభ్యర్థి చేతిలో ఓడిపోయారు.

## పెళ్లయిన 3 రోజులకే గుండెపోటుతో వరుడు మృతి



**చెన్నై, ఫిబ్రవరి 27:** గుండెపోటుతో నవ వరుడు మృతి చెందిన ఘటన తమిళనాడులోని ఈరోడ్‌లో జరిగింది. సెనియానూర్ కన్నవేలం పాళయానికి చెందిన ప్రకాశ్ (36)ఈనెల 23న వివాహం చేసుకున్నారు. శనివారం అత్తగారింటికెళ్లారు. అక్కడ మాంసాహారం తీసుకు న్నారు. ఆ తర్వాత తన భార్యతో కలిసి తన ఇంటికి వెళ్లారు. రాత్రి మరోసారి మాంసాహారం తీసుకున్నారు. ఆ తర్వాత నిద్రపోయారు.ఆదివారం తెల్లవారు జామున 2గంటల సమయంలో తన వొళ్లంతా దురదగా ఉన్నదన్నారు. ఆ తర్వాత కాసేపటికే గుండెపోటు వచ్చింది. కుటుంబసభ్యులు హుటాహుటిన పెరుందురై ప్రభుత్వ వైద్యశాలకు ఆస్పత్రికి తీసుకెళ్లారు.పరీక్షించిన వైద్యులు అప్పటికే ప్రకాశ్‌ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. ఈ ఘటనపై కాంజికోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 184, మృతి జీరో
### దేశంలో మొత్తం బాధితులు 4,46,86,202

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 184 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,86,202కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,53,203 మంది కోలుకోగా 2229మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,770కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,583కి చేరగా,79,88,985 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనాపాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,678 చేరింది. అందులో 67,57,795మంది కోలుకున్నారు.71,586మంది మరణించారు. కర్నాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,726చేరింది.అందులో 40,33,133మంది కోలుకున్నారు.40,311మంది మరణించారు. తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య35,94,856కి చేరింది. అందులో 35,56,723 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## ఇడి దాడులు కాంగ్రెస్ నేతలపై కాదు చత్తీస్‌గఢ్ ప్రజలపై
### మా ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలు తెలియకుండా చేయడానికే: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ



**నయారాయ్‌పూర్, ఫిబ్రవరి 27:** చత్తీస్‌గఢ్‌లో ప్లీనరీ సమావేశాలకు కొన్ని రోజుల ముందు తమ పార్టీ నేతల ఇళ్లు, కార్యాలయాలపై ఇడి సోదాలు నిర్వహించడంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇడి కేవలం పార్టీ నేతలపై మాత్రమే కాదు, చత్తీస్‌గఢ్ ప్రజలపై దాడి అని ఆమె అభివర్ణించారు. ఈ ఏడాది చివరన జరగనున్న చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్ని ప్రభావితం చేసే లక్ష్యంతో దర్యాప్తు సంస్థల్ని కేంద్రంలోని బిజెపి ఉపయోగించుకుంటోందని ప్రియాంక విమర్శించారు. కాంగ్రెస్ 85వ ప్లీనరీ సమావేశాల ముగింపు అనంతరం నయారాయ్‌పూర్‌లో నిర్వహించిన బహిరంగసభలో ఆమె ప్రసంగించారు. చత్తీస్‌గఢ్‌లో అక్రమంగా బొగ్గు తవ్వకాలు జరిపారని, మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలతో పలువురు కాంగ్రెస్ నేతల ఇళ్లు, కార్యాలయాలపై ఇడి సోదాలు చేసిన విషయం తెలిసిందే. చత్తీస్‌గఢ్ ప్రజల హక్కులను కాపాడా మంచి పరిపాలనను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దెబ్బ తీయాలన్న లక్ష్యంతోనే ఇడితో సోదాలు చేయించారని ప్రియాంక ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాల వల్ల చత్తీస్‌గఢ్ ప్రజలు పొందుతున్న లబ్ధి గురించి దేశంలోని మిగతా ప్రాంతాలకు తెలియకుండా చేయాలనే ఉద్దేశంతోనే ఇడితో దాడులు చేయించారని ప్రియాంక ఆరోపించారు. ప్రధాని మోడీకి గౌతమ్ అదానీకి ఉన్న సాన్నిహిత్యంపైనా ఆమె విమర్శలు గుప్పించారు. హిండెన్‌బర్గ్ నివేదిక అనంతరం అదానీ కంపెనీల షేర్లు ఎలా పడిపోయినదీ ఆమె గుర్తు చేశారు. ఈ దేశంలోని రైతులు రోజుకు రూ.27 మాత్రమే సంపాదిస్తుండగా, ప్రధాని స్నేహితుడు(అదానీ) రోజుకు రూ.1600 కోట్లు సంపాదిస్తున్నారని ప్రియాంక అన్నారు. యువకులు ఉద్యోగాలు లేక బాధలు పడుతుండగా...అదానీకి మాత్రం ఈ దేశంలోని విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, రేల్వేలను అప్పగించారని ఆమె ఆరోపించారు. సబ్ కా సాత్, సబ్‌కా వికాస్ అన్న నినాదమిచ్చిన మోడీ ప్రభుత్వం మిత్ర కాసాత్, మిత్ర కా వికాస్‌ను అమలు చేసిందని ఆమె విమర్శించారు.

## విద్యకు దూరం చేసేందుకే బాలికలపై విషప్రయోగం!



**టెహ్రాన్, ఫిబ్రవరి 27:** హిజాబ్ వ్యతిరేక ఆందోళనలు ఇరాన్‌ను కుదిపేశాయి. ఈ సమయంలో ఓ దారుణ విషయం వెలుగులోకి వచ్చింది. బాలికలను విద్యకు దూరం చేసేందుకు వారి ప్రాణాలను బలితీసుకునే కుట్రలు జరిగాయని తెలిసింది. వారిపై విషప్రయోగం చేసినట్లు ఇరాన్ మంత్రి ఒకరు వెల్లడించారు. ఆయన్ను ఉటంకిస్తూ ఓ కథనం వెలువడింది. గత యేడాది నవంబర్ నుంచి ఖోమ్, దక్షిణ టెహ్రాన్‌లో వందల మంది విద్యార్థినులకు శ్వాసకోశం విషపూరితమైనట్లు వైద్యులు గుర్తించారు. దీనిపై తాజాగా ఇరాన్ మంత్రి యునెస్ పనీహి స్పందించారు. ఈ విషప్రయోగం కావాలనే జరిగినట్లు మంత్రి వ్యాఖ్యానించారు. ఇదంతా బాలికల పాఠశాలలను మూసివేసి, వారిని విద్యకు దూరం చేసేందుకే అని వెల్లడించారు. దీని వెనక ఎవరున్నారు? అనే విషయాలను మాత్రం ఆయన పేర్కొనలేదు. అలాగే ఇంతవరకు ఎలాంటి అరెస్టు చోటు చేసుకోలేదు. ఈ విషప్రయోగ ఘటనపై ఫిబ్రవరి 14న బాధితుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగగా, దీనికి గల కారణాలను గుర్తిస్తున్నామని ప్రభుత్వం స్పందించింది. గతేడాది సెప్టెంబరులో మాసా అమీని అనే యువతి మృతితో ఇరాన్‌లో ఆందోళనలు మొదలైన విషయం విదితమే. ఆమె హిజాబ్‌ను సరిగా ధరించలేదన్న అభియోగంపై అక్కడి నౌతిక విభాగం పోలీసులు అరెస్టు చేయగా, వారి కస్టడీలో తీవ్రంగా గాయపడి మరణించినట్లు ఆరోపణలుఉన్నాయి. దీంతో దేశవ్యాప్తంగా నిరసనలు పెల్లుబికాయి. ఈ క్రమొంలోనే విషప్రయోగం ఘటన వెలుగులోకి వచ్చింది.

# సుపరిపాలనతోనే క్షేత్రస్థాయికి బడ్జెట్ ఫలాలు

### వెబినార్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** సుపరిపాలనతోనే లక్ష్యసాధనలో చివరి మైలురాయివరకూ చేరుకోగలుగుతామని, అవినీతి ఆశ్రిత పక్షపాతానికి తావు అనేది ఉండదని ఎలాంటి వివక్షకు తావులేని పరిపాలన సాగాలంటే సుపరిపాలనతో ముందుకు సాగాలని ప్రధానిమోడీ పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాలకు అందిస్తున్న సంక్షేమపథకాలను వివరించిన మోడీ పాస్మాండా ముస్లింలలో కూడా వెనకబాటుతనం కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేసారు. చివరి మైలుకు చేరుకోవడం అన్న అంశంపై బడ్జెట్ అనంతర వెబ్‌నార్‌లో మోడీ ప్రసంగించారు. మోడీ మాట్లాడుతూ గిరిజనుల్లో అత్యంత వెనుకబడిన వారికోసం తమప్రభుత్వం ప్రత్యేక మిషన్ ప్రారంభిస్తోందని ప్రధాని చెప్పారు. దేశంలోని 200 జిల్లాల్లోని 22వేల గ్రామాలకుపైగా ఉన్న గిరిజనులకు సత్వరమే సంక్షేమపథకాలను అందించాలన్నది తమ ప్రధాన కర్తవ్యమని, మైనార్టీల్లో ముఖ్యంగా ముస్లింలలో పాస్మాండ ముస్లింలు అత్యంత వెనుకబాటు తనంతో సతమతం అవుతున్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఇప్పటికీ ఈ పాస్మాండ ముస్లిం వర్గం ఎంతో వెనుకబడి ఉందన్నారు. అభివృద్ధికి సొమ్ములతోపాటు రాజకీయ సంకల్పం కూడా అనివార్యం అవుతుందని, గిరిజన వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సుపరిపాలనపై ఎంత ఎక్కువప్రాధాన్యత నిస్తామో చివరిమైలును చేరుకోవాలనే మన లక్ష్యం కూడా అప్పుడే సులభంగా సాధ్యమవుతుందని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో గిరిజన గ్రామీణప్రాంతాలకు బడ్జెట్‌ఫలాలను తీసుకెళ్లే లక్ష్యంతోనే కొత్త బడ్జెట్‌ను రూపొందించినటున లమోడీ చెప్పారు. బడ్జెట్ అనంతర మేధోమధనం కూడా ఎంతోప్రాధాన్యతతో కూడుకున్నదని, పన్ను చెల్లింపుదారులు ప్రతి పైసా కూడా సక్రమంగా వినియోగించేందుకు సానుకూలం అవుతుందని అన్నారు. గిరిజన సమాజంలో అత్యంత అణగారిన వారికి ప్రత్యేక మిషన్‌గా సౌకర్యాలు అందించేందుకు మొత్తం ఒక జాతీయ విధానం అవసరమని మోడీ పేర్కొన్నారు. ఇందులో



భాగంగానే ప్రభావశీల జిల్లాల అభివృద్ధి కార్యక్రమం అమలుకు వచ్చిందన్నారు. కేంద్ర బడ్జెట్ 2023లో ప్రకటించిన కార్యక్రమాలు సమర్థవంతంగా అమలుకోసం ఆలోచనలు, సూచనలు కోరేందుకు ప్రభుత్వం నిర్వహించిన 12బడ్జెట్ అనంతర వెబినార్ సిరీస్‌లో సోమవారం మోడీ నాలుగోసారి ప్రసంగించారు. మిషన్ ఇంద్రధనుష్, కోవిడ్ మహమ్మారిలో రోగ నిరోధకత, వ్యాక్సిన్ కవరేజిలో కొత్త విధానాలను మోడీ ఈసందర్భంగా ప్రస్తావించారు. దేశంలోని ప్రతి పౌరుడికి ప్రాథమిక వసతులు అందించేలక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. వివక్ష, బంధుప్రీతి, అవినీతికి ఆస్కారం లేనేలేదన్నారు. అమృత్‌సరోవర్స్ పనులు 60వేలకుపైగా ప్రారంభించామని, వీటిలో ఇప్పటికే 30వేలకుపైగా నిర్మించామన్నారు. గ్రామీణప్రాంతాల్లో తాగునీటిని అందుబాటులోకి తెచ్చేందుకు జల్‌జీవన్‌మిషన్‌కు వేలకోట్లరూపాయలుకేటాయించామన్నారు. 2019వరకూ మూడుకోట్లఇళ్లకు మాత్రమే పైపులద్వారా మంచినీటిని అందిస్తే ఇపుడు 11కోట్లు దాటిందన్నారు. ఈ పథకాలవల్ల సూదూర ప్రాంతాల్లో నివసిస్తున్న భారతీయుల జీవనప్రమాణాలను మరింత మెరుగుపరుస్తున్నాయన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో పేదల ఇళ్లకోసం 80వేల కోట్లు కేటాయించామనారు. సికిల్‌సెల్ వ్యాధిని పూర్తిగా దూరంచేసేందుకు ఈ బడ్జెట్‌లో లక్ష్యాలను నిర్దేశించామన్నారు.



## తపస్య యాత్రపై పార్టీకేడర్‌లో జోష్
### హైకమాండ్ ఆదేశిస్తే పాల్గొనేందుకు సిద్ధం అన్న కేడర్

**నవరాయ్‌పూర్,ఫిబ్రవరి 27:** భారత్‌జోడోయాత్రను విజయంతంగా పూర్తిచేసిన రాహుల్‌గాంధీ ఈసారి తూర్పు నుంచి పశ్చిమం వైపునకు యాత్ర నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని పసీఘాట్ నుంచి గుజరాత్‌లోని పోర్‌బందర్‌వరకూ నిర్వహించనున్న ఈ యాత్రక తపస్య అని కూడా పేరుపెట్టారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలుప్రణాళికలను నిర్వహణ ఏర్పాట్లను హైకమాండ్ పర్యవేక్షిస్తుంటే కాంగ్రెస్ కేడర్ కూడా అత్యుత్సాహంతో ఉంది. తమతమ బ్యాగేజిని ప్యాక్ చేసుకుని ఎప్పుడంటే అప్పుడు బయలు దేరేందుకు సిద్ధం అవుతున్నారు. ఇటీవల ముగిసిన ప్లీనరీ సమావేశాల్లోతపస్యను ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా ప్రణాళికలు రూపొందించాలని కూడా రాహుల్ గాంధీ ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేను కోరారు. ఇటీవలే భారత్‌జోడోయాత్రను పూర్తిచేసిన భారత్ యాత్రీస్ మొత్తం అందరూ తపస్య కు కూడా సిద్ధంగా ఉన్నారని, పార్టీ ఆదేశాలు వెలువడిన వెంటనే ప్రారంభిస్తామని ఎఐసిసి ప్రతినిది వైభవ్ వాలియా తెలిపారు. రాహుల్‌తోపాటు ఆయన ఇటీవల ముగిసిన భారత్‌జోడో యాత్ర ఆసాంతం పాల్గొన్నారు. రెండోదశ యాత్రకు సైతం జోడోయాత్రీకులు ఉత్సాహంతో ఉన్నారని ఆయన తెలిపారు. మణిపూర్‌కు చెందిన లిన్‌కిమ్ హావ్‌కిప్ షింగ్నెస్యూయై అనే మహిళ ఈశాన్యప్రాంతం నుంచి భారత్‌జోడో యాత్రలో పాల్గొంది. ఈశాన్య ప్రాంతంలో రాహుల్‌గాంధీ పట్ల ఎంతో అభిమానం ఉందని, వారంతా కూడా ఇపుడు తపస్యలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వారంతా తాముకూడా యాత్రలో పాల్గొంటామని, ఎలా చేయాలని అడుగుతున్నారని మరో యాత్రకు ఈశాన్యప్రాంతంలో విశేష స్పందన లభిస్తోందని ఆమె తెలిపారు. కాంగ్రెస్ సహచరులు ఆమెను కిమ్ అని పిలుచుకుంటారు. ఈశాన్యంనుంచి ప్రారంభించే యాత్రలో తానుసైతం పాల్గొంటానని, గుజరాత్‌వరకూ కొనసాగిస్తానని అన్నారు. భారత్‌జోడో యాత్రకు స్వల్పంగా భిన్నంగా ఉంటుందని తెలిపారు. రెండోసారి నిర్వహించనున్న ఈ యాత్రలో గుజరాత్, బీహార్, పశ్చిమబెంగాల్, ఈశాన్యరాష్ట్రాలు ఉంటాయని హైకమాండ్‌ప్రకటించింది. ఈ యాత్రపూర్తిచేస్తే దేశం మొత్తం కవర్‌చేసినట్లవుతుందని సీనియర్లు చెపుతున్నారు.యుపి, బీహార్, పశ్చిమబెంగాల్‌లలో ఈ యాత్ర వల్ల మంచి ప్రభావం ఉంటుందని యుపిసిసి చీఫ్ బ్రిజ్‌లాల్ ఖాబ్రి తెలిపారు. తొలిసారి రాహుల్‌నిర్వహించిన జోడోయాత్రలో ఉత్తరప్రదేశ్‌లోని కొంతభాగం మాత్రమే కవర్ అయిందని, కొద్దిరోజులు మాత్రమే యుపిలో ఉన్నారని ఆయన అసంతృప్తి వ్యక్తంచేసారు. భారత్ జోడో యాత్ర నిర్వహిస్తున విధంగానే బీహార్, అస్సాం, ఒడిశాల్లో పూర్తిస్థాయి పాదయాత్రలు కూడా నిర్వహించారు. కేంద్ర మాజీ మంత్రి షకీల్ అహ్మద్‌మాట్లాడుతూ ఇప్పటివరకూ కవర్‌కాని రాష్ట్రాల్లోకూడా రాహుల్ యాత్రలు నిర్వహించాలని సూచించారు. ఈ యాత్ర ద్వారా పార్టీలో ఉన్న ఐక్యత స్పష్టం అయిందని అన్నారు. కేరళ కాంగ్రెస్‌నేత మాజీ ముఖ్యమంత్రి ఊమెన్‌చాంది మాట్లాడుతూ నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర ఎంతో మంచి ఫలితాలిచ్చిందన్నారు.గ్రామం,పట్టణం, నగరాల్లో కూడా కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారని, ఇపుడు రెండోసారి నిర్వహించనున్న తపస్య యాత్రకు సైతం ఇదే స్పందన లభిస్తోందన్నారు. భారత్‌జోడో యాత్రలోనాలుగువేల కిలోమీటర్ల యాత్రనుపూర్తి చేసారు. 12 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలితప్రాంతాల్లో పూర్తయిన ఈయాత్రలో రాహుల్ 12చోట్ల బహిరంగ సభల్లో ప్రసంగించారు. అలాగే వందకు పైగా రోడ్లపై సభలు, 13 మీడియా సమావేశాలు నిర్వహించారు. అలాగే యాత్రలో 275 ముఖాముఖి చర్చలుజరిపారు. జర్నీలో వందకుపైగా ప్రజలతో మమేకం అయి వారి సమస్యల్ని తెలుసుకున్నట్లు పార్టీప్రకటించింది.

## జెడియు వీడిన తర్వాత చిన్నపార్టీలవైపు బిజెపి ఫోకస్



**పాట్నా, ఫిబ్రవరి 27:** బీహార్ రాజకీయాల్లో బిజెపి చురుకుదనం పెంచింది. అప్పటివరకూ మిత్రుడిగా ఉన్న బీహార్ సిఎం తన పార్టీతోసహ బిజెపితో తెగతెంపులు చేసుకుని ఆర్‌జెడి ఇతర మిత్రపక్షాలతో ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో ఇపుడు రాష్ట్రంలో బిజెపి చిన్నపార్టీలపై ఫోకస్ పెంచింది. పశ్చిమచంపారన్‌జి ల్లాలోని లౌరియాలో ఇటీవలే కేంద్రహోంమంత్రి అమిత్‌షా చేసిన ప్రసంగం పరికిస్తే నితీష్‌కు బిజెపి తలుపులను శాశ్వతంగా మూసివేసామని చెపుతూనే ఎలాంటి సందేహాలకు తావులేదని, అపోహలకు తావులేదని చెప్పారు. అంతేకాకుండా భావసారూప్యతకలిగిన పార్టీలతో ఎప్పటికీ స్నేహంగానే ఉంటామంటూ సంకేతాలిచ్చారు. రామ్‌విలాస్ పార్టీ ఎల్‌జెపి చీఫ్ ఎంపి చిరాగ్‌పాశ్వాన్ ఇటీవలి ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల తరపున ప్రచారంచేసారు. ఎల్జెపిలో చీఇలకలు వచ్చినతర్వాత పాశ్వాన్ తన కులస్తుల ఓటుబ్యాంకును బిజెపికోసం ప్రచారంచేసారు. ఆయన దుశాథ్‌కులానికి చెందినవారు కావడంతో నాలుగునుంచి 4.5శాతం జనాభా ఉంది. జెడియు మాజీ నేత కేంద్ర మంత్రి ఉపేంద్ర కుష్వాహ రాష్ట్రీయ లోక్‌జనతాదళ్ ఆర్జెఎల్‌డి పార్టీతో రానున్న సార్వత్రిక ఎన్నికలకు పొత్తులు ఏర్పాటుచేస్తోంది. కుష్వాహ నితీష్‌తో తెగతెపులుచేసుకున్నారు. తన రాజకీయ వారసునిగా ఆర్జేడి నేత తేజస్వియాదవ్‌నే ప్రకటించడంతో కుష్వాహ అహం దెబ్బతిన్నది. బీహార్ బిజెపి అధ్యక్షుడు సంజయ్‌జైస్వాల్ కూడా కుష్వాహను ఇటీవలే కలిసి చర్చలుజరిపారు. జెడియుతో ఇటీవలే తెగతెంపులుచేసుకుని కుష్వాహ సొంతకుంపటి పెట్టుకున్నారు. కుష్వాహ కులస్తుల ఓట్లను సాధ్యమైనంతగా రాబట్టగలమని బిజెపి భావిస్తోంది. వీరి జనాభా రాష్ట్రంలో 4.5శాతంవరకూ ఉంది. మరి కొందరు ఆర్జెడి నాయకులు కూడా డిప్యూటీ ముఖ్యమంత్రి తేజస్విప్రసాద్ యాదవ్‌ను సిఎం పోస్టుకు పదోన్నతి కల్పించాలని ఒత్తిడి పెంచుతున్నారు.దీనితో నితీష్ కుమార్ ఇపుడు ఆర్జేడితో తన సాన్నిహిత్యం మరోసారి పరిశీలన చేసుకోవాల్సి వస్తోంది. అలాగే బిజెపి వికాశీల్ ఇన్‌సాన్ పార్టీ చీఫ్ మాజీ మంత్రి ముకేష్‌సాహ్నిని కూడా రాబట్టుకునే యత్నాల్లో ఉంది. తనకు రాష్ట్రంలో మద్దతు బేస్‌ను పెంచే యత్నాల్లోనే ఈ సంప్రదింపులు ప్రారంభించింది. మల్లాహ కులానికి చెందిన ముఖేష్ ఎన్నికల్లో కాషాయ పార్టీకి మంచి మద్దతు కూడగట్టగలరన్న విశ్వాసంతోఉంది. వీరి జనాభా రాష్ట్రంలో మూడు శాతం వరకూ ఉంది. యుపిలో ఉన్న మల్లాహ లకంటే బీహార్‌లో ఉన్న మల్లాహలు ఆర్థికంగా ఎంతో బలపడినవారు. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల ఓటుబ్యాంకులో వీరు కీలకంగా పనిచేస్తారు. ఐదుశాతం జనాభాను తమవైపు తీసుకురాగలరని బిజెపి అంచనాలువేస్తోంది. అలాగే హిందూస్థానీ ఆవామి మోర్చాచీఫ్ జితన్‌రామ్‌మాంజిని కూడా తమవైపునకు లాక్కుంటోంది. ఇటీవలేపూ ర్నియాలో జరిగిన బహిరంగసభలో సిఎంనితీష్‌కుమార్ మాంఝిని బిజెపి వలలో పడవద్దంటూ సూచించారు. అయితే మాంజి నితీష్ నాయకత్వంపైనే ధీమా వ్యక్తంచేసారు.మేం నితీష్‌తోనే కొనసాగుతామని, గయాలో నిర్వ హించిన గరిబ్‌చేతన ర్యాలీలో ప్రకటించారు.మొత్తంగా చూస్తే బీహార్‌లో రానున్న సార్వత్రిక ఎన్నికలకోసం బిజెపి ఇప్పటినుంచే తన వ్యూహాలను సిద్ధంచేస్తున్నట్లు తెలుస్తోంది.

## టర్కీలో మళ్లీ భూకంపం
### రిక్టర్‌స్కేలుపై 5.6తీవ్రత



**అంకారా, ఫిబ్రవరి 27:** టర్కీలో మరోసారి భూకంపం సంభవించింది. సోమవారం దక్షిణ టర్కీలో వెల్లువెత్తిన ఈప్రకంపనలు మరికొన్ని కట్టడాలను కూల్చివేసారు. రిక్టర్‌స్కేలుపై 5.6 తీవ్రతతో నమోదయింది. అప్పటికప్పుడు సంభవించిన ఈప్రకంపనల్లో భవనాల శిథిలాల కింద అనేకమంది చిక్కుకుపోయినట్లు అధికారులు చెపుతున్నారు. మలాత్యా ప్రావిన్స్‌లోని యెసిల్‌యర్ట్ ప్రాంతంలో ఈ భూకంపం సంభవించిందని ఉపద్రవ నివారణ సంస్థ ప్రకటించింది. నగర మేయర్ మెహెట్ సినార్ మాట్లాడుతూ తమ నగరంలో ఈ భూకంపం వల్ల అనేక భవనాలు కూలిపోయాయయని చెప్పారు. నాలుగంతస్తులభవనాలు కూడా ధ్వంసం అయ్యాయని, వీటిలో తమ వస్తువులు తెచ్చుకునేందుకు వెళ్లిన ఒక దంపతుల జంట కూడా మృత్యువాత పడినట్లు తెలిపారు. భూకంపం సంభవించిన వార్త వెలువడిన వెంటనే రక్షణ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. కొన్ని భవనాలు అయితే కింద పార్కుచేసి ఉన్న కార్లపైనుంచి కూలిపోయాయి. మొత్తం 11 టర్కీ ప్రావిన్స్‌ల్లో మలాత్యా కదూఆ ఒకటి. ఈనెల 6వ తేదీ సంభవించిన భూకంపంలో మొత్తం అనేక ప్రాంతాలు శిథిలాలుగా మారిపోయాయి. రిక్టర్‌స్కేలుపై 7.8తీవ్రతతో నమోదయిన ఈ భూకంపం దక్షిణ టర్కీ, ఉత్తర సిరియాలను నేలమట్టంచేసిందనే చెప్పాలి. ఇప్పటివరకూ 48 వేల మంది చనిపోయారు. 1.73 లక్షల భవనాలు టర్కీలో కూలిపోయినట్లు తేలింది. ఈనెల 6వ తేదీనుంచి టర్కీలో సుమారు పదివేలసార్లు ప్రకంపనలు సంభవించినట్లు అధికారులు చెపుతున్నారు.

## బోరుబావిలో పడిన మూడేళ్ల చిన్నారి..మూడు గంటల్లోనే సురక్షితంగా బయటకు



**భోపాల్, ఫిబ్రవరి 27:** ఆడుకుంటూ వెళ్లి బోరుబావిలో పడిన మూడేళ్ల చిన్నారిని మూడు గంటల్లోనే సురక్షితంగా బయటకు తీశారు సహాయక సిబ్బంది. యుద్ధప్రాతిపదికన రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టి చిన్నారి ప్రాణాలు కాపాడారు. మధ్యప్రదేశ్ ఛతర్‌పూర్ జిల్లా లాల్‌గౌన్ పాలి గ్రామంలో ఈ ఘటన జరిగింది. మధ్యప్రదేశ్ సిఎం శిరాజ్ సింగ్ చౌహాన్ ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. నాన్సీ అనే చిన్నారిని బోరుబావి నుంచి సురక్షితంగా బయటకు తీసి చెకప్ నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. కాగా నాన్సీ బోరుబావిలో సుమారు 30 అడుగుల లోతులో చిక్కుకుందని అధికారులు పేర్కొన్నారు. వివిధ రకాల పరికరాలు, జెసిబిలు ఉపయోగించి పాపను కాపాడినట్లు వివరించారు. గతేడాది జూన్‌లో కూడా ఈ జిల్లాలో ఇలాంటి ఘటనే జరిగింది. ఐదేళ్ల బాలుడు పొలంలో ఆడుకుంటూ వెళ్లి బోరుబావిలో పడిపోయాడు. సహాయక సిబ్బంది 8 గంటలు శ్రమించి అతడ్ని సురక్షితంగా కాపాడారు.

## పాక్‌లో ఉద్యోగుల వేతనాల నిలిపివేత..


**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 27:** పాకిస్థాన్‌లో నెలకొన్న ఆర్థిక సంక్షోభం వల్ల ఆ దేశ ఉద్యోగులు, సిబ్బంది జీత భత్యాలను నిలిపివేస్తూ సమాఖ్య ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఆర్థిక కష్టాల నుంచి దేశాన్ని గట్టెక్కించేందుకు తమ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీసుకున్న కఠిన నిర్ణయాల్లో ఇది ఒకటని అక్కడి మీడియా పేర్కొన్నది. వేతనాల నిలిపివేతకు గురైనవారిలో కేంద్రమంత్రులు కూడా ఉన్నట్లు ఆకథనాలు వెల్లడించాయి. ఇప్పటికే ఆ దేశంలో అత్యవసర ఆపరేషన్లకు అవసరమైన మందులు లేక వైద్యులు వాటిని వాయిదా వేసినట్లు చెబుతున్నారు. విదేశీ మారకం నిల్వలు(డాలర్లు) ఖాళీ అవుతున్న పరిస్థితుల్లో ఐఎంఎఫ్ నుంచి ఉద్దీపన ప్యాకేజీ కింద రుణం పొందేందుకు పాక్ ప్రభుత్వం నానా తంటాలు పడుతోంది. ఐఎంఎఫ్ విధించిన షరతులన్నిటికీ తలొగ్గుతోంది. అందులో భాగంగానే పలు సబ్సిడీలను ఉపసంహరించింది. ఇంధనం, విద్యుత్ ధరల్ని పెంచింది. పన్నులను పెంచింది. తాజాగా రుణాలపై వడ్డీ రేట్‌ను 2 శాతం(17 నుంచి 19 శాతానికి) పెంచడంతో ఐఎంఎఫ్ కొంత మొత్తబడినట్లు తెలుస్తోంది.

## అగ్నిపథ్‌ను సమర్థించిన హైకోర్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** కేంద్రం తీసుకువచ్చిన అగ్నిపథ్ స్కీమ్‌పై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అగ్నిపథ్ పథకాన్ని హైకోర్టు సమర్థించింది. ఈ క్రమంలో అగ్నిపథ్‌ను సవాల్ చేస్తూ వేసిన అన్ని పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. ఈ సందర్భంగా అగ్నిపథ్ స్కీమ్‌ను ఆపేందుకు ఎలాంటి కారణాలు లేవని ప్రధాన న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్‌లతో కూడిన ధర్మసనం స్పష్టం చేసింది. ఈ పథకం జాతీయ భద్రత ప్రాతిపదిక కేంద్రం తీసుకున్న విధానమని హైకోర్టు పేర్కొంది. అయితే 2019 అగ్నిపథ్ రిక్రూట్‌మెంట్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది.న ఈ క్రమంలో వాదనలఅనంతరం, హైకోర్టు పైవ్యాఖ్యలు చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు కోర్టు తెలిపింది.

## ఇటలీ పడవ ప్రమాదంలో 24 మందికిపైగా పాకిస్థానీలు గల్లంతు

**రోమ్, ఫిబ్రవరి 27:** ఇటలీ సముద్ర జలాల్లో వలసదారులు ప్రయాణిస్తున్న పడవ మునిగిపోయిన విషయం విదితమే. అయితే ఈ ప్రమాదంలో 59 మంది గల్లంతవ్వగా, వారిలో 24మంది పాకిస్థానీలు ఉన్నట్లు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. ఈ ప్రమాదం నుంచి సుమారు 81 మంది ప్రాణాలతో బయటపడగా, ఇంటెన్సివ్ కేర్‌లో చికిత్స తీసుకుం టున్న వ్యక్తితో సహా 20 మంది ఆసుపత్రి పాలైనట్లు ఇటాలియన్ అధికా రులు తెలిపారు. ఈ ప్రమాదంలో 58 మృతదేహాలను వెలికితీశారని, 61 మంది ప్రాణాలను రక్షించినట్లు వెల్లడించారు. టర్కీ నుంచి బయలుదేరిన ఈ చెక్క పడవలో ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్ ప్రజలు ఉన్నట్లు సమాచారం.




ఈ ప్రమాదంలో రెండు డజన్ల మందికిపైగా పాకిస్థానీయులు మునిగిపో యారన్న నివే దికలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ప్రధాని షరీఫ్ ఒకప్రకటనలో తెలిపారు.కాగా మానవస్మగ్లర్లు యూరప్‌లోకి వల సదారులను అక్రమంగా రవాణాచేయడానికి ఉపయోగించే మార్గాలలో టర్కీ ఒకటి.

## 68 లక్షలకు చేరువగా కరోనా మరణాలు
### 68 కోట్లకు చేరుకున్న వైరస్ బాధితులు

**జెనీవా, ఫిబ్రవరి 27:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూ పోతున్నాయి. ఉన్న కేసులకుతోడు కొత్తకేసులు నమోదవుతుండటంతో వ్యాక్సిన్ అంతంతమాత్రంగా ఉన్న దేశాలు మరింత ఆందోళనకు గురవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సోమవారం నాటికి 67.97 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.98 లక్షలమంది చనిపోయారు. మరో 40,516 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.61 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.16 లక్షలమంది చనిపోయారు. మరో 6463 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.45 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.10 లక్షలమంది చనిపోయారు. మరో 7754 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.07కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.79 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.42 కోట్లకుపైగా కేసులునమోదుకాగా వారిలో 15.36 లక్షలమంది చనిపోయారు. మరో 15,500 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.88 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.79 కోట్లకుపైగా ఉన్నారు. వారిలో 13.50 లక్షలమందిచనిపోయారు. మరో 10,188 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.62 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.06లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,577మందిచనిపోయారు. రికవరీలు 1.20కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,58,091 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే వారిలో 1.40 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 26,116 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,622మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు తేలింది.

## పుతిన్‌ను ఆయన అంతరంగికులే అంతమొందిస్తారు: ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**కీవ్, ఫిబ్రవరి 27:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఏదో ఒకరోజు తన ఆం తరంగికుల చేతుల్లోనే మరణిస్తారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. ఈ వ్యాఖ్యలు ఇయర్ అనే ఉక్రెయిన్ డాక్యుమెంటరీలోనివని న్యూస్‌వీక్ తన కథ నంలో పేర్కొంది. ఉక్రెయిన్‌పై రష్యా దాడికి దిగి యేడాది పూర్తయిన సంద ర్భంగా శుక్రవారం ఈ డాక్యుమెంటరీని విడుదల చేసినట్లు న్యూస్‌వీక్ తెలిపింది. పుతిన్ నాయకత్వం బలహీనపడిందని జెలెన్‌స్కీ అన్నారు. అతని సన్నిహితులే అతని పట్ల విసిగిపోయారని జెలెన్‌స్కీ అన్నారు. పుతిన్ అంతరంగికులే అతణ్ని అంతమొందించేందుకు కారణం కోసం వెతికే పరిస్థితి వచ్చిందన్నారు. పుతిన్‌పట్ల వ్యతిరేకత పెరుగుతున్నట్లుగా వాషింగ్టన్ పోస్ట్ ఇటీవల ఓ కథనాన్ని ప్రచురించింది. పుతిన్ అంతరంగికులు ఆయన పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, యుద్ధరంగంలోని సైనికులు కూడా ఫిర్యాదులు చేస్తూ ఆందోళన వ్యక్తంచేస్తున్నారని ఆ కథనం పేర్కొన్నది. తమ మాతృభూమిని తమ నియంత్రణలోకి తెచ్చుకున్న తర్వాతే ఈయుద్ధానికి ముగింపు పలుకుతామని జెలెన్‌స్కీ అన్నారు. ఇది మా భూమి,మా ప్రజలు, మాచరిత్ర,ఉక్రెయిన్‌లోని ప్రతిమూలకూ మా దేశజెండాను అందిస్తాం అని జెలెన్‌స్కీ ట్వీట్ చేశారు.

# శ్రీకాళహస్తిలో ఆచరణకు నోచుకోని ఆంక్షలు!

## వివాదాస్పదమవుతున్న అమలు చేయలేని నిర్ణయాలు, అంతరాలయ దర్శనంపై నీలినీడలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆచరణ సాధ్యం కాని ఆంక్షలను విధిస్తూ దేవస్థానం అధికారులు అభాసుపాలౌతున్నారు. అమలు చేయలేనినిర్ణయాలను తీసుకుంటూ ఫైళ్ళకే పరిమితం చేస్తున్నారు. ఆలయంలో దళారి, పిఆర్ఓ వ్యవస్థ వేళ్ల నాటుకుంది. ముఖ్యంగా ఆలయంలో చేపడుతున్న ఆంక్షలు అధికారులను నవ్వుల పాల్జేస్తుంది. పాలకులకు సవాలు చేస్తుంది.

**అంతరాలయ దర్శనాలపై మళ్ళీ ఆంక్షలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మళ్ళీ అంతరాలయ దర్శనాలపై ఆంక్షలు విధించారు.గతంలో కూడా ఈ నిర్ణయం తీసుకున్నారు.అలాగే అంతరాలయ ధర్శనాలకు తప్పని సరిగా సంప్రదాయ దుస్తులు ధరించాలనే ఆంక్షలను కూడా విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు.కానీ అమలు జరిగిందా? అలాగే సెల్‌ఫోన్లపై ఆంక్షలంటున్నారు. కానీ ఆలయంలో మంగ్లీ పాటల చిత్రీకరణకు అనుమతించిన అధికారులు సెల్ ఫోన్లపై ఆంక్షలేమిటనే విమర్శలుచోటు చేసుకున్నాయి. తాజాగా టెంపుల్ ఇన్స్పెక్టర్లు, సూపరింటెండెంట్లకు జారి చేసిన సర్క్యులర్ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆలయంలోని అంతరాలయంలోనికి అనుమతి లేకుండా టిక్కెట్లు లేకుండా కొందరు దళారులు భక్తులను దర్శనాలకు తీసుకెళుతున్నారు. అయితే అక్కడ పర్యవేక్షకులు స్పందించటం లేదని, ఆలయంలోపలకు యథేచ్ఛగా సెల్ ఫోన్లు తీసుకెళుతున్నారని దీనిపై కూడా ఎలాంటి చర్యల్లేవని ఇక ఏ ఉద్యోగి అయినా ఆలయం లోపల సెల్‌ఫోన్‌తో కనబడితే జరిమానాతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని


శ్రీకాళహస్తీశ్వరస్వామిఅమ్మవార్ల దృశ్యం

పేర్కొన్నారు. అలాగే టిక్కెట్ లేకుండా ఆలయంలోనికి యథేచ్ఛగా దళారులను పంపిస్తున్నారని ఇకపై ఆలయ పై అధికారుల అనుమతి లేకుండా అంతరాలయంలోనికి పంపటం జరిగితే ఆలయ తనిఖీ దారులు,పర్యవేక్షకులపై కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.ఆలయంలోనికి సెల్ ఫోన్ ప్రవేశించిందంటే సిఎస్ఓ, హోంగార్డులు, సెక్యూరిటి సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని పేర్కొంటూ ఉత్తర్వులు జారి చేసారు.

**నిర్ణయాలు మంచివే కానీ . .** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధార్మికతను పెంపొందించటం హర్షణీయమే. కానీ ఆచరణ సాధ్యం కాని నిర్ణయాలతో నవ్వుల పాలౌతున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో గతంలో పిఆర్ఓ వ్యవస్థలో ఒకరిద్దరు ఉండే వారు.కానీ నేడు పరిస్థితి ఏమిటి? డజన్ల కొద్ది పిఆర్ఓ కార్యాలయం వద్ద ఎపిఆర్ఓలు అంటూ ఉన్నారు. మరి పిఆర్ఓ కార్యాలయం నుంచి తీసుకెళ్ళె వారంతా వివిఐపిలేనా? ఇక ఉన్నతాధికారులు ఆదేశాల్లేనిదే అని పేర్కొన్నారు. మరి ప్రోటోకాల్ వివిపిలు వచ్చినపుడు ఉన్నతాధికారుల ఆదేశాలంటే నిరీక్షిస్తారా? ఉన్నతాధికారులంటే ఎవరి అనుమతి తీసుకోవాలి? శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప వద్ద ఎవరైనా హోంగార్డు, సెక్యూరిటి సిబ్బంది అడ్డుకోగలరా? కొత్తగా వచ్చిన హోంగార్డులు ఓ బోర్డు సభ్యుని అనుచరునికి ప్రశ్నించినందుకు ఆతనిపై జరిగిన దాడిఅందరికి ఎరుక.గతంలో విధివిధానాలు బాగా ఉండేవి. వాటిని అమలు చేయక అధికారులు కొత్త కొత్తనిర్ణయాలతో భక్తజనాల్లో నవ్వుల పాలౌతున్నారు.

**బోర్డు సభ్యుల అనుచరులను ఆపగలరా?** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి పరిశీలిస్తే బోర్డు సభ్యులు ఒక్కొక్కరి తమ అనుచరులు ఇక్కడ విధులు నిర్వహిస్తుంటారు. మరి వారు తీసుకొచ్చే వారిని హోంగార్డులు, సెక్యూరిటి సిబ్బంది స్వామి అమ్మవార్ల గర్భగుడుల వద్ద ఆపగలరా? గతంలో ఆపి దౌర్జన్యాలు చేయించుకున్న సంఘటనలు కొల్లలు.అధికారుల ఆంక్షలు మంచిదే.కానీ నేడు చోటు చేసుకున్న పరిస్థితిలో ఎవరైనా అధికార పార్టీ అనుచరుని ఆపి మళ్ళీ ఉద్యోగం చేసుకోగలరా? ఇలా నిబంధనల అమలుకు సవాలక్ష అడ్డంకులున్నపుడు అమలు కాని, ఆచరణకు సాధ్యం కాని నిర్ణయాలు తీసుకొని దేవస్థానం ఎందుకు ఆభాసుపాలౌతుంది? అనే విమర్శలు చోటు చేసుకున్నాయి. అధికారులు విధించాల్సింది ఆంక్షలు కాదు. దళారి వ్యవస్థ ప్రక్షాళన. పిఆర్ఓ కార్యాలయంముసుగులో, అధికార పార్టీ అనుచరులని కొందరు.ఎపిఆర్ఓ అని మరికొందరు అనధికార హోదాలోపార్టీలను తిప్పుతున్న వారిని ప్రక్షాళన చేయాలి. ఈ వాస్తవం అధికారులకు తెలియవా? అంటే తెలుసు కానీ తమచేతికి మట్టి కాకూడదన్న భావన.


సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేద్దాం

## రీజనల్ కోఆర్డినేటర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపు

**అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో:** రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రీజనల్ కోఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపు నిచ్చారు. నగరంలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో జిల్లాప్రజా ప్రతినిధులు, జిల్లా పరిశీలకులతో, అంతకు మునుపు కెటిఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులతో పరిచయ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు, పార్టీ పట్ల సానుకూలంగా ఉన్నారు. ఉపాధ్యాయుల, ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎమ్మెల్సీలు సునాయాసంగా గెలిచే ఎన్నికలు అయినప్పటికీ అందరూ జాగ్రత్తగా పని చేసి మెజార్టీ సాధించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నారన్నారు. ప్రతి ఓటరును నేరుగా కలిసి, వ్యవస్థను పార్టీలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ పరిశీలకులందరూ నియోజకవర్గాల్లోనే అందుబాటులో ఉండి ఎన్నికల్లో పని చేయాలని దిశ నిర్దేశం చేశారు. ఎన్నికల విజయంలో ప్రతి శాసనసభ్యుడు కీలకపాత్ర పోషిస్తాడని పేర్కొన్నారు. యూనియన్లకు సంబంధం లేకుండా అనేక మంది ఉపాధ్యాయులు వైసిపికి మద్దతుగా నిలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరగాల్సిన ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకుని పని చేయాలని సూచించారు. పశ్చిమ రాయలసీమ ఎన్నికల్లో భారీ విజయం దిశగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై జిల్లా ప్రజా ప్రతినిదులతో ఆయన చర్చించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సమన్వయంతో పని చేయాలని ప్రతి ఓటరును కలిసే విధంగా చూడాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎంపిలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యేలు శంకర్‌నారాయణ, అనంత వెంకటరామిరెడ్డి కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై.వెంకట రామిరెడ్డి, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, పెద్దారెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, ఇక్బాల్, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జిల్లాపరిశీలకులు పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఓటమి శాశ్వతం కాదు.. గెలుపు అంతిమం కాదు: రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత

## ఏపిలో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు : ప్రభుత్వవిప్ ఉదయభాను, జగ్గయ్యపేటలో రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలు ప్రారంభం


రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత, ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు.. బాలికలను ఉత్సాహపరుస్తూ కబడ్డీ కూతపెడుతూ హుషారుగా ఆడుతున్న తానేటి వనిత

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** క్రీడలు శారీరక ధారుడ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని అందించటంతోపాటు గెలుపోటముల అనుభవాన్ని జీవిత పాఠాలుగా స్ఫూర్తిని కలిగిస్తాయనే భావనను వ్యక్తంచేస్తూ రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత మహిళా కబడ్డీ క్రీడాకారిణులను ప్రోత్సహిస్తూ ఓటమి శాశ్వతం కాదు... గెలుపు అంతిమం కాదని ఉద్బోధించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్‌జిఎస్ కళాశాల ప్రాంగణంలో ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, ఆయన సోదరుడు ప్రముఖ పారిశ్రామికవేత్త సామినేని రవిచంద్ మహిళలకు ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను సోమవారం సాయంత్రం మంత్రి వనిత ప్రారంభించారు. ప్రభుత్వవిప్ ఉదయభానుతో పాటు నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, ఫిరోజ్ హాఫీజున్నీసా, యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, యార్డు ఉపాధ్యక్షులు మానేపల్లి నాగబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. కబడ్డీ పోటీలను ప్రారంభించిన మంత్రి వనిత క్రీడాకారిణులను ఉత్తేజపరుస్తూ తొలి కోర్టులో కబడ్డీ కూతతో ఉత్సాహంగా ఆడి సందర్శకులను, క్రీడాకారులను అలరించారు. అంతకు ముందు సభలో ఆమె ప్రసంగిస్తూ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి మహిళా పక్షపాతిగా ప్రత్యేక శ్రద్ధతో పలు పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అలాగే ప్రభుత్వవిప్ ఉదయభాను మహిళలను ప్రోత్సహిస్తూ కబడ్డీ పోటీలను నిర్వహించటం, గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారిణులు మంచి భవిష్యత్తు పొందాలని అవకాశాలు కల్పించటం అభినందనీయమన్నారు. ప్రభుత్వవిప్ ఉదయ భాను మాట్లాడుతూ ఈనెల 27, 28, మార్చి 1వ తేదీ వరకు తమ దివంగత సోదరుడు సామినేని వెంకట మల్లిఖార్జునప్రసాదు (ఎస్‌విఎం ప్రసాదు) మెమోరియల్ టోర్నమెంట్స్ పేరుతో క్రీడలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి 13 మహిళా కబడ్డీజట్లు ఆహ్వానంపై ఈపోటీల్లో పాల్గొంటున్నాయని, క్రీడాకారులకు భోజన, వసతి సౌకర్యాలను కల్పించటం జరిగిందన్నారు. విజేతలకు ప్రధమ బహుమతిగా రూ.1 లక్ష, ద్వితీయ బహుమతిగా రూ.75 వేలు, తృతీయ బహుమతిగా రూ.50 వేలు, చతుర్ధ బహుమతిగా రూ.25 వేలు వంతున బహూకరించనున్నట్లు ఉదయభాను చెప్పారు. క్రీడాకారిణులు, పిఇటిలకు ఉదయభాను క్రీడా దుస్తులను పంపిణీచేశారు. కాగా కార్యక్రమంలో నియోజకవర్గ యువజన నేత, కౌన్సిలర్ సామినేని వెంకట కృష్ణప్రసాదు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్-చైర్మన్స్ తుమ్మల ప్రభాకర రావు, ఫిరోజ్ హాఫీజున్నీసా, పలువురు వైసిపి మహిళా కౌన్సిలర్లు, కోచ్ గంటా వెంకటేశ్వర్లు, పిడి మన్నె స్వామి, వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆకులబాజి, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, తన్నీరు నాగేంద్ర,కొలగాని రాము, కఠారి ఆర్యా, ఏ భవానీప్రసాదు, వేల్పుల పద్మకుమారి రవికుమార్, యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, వైస్‌చైర్మన్ మానేపల్లినాగబ్రహ్మం, నందిగామ ఏసిపి నాగేశ్వరరెడ్డి, జగ్గయ్యపేట సిఐ అడపా నాగమురళి, పట్టణ ఎస్ఐ బి వెంకటరామారావు పాల్గొన్నారు.

**జగ్గయ్యపేటలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చెయ్యండి:** జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో ట్రాఫిక్‌సమస్య ప్రజల్ని వేధిస్తుందని, దీని నివారణకు ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను మంజూరు చెయ్యాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సోమవారం జగ్గయ్యపేటకు విచ్చేసిన హోంమంత్రి తానేటి వనితకు ఉదయభాను సమక్షంలో వినతిపత్రం సమర్పించారు.


ఎమ్మెల్సీగా ఎన్నిక ధృవపత్రాన్ని కలెక్టర్ కేతన్‌గార్గ్ నుంచి అందుకుంటున్న ఎస్.మంగమ్మ

# అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి సభ్యురాలిగా ఎస్.గంగమ్మ ఎంపిక

**అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపుంర స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి సభ్యురాలిగా ఎస్.గంగమ్మ ఎంపికైనట్లు ధృవీకరిస్తూ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన గార్గ్ దృవపత్రాన్ని అందజేశ్యారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని ఆర్ఓ ఛాంబర్‌లో ఉపసంహరణల గడువు ముగిసిన అనంతరం ఎస్.మంగమ్మ అనంతపురం స్తానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి సభ్యురాలిగా ఎంపికైట్లు రిటర్నింగ్ అధికారి దృవపత్రాన్ని ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, పెనుకొండ, రాప్తాడు ఎమ్మెల్యేలు మాలగుండ్ల శంకర్‌నారాయణ, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్.మంగమ్మను మంత్రులు, జడ్పి చైర్మన్ బొకేలను అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఎమ్మెల్యేలు ఆమెకు అభినందించారు.

# అయ్యన్న పాత్రుడి పోర్జరీ కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చు: సుప్రీంకోర్టు

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకుడు అయ్యన్న పాత్రుడుపై దాఖలైన ఫోర్జరీ కేసు వ్యవహారంలో దర్యాప్తు కొనసాగించ వచ్చునని భారత అత్యున్నత న్యాయస్థానం(సుప్రీంకోర్టు) స్పష్టం చేసింది.నర్సీపట్టణంలో తన ఇల్లు నిర్మించే క్రమంల ఎన్వోసీ కోసం నీటిపారుదల శాఖాధికారి సంతకాలను నిందితుడు అయ్యన్న పాత్రుడు పోర్జరీ చేసారని అభియోగం.అందుకు అనుగుణంగా ఆయనపై పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ క్రమం లో నిందితుడు అయ్యన్న హైకోర్టును ఆశ్రయించారు. కొద్ది రోజుల కితం విచారణ చేపట్టిన హైకోర్టు ఆ కేసుపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వ అధికారి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.ఈ పిటిషన్‌పై జస్టిస్ ఎంఆర్ షా.జస్టిస్ సీటీ రవికుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది.పోర్టరీ వ్యవహారంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పక్కన పెడుతూ ఆదేశాలు ఇచ్చింది. సెక్షన్ 41సీఆర్‌పీసీ ప్రకారమే విచారణ కొనసాగించాలని భారత అత్యున్నత



న్యాయస్థానం ఆదేశించింది.ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగించేందుకు అనుమతినిచ్చింది.ప్రధాన కేసు మెరిట్ ఆధారంగానే విచారణచేయాలని హైకోర్టుకు సుప్రీంకోర్టు సూచించింది.

# విశాఖ సమ్మిట్‌పై ట్విటర్‌ద్వారా సిఎం జగన్ అందరికి ఆహ్వానం

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో రూ.రెండు లక్షల కోట్లు పెట్టుబడులే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖలో మార్చి 3,4 తేదిల్లో ఏపీ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిమ్మిట్‌ను నిర్వహిస్తుంది.దీనిపై ఏపీ సీఎం వైఎస్ జగన్ ట్వీటరు వేదికగా స్పందించారు. అంతర్జాతీయ,జాతీయ స్ధాయిలో పెట్టుబడు దారులందరిని ఈ సదస్సుకు ఆహ్వానిస్తున్నారు.వివిధ రాష్ట్రాల్లో, పలు ప్రపంచదేశాల్లో సదస్సుకు విస్తృత ప్రచారం ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో సీఎం జగన్ తన ట్వీట్‌లో సమ్మిట్‌లో పాల్గొనేందుకు వచ్చే ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నామని తెలిపారు.త్వరలోనే అందరిని కలిసేందుకు ఎదురు చూస్తున్నామని చెప్పారు. ఆహ్వానితులంతా రాష్ట్రానికి వచ్చి రాష్ట్రంలోని అందమైన ప్రదేశాలతో పాటు,వైశిష్టతతో కూడిన అంశాలను అనుభవ పూర్వకంగా గమనించాలన్నారు.అనుభూతిని పొందాలన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం అన్ని అవకాశాలు కల్పిస్తుంది.అపారమైన కోస్తా తీరం ఉన్న రాష్ట్ర భూ.ఉపరితల రవాణాతో పాటు సముద్రయానానికి మంచి అవకా శాలున్నాయి.

ప్రభుత్వం పెట్టుబడులకు ముందుకు వచ్చేవారందరికి రాయితీలు కల్పిస్తుంది.ఈ సదస్సు కోసం అడ్వాంటేజ్‌ఏపీ పేరుతో ప్రత్యేకంగా వెబ్‌సైట్ ఏర్పాటు చేయడమే కాకుండా,జాతీయ. అంతర్జాతీయ స్ధాయిలో ప్రచారం ఇస్తోంది.ఈ నేపథ్యంలో ట్విటరు వేదిక సీఎం జగన్ స్వయంగా సమ్మిట్‌కు అందరికి ఆహ్వానం పలికారు. మార్చి 3.4 తేదీల్లో విశాఖలో గ్లోబెల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ జరుగుతుంది.



# హాసిని నాయక్ అక్రమ దందాలను అరికట్టాలి:హిజ్రాలు

**కాకినాడ సిటీ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** తిరుపతికి చెందిన హాసినీ నాయక్ అక్రమ దందాలను అపి అమె వేదింపులనుంచీ తమను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతూన్నట్లు కాకినాడ హిజ్రా సంఘం పేర్కొంది. స్థానిక జగన్నాదపురం ఎంఎస్ఎస్ చారిటీస్ ఎదురుగా కోండబాబు మత్యకార కమ్యూనిటీ హాల్ నందు కాకినాడ హిజ్రా సంఘం ప్రతినిధి పండు అద్యక్షతన జరిగిన సమావేశంలో తమను ప్రభుత్వమే అదుకోవాలని తీవ్ర అవేదన వ్యక్తం చేసారు. వారు మాట్లాడుతూ కుటుంబం సమాజం వివక్షతో చూసి నా తమలో కోంతమంది మాఫియాగా మారి తమను చిత్రహింసలుకు గురిచేస్తున్నారని అన్నారు. రాయలసీమ నుంచీ వచ్చిన హాసినీ నాయక్ అడగాలకు అంతులేకుండా పోయిందని పొట్టకూటికోసం వస్తున్న వారిని వేధించి కొంతమంది రౌడీమూకలతో దౌర్జన్యం చేస్తున్నారని అన్నారు. హాసినిపై దొంగతనం కేసులు ఉన్నాయని ఆమె చేస్తున్న వాటిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయటం లేదన్నారు. అమె అడగాలనుంచీ తమను అదుకోవాలని కోరుతున్నామని తోటి సీనియర్‌లు రజనీ నాయక్, శ్యామ్లు నాయక్‌లను కోట్టి బైటకి గెంటివేసిందని కావున చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాంతాల వారీగా మాఫియాను అరికట్టాలని హిజ్రాలు కోరారు.ఈ కార్యక్రమంలో రాయలసీమతో పాటు పలుప్రాంతాలకుచెందిన శ్వేత,మనీషా,చంద్రిక,కుమారి, సురభి,నమితా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# శనగ నూర్పిడి యంత్రంలో పడి యువకుడి మృతి

## శరీరం నుంచి వేరైన తల, మొండెం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** నిర్మల్ జిల్లాలోని ముధోల్ సర్కిల్‌లో గత నాలుగు రోజుల వ్యవధిలోనే శనగపట్టే నూర్పిడి యంత్రంలో పడి ఇద్దరు యువకులు మృతి చెందారు. ముధోల్ మండలంలోని విఠోలి గ్రామంలో శనగలు నూర్పిడి చేస్తుండగా యంత్రంలో పడి మధ్యప్రదేశ్‌కి చెందిన యువకుడు మృతి చెందిన విషయం మరిచిపోకముందే మరో ఘటన జరిగింది. ముధోల్ సర్కిల్‌లోని తానూర్ మండలం కర్బాల గ్రామంలో ఆదివారంరాత్రి ఇదే తరహా విషాదఘటన జరిగి మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మరో యువకుడు దుర్మరణం పాలయ్యాడు. కర్బాల గ్రామానికి చెందిన ఒక రైతు శనగలను చేనులో నూర్పిడి చేస్తుండగా సంబంధిత యంత్రంపై పనిచేస్తున్న మధ్యప్రదేశ్‌కి చెందిన దినేష్(26) ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందాడు. గతకొంతకాలంగా ఉపాధి కోసం మధ్యప్రదేశ్ నుంచి ఇక్కడకు వచ్చిన దినేష్ నూర్పిడి యంత్రంపై పనిచేస్తున్నాడు. ఇందులో భాగంగానే ఆదివారంకర్బాలలో శనగలను నూర్పిడి చేస్తుండగా యంత్రంలో పడి చుట్టుకుపోయాడు. దీంతో అతని శరీరం, తల, మొండెం వేర్వేరుగా విడిపోయాయి. ఉపాధి కోసం వచ్చిన యువకున్ని నూర్పిడి యంత్రం ఉసురు తీసింది. పోస్టుమార్టం నిమిత్తం తానూర్ పోలీసులు భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# మాజీ ఎంపి ధర్మపురి శ్రీనివాస్‌కు అస్వస్థత

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మాజీ ఎంపి ధర్మపురి శ్రీనివాస్ అస్వస్థతకు గురయ్యా రు. దీంతో వెంటనే ఆయనను కుటుంబసభ్యులు బంజారాహిల్స్‌లోని సిటీ న్యూరో ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం వైద్యులు చికిత్స అందిస్తున్నారు. డిఎస్ అస్వస్థతకు గురయ్యారనే వార్తలతో ఆయన సన్నిహితులు ఆస్పత్రికి చేరుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండుసార్లు పిసిసి చీఫ్‌గా పనిచేసిన డిఎస్.. పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచాడు. వైఎస్ కేబినెట్‌లో మంత్రి గా కూడా పనిచేశారు. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ నుంచి రాజ్యసభ ఎంపిగా పనిచేశారు. అనారోగ్యంతో ఉన్న ఆయన కొంత కాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. మరోవైపు తండ్రి అనారోగ్యం కారణంగా రెండు రోజుల పాటు అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకుంటున్నట్లు ఎంపి అరవింద్ ప్రకటించారు.

# కింగ్ ఫిషర్ బీర్ విక్రయించడం లేదు

## ప్రజావాణిలో మద్యం ప్రియుడి దరఖాస్తు!

**జగిత్యాల, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని లిక్కర్ వ్యాపారులు కింగ్ ఫిషర్ బీర్లు విక్రయించడం లేదని ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు చర్చనీయాంశంగా మారడంతో పాటు తీవ్రచర్చకు దారి తీసింది.అన్ని ముఖ్య పట్టణాలతో పాటు చివరికి బెల్ట్ షాపుల్లో కూడా లభ్యమవుతున్న కింగ్ ఫిషర్ బీరును జిల్లా కేంద్రంలో విక్రయించడం లేదని గతంలోనూ కూడా ఫిర్యా దులు చేసిన విషయం అందరికి తెలిసిందే. ఆ దరఖాస్తు సంబంధించి డిపార్టుమెంట్ అధికారులు చేపట్టిన చర్యలు ఏమి లేకపోగా, చేసిన ఫిర్యాదు మాత్రం నెట్టింటా రకరకాలుగా వైరల్ అయ్యింది.

# సేవా దృక్పథాన్ని విస్మరిస్తున్న రైల్వే

## గుంతకల్లు-ధర్మవరం-గుంతకల్లు మధ్య డెమో రైళ్లను నడపాలి

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** .రైల్వే శాఖ అంటేనే పేద, మధ్య తరగతి ప్రజలకు నిత్యం అందు బాటులో ఉండే ఏకైక రవాణా వ్యవస్థ. రైల్వే అంటే, ధనవంతులకై ఖరీదైన అధిక చార్జీలతో వందేభారత్, శతాబ్ది, రాజధాని, ప్రత్యేక సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిర్వహఇంచడం కాదు. నామమాత్రపు చార్జీలతో పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ఏకైక రవాణా వ్యవస్థ. అలాంటి రవాణా వ్యవస్థను ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన రైల్వే శాఖ ఈ మధ్య కాలంలో తన సేవా దృక్పథం నుంచి పట్టాలు తప్పింది. ఓ పక్క వృద్దులకు సంబంధించిన రాయలసీమను కూడా పునరుద్దరించకపోవడంతోపాటు కేవలం దూర ప్రాంతాల ప్రయాణికులను మాత్రమే దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే రైళ్ల రాకపోకలను నిర్వహిస్తోంది తప్పా స్థానిక ప్రజల అవసరాలపై దృష్టి సారించక పోవడం శోచనీయం. గతంలో తిరుపతి-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07656 ప్రత్యేక పాసింజర్ రైలు తిరుపతి నుంచి ప్రతి దినం ఉదయం 8:50 గంటలకు బయల్దేరి, పాకాల 9:28/30, మదనపల్లె 11:09/10, కదిరి మధ్యాహ్నం 12:48/50, ధర్మవరం సాయంత్రం 5:25/55, అనంతపురం 06:33/35, గుంతకల్లుకు రాత్రి 8:50 గంటలకు చేరుకుంది. అయితే రైల్వే శాఖ ఈనెల 21నుంచి ఈ రైలు వేళలను సవరించింది. ప్రస్తుతం ఈ రైలు తాజా వేళల వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతినుంచి ప్రతి దినం ఉదయం 8:10 గటలకు బయల్దేరి, పాకాల 8:53/55, మదనపల్లె 10:14/15, కదిరి 11:26/27, ధర్మవరం మధ్యాహ్నం 1:18/20, అనంతపురం 1:58/2:00, గుంతకల్లుకు సాయంత్రం 5:00 గంటలకు చేరుకుంటుంది. దీంతో ప్రతిదినం తమతమ అవసరాల నిమిత్తం జిల్లాకేంద్రమైన అనంతపురం వెళ్లి వచ్చే సీజన్ టికెట్ హోల్డర్లు, రైల్వే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ తిరుపతి-గుంతకల్లు మధ్య రాకపోకలు సాగించి 07656 ప్రత్యేక పాసింజర్, రైలు తిరిగి పాత వేళలతో అయినా ఈ రైలును కొనసాగించాలని, లేదా ప్రతిరోజూ సాయంత్రం ధర్మవరం నుంచి సాయంత్రం 5:30 గంటలకు బయల్దేరి, అనంతపురం 6:00/10,గుంతకల్లు రాత్రి 8:30 గంటలకు చేరే విధంగా గుంతకల్లు- ధర్మవరం-గుంతకల్లు, ధర్మవరం-పాకాల-ధర్మవరంల మధ్య డెమో రైలు సర్వీసులను నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. అదేవిధంగా ప్రస్తుతం నంద్యాల-డోన్-కర్నూలు మధ్య తిరుగుతున్న రైలు సర్వీసును అటుకర్నూలుకు బదులు గుంతకల్లుకు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. గుంతకల్లు నుంచి కాచిగూడ వెళ్లే పాసింజర్ రైలు డోన్ నుంచి వెళ్లి అరగంటలోపే నంద్యాల-డోన్-కర్నూలు పాసింజర్ డోన్ మీదుగా కర్నూలు వెళ్తుంది.ఎలాగో కర్నూలు మీదుగా కాచిగూడకు వెళ్తున్నందున, నంద్యాల-డోన్-కర్నూలు పాసింజర్ రైలు సర్వీసును అటుకర్నూలుకు బదులు ఇటు గుంతకల్లుకు మళ్లించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# తాటాకు బుట్టల్లో వెంకన్న లడ్డూలు

>>విజయరామ్ చర్చించారు. ఈ బుట్టల ధరలు ఏమేరకు ఉం టాయనేది నిర్ణయించలేకపోయినా ఈ తాటాకు బుట్టల్లో భక్తులు సులభంగా లడ్డూప్రసాదాలను తీసుకెళ్లే వీలుకలుగుతుంది. దాదాపు మూడునాలుగు దశాబ్ధాల క్రిందట దేశంలోని పలు రాష్ట్రాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో తయారుచేసే బెల్లంను, తాటిబెల్లం ముద్దలను ఇలా తాటాకుబుట్టల్లో ఉంచేవారు. నేటికీ తమిళనాడు రాష్ట్రం, సరిహద్దు ప్రాంతాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో బెల్లం ముద్దల నిల్వ, పూలమాలలు, పుష్పాలకు పరిమితంగానే తాటాకుబుట్టలు విని యోగంలో ఉన్నాయి. ఈ బుట్టల్లో లడ్డూలు కూడా విరిగిపోకుండా తగిన భద్రత ఉంటుంది. ఎంతదూరం తీసుకెళ్లినా లడ్డూప్రసాదం నాణ్యత, రుచి మారదు. అయితే ఇప్పటికిప్పుడు పలు రాష్ట్రాల్లోని చేతివృత్తుల వాళ్లు గాక ఆంధ్రప్రదేశ్, తెలంగాణా,తమిళనాడు రాష్ట్రాల్లో తాటాకు బుట్టలు అవసరమైన మేరకు సరఫరా చేయగలుగుతారా! అనే సంశయం కలుగుతోంది. రోజువారీగా తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీకి తగ్గట్లు సరాసరి రోజుకు 30వేల తాటాకు బుట్టలు అవసరమవుతాయి. అంతేగాక ఈ తాటాకు బుట్టలు ఎక్కడెక్కడ నుంచి తెప్పించాలనే ప్రశ్నలు వ్యక్తమవు తున్నాయి.తిరుమలలో పర్యావరణ పరిరక్షణకు పూర్తిస్థాయిలో కఠిన చర్యలు తీసుకుని ప్లాస్టిక్ వినియోగం నిషేధంలో టిటిడియేగాక భక్తులు కూడా సఫలీకృతులయ్యారు. మంచినీళ్ల సీసాలు కూడా ప్లాస్టిక్‌వి వినియోగించడం పూర్తిగా నిషేధించారు. ఆ స్థానంలో గాజుసీసాల నీళ్లను భక్తులకు అందుబాటులోకి తీసు కువచ్చారు. ధర కొంత ఎక్కువే అయినా భక్తులు తప్పదన్నట్లు గాజుసీసా నీటిపై ఆధారపడుతున్నారు. ఈ నేపథ్యంలో లడ్డూప్రసాదాలకు ప్రకృతి సిద్దంగా తాటాకు బుట్టలు విని యోగించాలని టిటిడి నిర్ణయించడం ఆశయం మంచిదే అయినా అవసరమైన మేరకు,శాశ్వతంగా వీటి సరఫరా జరు గుతుందా?సఫలీకృతులవుతారా!అనే సందేహాలు మాత్రం అటు టిటిడి వర్గాల్లో ఇటు భక్తుల్లో వ్యక్తమవుతున్నాయి. వీటి ధర కూడా 5,10,20లడ్డూలు పట్టే బుట్టలకు 20రూపాయల లోపు ఉంటేనే భక్తుల నుంచి ఆదరణ ఉంటుంది. లేకుంటే జనపనారతో (జూట్)తయారైన సంచులు తిరుమల లడ్డూ వితరణశాలలో అందుబాటులో ఉన్నా ,ధర ఎక్కువ కావడంతో సామాన్యభక్తుల నుంచి పెద్దగా ఈ సంచులకు ఆసక్తిచూపడం లేదు.

**గ్రీన్‌మంత్ర కవర్లు, జ్యూట్‌సంచులకు తగ్గిన ఆదరణ!:** తిరుమలలో పర్యావరణ పరిరక్షణతోబాటు ప్లాస్టిక్ వినియోగం నిషేధిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకున్న నిర్ణయంపై మూడు సంవత్సరాల క్రిందట భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనా అమలులో సఫలీకృతులయ్యారు. ప్లాస్టిక్ సంచుల నిషేధంలో లడ్డూలకు టిటిడి వినియోగించిన కవర్లను పూర్తిస్థాయిలో ఆపేశారు. అంతేగాక ఆ స్థానంలో కాగితపు సంచులను 5,10 లడ్డూలు పట్టేలా అందుబాటులో తీసుకువచ్చారు. ఈ సంచులు లడ్డూలు బరువు ఎక్కువ కావడంతో చిరిగిపోయి లడ్డూలను తీసుకెళ్లేందుకు భక్తులకు కష్టంగా మారింది. దీంతో వీటి సరఫరాను నిలిపివేసిన టిటిడి జనపనారతో తయారైన కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని జ్యూట్ సంచులను లడ్డూ వితరణశాలలో భక్తులకు విక్రయించారు. వీటి ధరలు అమాంతం 5లడ్డూలసంచి 25 రూపాయలు,10లడ్డూల సంచి 30రూపాయలు, 15లడ్డూలు పట్టే సంచి 35రూపాయలు, 25 లడ్డూలు పట్టే సంచి ఏకంగా 55రూపాయలు ధర ఉన్నాయి. దీంతో సామాన్యభక్తులు కవర్లపైనే ఆధారపడ్డారు. ఆ తరువాత రెండేళ్లుగా తిరుమలకు భక్తులు ప్లాస్టిక్ కవర్లు తీసుకురావడం కూడా నిషేధించడంతో డిఆర్‌డిఓ ఆధ్వర్యంలో పర్యావరణహితంగా శ్రీవారి లడ్డూప్రసాదాల కవర్లు విక్రయాలు జరుగుతున్నాయి. ఈ కవర్లు ధర 3, 6,10రూపాయల వరకు ఉండటంతో ఈ కవర్లలో లడ్డూలు ఉంచినా నెయ్యి కవరుకు అతుకుపోతోంది. ఈ సంచుల వినియోగంపై భక్తులు పెద్దగా సుముఖత చూపడం లేదు. ఈకవర్లనుభూమిలో వేసినా తులసిమొక్క పుట్టుకొస్తుందని ప్రచారం కూడా చేశారు. అయినా భక్తులు మాత్రం ఈ కవర్ల వినియోగానికి ఆదరణ చూప లేదు. ఇప్పుడు తాటాకుబుట్టలు లడ్డూలకు వినియోగించాలని టిటిడి వినూత్నంగా ఆలోచన మంచిదేఅయినా అవసరమైన మేరకు ఎక్కడ నుంచి సరఫరా చేసుకుంటారనేది అనుమానమే.మరీ ఈ ఆలోచనఎంతవరకు సఫలీకృతమవుతుందనేదికూడా రానున్నరోజుల్లో గమనించాల్సిందే.

# సిఎంకు లోకేష్ రివర్స్ ఆఫర్

**ఎన్నికల హామీలు నెరవేర్చితే నా మైక్ ఇచ్చేస్తా**

**శ్రీవారి సాక్షిగా వివేకా హత్యలో మా ప్రమేయం లేదు**

**వైసిపి పాలనలో దళితుడి హత్య డోర్ డెలివరీ**

**మద్యంపై ప్రశ్నిస్తే దళితుడిని మట్టుబెట్టిన పెద్దిరెడ్డి**

**తిరుమల శ్రీవారి టికెట్లు అమ్ముకుంటున్న ప్రజా ప్రతినిధులు**

**రైతులకు గిట్టుబాటు ధర .. ఉద్యోగులకు అన్ని అలవెన్స్‌ల చెల్లింపు**

**టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**





సోమవారం తొండవాడ యువగళంపాదయాత్ర బహిరంగసభలో మాట్లాడుతున్న లోకేష్

**చంద్రగిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** సిఎం జగన్‌కు రివర్స్ ఆఫర్ ఇస్తున్నట్లు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, తొండవాడ వద్ద సోమవారం టిడిపి ఆధ్వర్యంలో యువగళం పాదయాత్ర బహిరంగ సభ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రను ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తు న్నట్లు ఆరోపించారు. జగన్ తన ఎన్నికల హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసినట్లయితే నా మైక్ ఇచ్చేస్తానంటూ ఇదే నా రివర్స్ ఆఫర్ అన్నారు. యువగళానికి యువత నుండి విశేష స్పన రావడంతో అనేక అడ్డంకులు స ృష్టిస్తున్న జగన్ వెయ్యి మంది పోలీసులు, 20 ఎస్‌ఐలు, 10 సిఐలు, 6 మంది డిఎస్పీలు, ఒక వజ్ర వాహనం, మూడు డ్రోన్‌లు, ఇంటలిజెన్స్ అధి కారులను నిఘా పెట్టారన్నారు. అయితే యువతకు నువ్విస్తానన్న 2.30 లక్షలు ఉద్యోగాలు, ఏడాదికి 6500 పోలీసు పోస్టుల భర్తీ, మెగా డిఎస్సీతో ఉపాధ్యాయు పోస్టుల భర్తీ, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ మహిళలకు 45 ఏళ్ళకే ఇస్తానన్న పింఛన్, ఇంట్లో ఎంత మంది పిల్లలు వున్నా అందరికీ అమ్మఒడి, పోలీసులకు పెండింగ్‌లోవున్న టిఏ, మెడికల్ బిల్స్ ఇస్తే నా మైక్ ఇచ్చేస్తానంటూ ఛాలెంజ్ చేశారు. ఒక దశలో జనం స్పందన చూసి చిరునవ్వుతో మీసం మెలివేయడంతో సభ హోరెత్తింది. దళితుల ఓట్లతో గెలిచిన వైసిపి ప్రభుత్వం దళితులను హత్య చేసి డోర్ డెలివరీ చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. రాష్ట్రానికి అతిపెద్ద సైకో అయిన జగన్ జిల్లాకో సైకోను తయారు చేశారంటూ దుయ్యబట్టారు. చిత్తూరు జిల్లా సైకో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన నియోజకవర్గంలో మద్యంపై ప్రశ్నించిన దళితుడిని రాత్రికి రాత్రే మట్టుబెట్టారంటూ ఆరోపించారు. జగన్ ప్రమాణ స్వీకారం ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రంగా అభివర్ణించిన ఆయన కుచ్చలూరులో 51 మంది, విశాఖ ఎల్జీ పాలీమర్‌లో 10 మంది, రాజంపేట వద్ద అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 62 మంది అశువులుబాశారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కడప స్టీల్ ప్లాంట్‌కు రెండు సార్లు భూమి పూజ చేసిన జగన్ 20 వేల ఉద్యోగాలను కేవలం 6 వేలకు కుదించారన్నారు. అమరరాజా కంపెనీ తెలంగాణకు తరలిపోవడంతో మన యువత దాదాపు 20 వేల ఉద్యోగాలు కోల్పోయినట్లు తెలిపారు. చంద్రబాబు పాలనలో పెట్రో డీజిల్, నిత్యవసర వస్తువులు, గ్యాస్ ధరలను వివరించిన ఆయన ప్రస్తుతం ఆకాన్నంటుతున్న ధరలతో జగన్ జనం రక్తాన్ని జలగలా పీల్చేస్తున్నాడంటూ ఎండగట్టారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సాక్షిగా వివేకా హత్యలో తమ కుటుంబ ప్రమేయం లేదన్నారు. అయితే వెంకన్న సాక్షిగా తన ప్రమేయం లేదని జగన్ చెప్పగలడా అంటూ నిలదీశారు. చంద్రగిరి ఎంఎల్ఏ నాలుగు పదవులు వున్నప్పటికీ పరిశ్రమల ఊసే లేదనీ, రోడ్లు దుమ్మురేపుతున్నాయనీ, ఇక సాగునీరు, త్రాగు నీటికి శాశ్వత ప్రాతిపధిక లేదన్నారు. అయితే చెవిరెడ్డి అనుచరులు నాగభూషణం, మహేష్ రెడ్డి అశోక్ రెడ్డి వంద కోట్లకు పైగా ఎర్రచందనం దోచుకున్నట్లు ఆరోపించారు. ఎంఎల్ఏ తమ్ముడు రఘు భూ ఆక్రమణలతో సెటిల్‌మెంట్‌లు, పర్సంటేజ్‌లు అడుగుతున్నట్లు విమర్శించారు. మండలంలో దాదాపు 120 కోట్ల విలువైన 60 ఎకరాలు కబ్జా చేసినట్లు ఆరోపించారు. నిత్యం రామచంద్రాపురం, చంద్రగిరి మండలాలలో 300 టిప్పర్లతో యధేచ్ఛగా మట్టి ఇసుక దోచుకుని అక్రమార్జన చేస్తున్నట్లు ఆరోపించారు. చంద్రగిరిలో ఎన్నడూ లేని విధంగా 10వ తరగతి పిల్లలను గంజాయి డీలర్లు మార్చారంటూ ధ్వజమెత్తారు. ఆఖరికి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలలో సైతం గంజాయి పట్టుబడటం అధికార పార్టీ అక్రమార్జనకు పరాకాష్ట అన్నారు. టిటిడి బోర్డు సభ్యత్వాలను అమ్ముకున్న ఘనడు జగన్ అంటూ ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడుల్లోని శ్రీవారి ఆస్తులను అమ్మకాలకు యత్నించినట్లు ఆరోపించారు. జబర్తస్తీ ఆంటీ, కరుణాకర్ రెడ్డి, నారాయణ స్వామి తమ పిఆర్‌ఓలతో తిరుమలలో శ్రీవారి టికెట్లు అమ్ముకుంటూ పేదలకు స్వామి వారిని దూరం చేశారన్నారు. చంద్రగిరి ఎంఎల్‌ఏగా పులివర్తి నానిని భారీ మెజారి ఆంటీతో గెలిపించాలని కోరారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి నాది బాధ్యత అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, ప్రభుత్వ ఉద్యోగులకు అందాల్సిన పెండింగ్ బిల్లులు, ఇతర అలవెన్స్‌లు అందిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను 14 ఏళ్ళ పాటు పరిపాలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అందించిన గడ్డ చంద్రగిరి అన్నారు. విజయనగర సామ్రాజ్య గడ్డ చంద్రగిరి బహిరంగ సభలో ప్రసంగించడం సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని, మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి, మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, ప్రధాన కార్యదర్శి కొండూ ప్రవీణ్ రాయల్, నాయకులు కుమార్ రాజా రెడ్డి, సక్కుర్ ధనంజయ రెడ్డి, పులికంటి మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార కమిషనర్లను వెంటనే నియమించాలి

**తెలంగాణ గవర్నర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ**

**హైదరాబాద్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖాళీగా వున్న సమాచార కమిషనర్ల స్థానాలలో కొత్త వారిని వెంటనే నియమించాలని గవర్నర్ తమిళిసైని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కోరింది. ఈ మేరకు ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి సోమవారం లేఖ రాశారు. ఈ నెల 24వ తేదీన రాష్ట్ర సమాచార కమిషనర్లు అందరు తమ పదవీకాలం పూర్తి చేసుకున్నారని ఆయన తెలిపారు. దీనిపై మూడు నెలల కిందటే సమాచార కమిషనర్లు ప్రభుత్వానికి లేఖ రాశారని, తమ గడువు ముగిసేలోగా కొత్త వారిని నియమించాలని వారు కోరారని పద్మనాభ రెడ్డి తెలిపారు. అయితే ఈ విషయంలో సర్కారు నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేకుండా పోయిందని ఆయన తెలిపారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సమాచార శాఖ కమిషనర్‌తో పాటు కమిషనర్ల నియామకం జరిగి వుండాల్సి వుందని, కానీ ఈ విషయంలో సర్కారు సవ్యంగా వ్యవహరించలేదని ఆయన విమర్శించారు. దీనిపై తమ సంస్థ కూడా సర్కారుకు అనేకమార్లు లేఖలు రాసిన పట్టించుకోలేదని ఆయన వెల్ల డించారు. చివరకు కోర్టు ఆదేశాల మేరకు 2017లో రాష్ట్రంలో సమాచార కమిషన్‌ను ఏర్పాటు చేసిన సర్కారు ముఖ్య సమాచార కమిషనర్‌గా ఒక అధికారిని నియమిం చగా 2020లో ఆయన పదవీ విరమణ చేశారని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి తెలిపారు. అప్పటి నుంచి ఈ కీలక పదవీ ఖాళీగా వుందని, ప్రస్తుతం సమాచా ర కమిషనర్లు కూడా పదవీ విరమణ చేయడంతో అన్ని పోస్టులు ఖాళీ అయ్యాయని ఆయన తెలిపారు. ఈ విషయంలో సర్కారు కొన్ని నెలల ముందుగానే సన్నాహాలు చేయాల్సి వున్నా సరిగ్గా వ్యవహరించలేదని ఆయన పేర్కొన్నారు. సమాచార కమిషన్‌లోని అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేసేలా సర్కారుకు సూచించాలని ఆయన గవర్నర్ తమిళిసైని కోరారు.

# తెలంగాణలో బిసి బంధు పథకం పెట్టండి

**సబ్సిడీ రుణాలకు రూ. 4వేల కోట్లు కేటాయించండి**

**ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావుకు ఆర్.కృష్ణయ్య వినతి**



మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం బిసిబంధు పథకం పెట్టాలని బిసిలబడ్జెట్‌ను రూ.20వేలకోట్లకు పెంచి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకోసం రూ.4వేలకోట్లు కేటాయించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.ఈమేరకు సోమవారం వివిధ బిసిసంఘాల ప్రతినిధులబృందంతో కలిసి ఆర్థికశాఖమంత్రి హరీష్‌రావును కలిసి పలుడిమాండ్లపై చర్చించి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ధరల పెరుగుదల నేపథ్యంలో ఎస్సీ,ఎస్టీ,బిసి కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్‌ఛార్జీలు నెలకు రూ.1500నుంచి రూ.2500, గురుకుల పాఠశాల విద్యార్థుల ఆహారపు ఛార్జీలు 8నుంచి 10వ తరగతి వారికి రూ.1100నుంచి రూ.2వేలు, 3వతరగతి నుంచి 7వ తరగతి వారికి రూ.950 నుంచి రూ.1600లకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బిసి అడ్వకేట్ల స్టయిఫండ్ నెలకు రూ.1000 నుంచి 10వేలకు పెంచాలని కృష్ణయ్య కోరారు. బిసిస్టడీ సర్కిల్‌కు రూ.200కోట్లు కేటాయించాలని, కోచింగ్ పద్దతులు మార్చాలని డిమాండ్ చేశారు. కులాంతర వివాహాలు చేసుకునే బిసికులానికి చెందిన వారికి ప్రోత్సాహక పారితోషికం రూ.2లక్షల 50వేలకు పెంచాలన్నారు. అలాగే బిసి కాలేజీ విద్యార్థులకు పాకెట్‌మనీ నెలకు రూ.500 మంజూరు చేయాలని కృష్ణయ్య కోరారు.మంత్రిని కలిసినవారిలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీలం వెంకటేష్, భూపేష్‌సాగర్, వేముల రామకృష్ణ, మధుసూధన్, నిఃల్ తదితరులు ఉన్నారు.



# తెలంగాణ ఐటి మంత్రి కెటిఆర్‌తో ములుగు ఎంపిపి భేటీ

**రూ. 2 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు గండ్రకోట శ్రీదేవి కృతజ్ఞతలు**

**ములుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును, రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డిను ములుగు ఎంపిపి గండ్రకోట శ్రీదేవి సుధీర్‌యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకేను అందజేశారు. ఎంపిపి పుట్టినరోజు కావడం, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని వేలేరు, ధర్మసాగర్, చిల్పూరు మండలాల్లో ఎగువ ప్రాంతాలకు 3 సాగునీటి లిఫ్ట్‌లు మంజూరుకాగా వాటి శంకుస్థాపన పనులకు హాజరై షోడషపల్లి బహిరంగసభలో పలు అభివృద్ధి పనుల గురించి ప్రసంగించేందుకు వచ్చినప్పుడు ఆమె మంత్రి కెటిఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డిలను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ములుగు పట్టణంలో సిసిరోడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 2 కోట్లు మంజూరు చేసినందుకు ఆమె సిఎం కెసిఆర్‌కు, మంత్రి కెటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం ములుగు మండ లంలో పకడ్బందీగా అమలవుతుందని, ఇప్పటికే వేలాది మందికి కంటిపరీక్షలు చేసి అద్దాలు అందజేసినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం ములుగులో సిసి రోడ్లకు మంజూరు చేసిన రూ. 2 కోట్లతో సిసి రోడ్లు పూర్తవుతాయని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట ఎంపిపి భర్త, బిఆర్‌ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు గండ్రకోట సుధీర్ యాదవ్ ఉన్నారు.

# సంగారెడ్డిలో యువకుడి దారుణ హత్య

**కాళ్లు, చేతులు కట్టేసి రిజర్వాయర్‌లో పడేసిన గుర్తుతెలియని వ్యక్తులు**



చాకలి మధు (ఫైల్)

**ములుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ఓ యువకుడిని దారుణంగా హత్యచేసి కాళ్లు, చేతులు కట్టివేసి రిజర్వాయర్‌లో పడవేసిన సంఘటన ములుగు మండల పరిధిలో సోమవారం వెలుగు చూసింది. ఈ సంఘటనకు సంబంధించి ములుగు ఎస్‌ఐ రంగకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన చాకలి మధు(26) ఐదు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లాడని కుటుంబసభ్యులు తెలిపారు. కాగా సోమవారం మధు మృతదేహం కొండపోచమ్మ రిజర్వాయర్‌గా తేలడంతో గమనించిన కొందరు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మధు మృతదేహం మెడకు, కాళ్లకు, చేతులకు వైరుతో రాయికట్టి రిజర్వాయర్‌లో పడవేసినట్లు గుర్తించారు. రిజర్వాయర్‌లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం కావడంతో ఈ వార్త సోషల్ మీడియాలో వచ్చింది. మృతదేహం చేతిపై ఉన్న టాటూను గుర్తించిన కుటుంబసభ్యులు ఇక్కడికి చేరుకొని వారి కుమారునిగా నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఇదిలా ఉండగా సంఘటన విషయం తెలుసుకున్న గజ్వేల్ ఎసిపి రమేష్, గజ్వేల్ రూరల్ సిఐ రాజశేఖర్‌రెడ్డి రిజర్వాయర్ వద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు.

# మెడికో ప్రీతి కేసును సిట్‌తో విచారణ జరిపించాలి

- ర్యాగింగ్ తట్టుకోలేకే ఆత్మహత్యకు పాల్పడింది
- సకాలంతో స్పందిస్తే ఇలా జరిగేది కాదు: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**హైదరాబాద్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** పిజి విద్యార్థి ప్రీతి ర్యాగింగ్‌కు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం దిగ్భ్రాంతి చెందుతున్నానని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. ప్రీతి విషయంలో సకాలంలో కళాశాల యాజమాన్యం, పోలీసులు స్పందించి ఉంటే ఈ దారుణం జరిగేది కాదన్నారు. తండ్రి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన తరువాత కూడా పోలీసులు చర్య తీసుకోలేదన్నారు. వేధింపులు చేసిన విద్యార్థిని మందలించి ఉంటే ఇలా జరిగేది కాదన్నారు. ప్రీతి మరణం విషయంలో మట్టెవాడ పోలీసు అధికారి, కళాశాల ప్రిన్సిపల్, హెచ్‌ఓడిని నిందితులుగా చేర్చాలన్నారు. ఈ కేసును సిట్‌తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రక్షిత అనే ఇంజనీరింగ్ అమ్మాయి కూడా వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుందన్నారు. ఈకేసులో కూడా భూపాలపల్లి పిఎస్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలన్నారు. రెండు, మూడు నెలల్లో దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై చర్యలు తీసుకోవాలి, సోనియాగాంధీ రాజకీయం విరామం ప్రకటించలేదన్నారు. భారత్‌జోడో యాత్ర సఫలం కావడం సంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీలో పదవి హోదా లేకపోయినా గైడ్‌గా ఉంటుందన్నారు. లిక్కర్ స్కాం కేసు, బిఆర్ఎస్ ఏర్పాటుతో దేశ వ్యాప్తంగా లిక్కర్‌ను పరిచయం చేస్తున్నారన్నారు. బిఆర్‌ఎస్‌కు ఉన్న అవినీతి మరకలను ఆప్‌కు అంటించారన్నారు. ఆప్ నేతలకు అర్థంకాక ఇరుక్కున్నారన్నారు. లిక్కర్ స్కాం మూలాలను వెలికితీయాని, బోయిన్‌పల్లి అభిషేక్‌రావు, బుచ్చిబాబు, శరత్ చంద్రారెడ్డి అందరూ ఎవరూ అంటూ ప్రశ్నించారు. మూలాలన్ని హైదరాబాద్‌లోనే, ప్రగతి భవన్ కేంద్రంగా ఉన్నాయన్నారు. సిపోడియో అరెస్టును బిఆర్‌ఎస్ నేతలు ఖండించడం చూస్తుంటే రేపటి రోజున తమకు తగులుతుందన్న భయం కనిపిస్తుందన్నారు.

# ప్రీతి ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్**

**హైదరాబాద్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మెడికో కళాశాల విద్యార్థిని ప్రీతి మరణం అత్యంత బాధకరం అని, ఎంతో భవిష్యత్తు ఉన్న ప్రీతి చనిపోవడం మనసును తీవ్రంగా కలిసివేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రీతి హత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని, ఫిర్యాదు చేయగానే ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే ఈ దారుణ చోటు చేసుకుందన్నారు. మీరు ఇచ్చే రూ.10లక్షల సహాయం వారి తల్లిదండ్రుల గుండె కోతను చల్లార్చుతాయా? ప్రీతి చావుకు కారణమైన వ్యక్తికి మద్దతు ఇచ్చేందుకు సిగ్గులేదా అంటూ ప్రశ్నించారు. ఈ దారుణఘటనపై సిఎం కెసిఆర్ ఎందుకు స్పందించడం లేదన్నారు. గిరిజన విద్యార్థిని కాబట్టే ఫరవాలేదనే సిఎం స్పందించడం లేదా అన్నారు. కెసిఆర్ పాలనలో బిఆర్‌ఎస్, ఎంఐఎం మద్దతుంటే క్రిమినల్స్ ఏం చేసినా చెల్లుతుందని ప్రీతి ఘటన నిరూపిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కేవలం ఒక వర్గానికి కొమ్ము కాసే విధంగా వ్యవహరిస్తురనేందుకు ఈఘటన అద్దం పడుతుందన్నారు. ఈ వ్యవహారాన్ని వదిలి పెట్టే ప్రసక్తే లేదని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రీతి మరణానికి కారుకులైనా దుర్మార్గులను శిక్షించే వరకు పోరాటం చేస్తామని, ఈ విషయంలో మేధావులు, విద్యావేత్తలు, సభ్య సమాజం వెంటనే స్పందించాలి.

**రక్షిత ర్యాగింగ్‌కు బలికావడం దిగ్భ్రాంతిని కలిగిస్తోంది**

మెడికో విద్యార్థి ప్రీతి మరణ వార్త నుంచి కోలుకోకముందే నర్సంపేటలో ఇంజనీరింగ్ విద్యార్థిని రక్షిత ర్యాగింగ్ బలికావడం తవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో ఆడపిల్లల భవిష్యత్తుకు గ్యారెంటీ లేదన్నారు. కెసిఆర్ కుటుంబ-అవినీతి-నియంత పాలనలో సామాన్యులు బతకలేదని దుస్థితి నెలకొందన్నారు. ప్రజాస్వామ్యవాదులారా, మీ మౌనం సమాజానికి అరిష్టం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటిఘటనలు పునరావృతం కాకుండా బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# గాంధీభవన్ ముందు ఉద్రిక్తత

**డిజిపి కార్యాలయం ముట్టడికి మహిళా కాంగ్రెస్ నేతల విఫలయత్నం**

**ఆడవాళ్లకు రక్షణ కల్పించడంతో రాష్ట్ర ప్రభుత్వం విఫలం: మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు**



**హైదరాబాద్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆడవాళ్లకు రక్షణ కల్పించడంతో ప్రభుత్వం ఫెయిలైందంటూ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు మండిపడ్డారు. డిజిపి కార్యా లయానికి ముట్టడికి కాంగ్రెస్ మహిళానేతల యత్నించడంతో గాంధీభవన్ ముందు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులకు, మహిళా నేతలకు వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో తోపులాట జరిగింది. పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆడవాళ్లకు రక్షణ లేకుండా పోయిందన్నారు. పోలీసులు, ఇన్వెస్టిగేషన్‌లలో ఆలస్యం వల్లే ప్రీతికి అన్యాయం జరిగిందన్నారు. నిందలు వేయడంలో పోలీసులు ముందు ఉంటారన్నారు. ప్రీతి కేసులో పోలీసులు నిద్రపోతున్నారని, షీ టీమ్సు కు ఎక్కడ ఉన్నాయి, పోలీసులకి కౌన్సిల్ ఇవ్వాలన్నారు. పోలీసులు మంత్రుల చుట్టు తిరగకుండా మహిళలకు రక్షణ ఇవ్వాలన్నారు. కెసిఆర్ ఫ్యామిలీలో ఇలాంటి ఘటనలు జరిగితే, పోలీసులు ఈవిధంగా స్పందిస్తారా అంటూ ప్రశ్నించారు. మెడికల్ కళాశాలలు బిఆర్‌ఎస్ గుండాల చేతుల్లో ఉందని, ఇందుకేనా తెలంగాణ ఇచ్చిందన్నారు. బండి సంజయ్ లవ్ జీహాద్ అంటూ మత రాజకీయాలు చేస్తున్నారన్నారు. మంత్రి కెటిఆర్ ట్వీట్ చేయడం కాదు, ఇలాంటి వాటి విషయంలో యాక్షన్ తీసుకోవాలన్నారు. ప్రతి కాలేజ్, స్కూల్‌లలో గంజాయి కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు ఏం చేస్తున్నారని, రేసులు మీదు ఉన్న శ్రద్ధ పాలన మీద లేదన్నారు.



# ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్ మ్యాచ్‌కు బుమ్రా డౌటే!

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీ తొలిరెండు టెస్టుల్లో విజయం సాధించిన భారత్ మూడో టెస్టువైపు దృష్టిపెట్టింది. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌చేరడం దాదాపుగా ఖాయమయింది. మిగిలిన రెండు టెస్టుల్లో ఒక్కటి గెలిచినా ఎలాంటి తేడాలేకుండా డబ్ల్యుటిసి ఫైనల్‌కు వెళుతుంది. చివరి రెండుటెస్టులు డ్రాగా ముగించినా ఫైనల్‌కు చేరుతుంది. జూన్ ఏడో తేదీ ఓవల్‌వేదికగా డబ్ల్యుటిసి ఫైనల్‌ప్రారంభం అవుతుంది. కీలకమైన ఈపోరులోనూ స్టార్‌పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా బరిలోకి వచ్చే ఛాన్స్‌లేదు. ఐపిఎల్‌నాటికి బుమ్రా ఫిట్‌నెస్ సాధిస్తాడని భావించగా సాధ్యంకాదనిపిస్తోంది. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌వరకూ బుమ్రా కోలుకోవడం కష్టమే. ఇది టీమిండియాతోపాటు ముంబయి ఇండియన్స్‌కు కచ్చితంగా బ్యాడ్‌న్యూస్ అనే చెప్పాలి. గాయం కారణంగా బుమ్రా 2022 సెప్టెంబరునుంచి భారత జట్టుకు దూరం అయ్యాడు. ఆస్ట్రేలియాతో టి20 సిరీస్‌లో ఆడినప్పటికీ గత ఏడాదిజరిగిన టి20 ప్రపంచకప్‌నాటికి ఫిట్‌నెస్ సాధించలేకపోయాడు. భారతప్రధాన బౌలింగ్‌ఆప్షన్ అయిన బుమ్రా డబ్ల్యుటిసి ఫైనల్‌కు దూరం కావడం ఆందోళన కలిగించే అంశమే. బుమ్రాను నేషనల్‌క్రికెట్ అకాడమీ జాగ్రత్తగా పర్యవేక్షిస్తోంది. ఆతడి విషయంలో తొందర వద్దని భావిస్తోంది. వెస్టిండీస్‌ర్యటన లేదా ఆసియాకప్‌నాటికి ఆతడు జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఏడాదిచివరిలోజరిగే వన్డేవరల్డ్‌కప్‌నాటికి బుమ్రా ఫిట్‌నెస్‌సాధించాలని టీమ్‌మేనేజ్‌మెంట్‌కోరుతోంది.

# ఐసిసి టీమ్‌ప్రభావిత క్రికెటర్లలో రిచాఘోష్



**దుబాయి:** ఐసిసి మహిళా టి20 ప్రపంచకప్ 2023 ఈవెంట్‌కు సంబంధించి అంతర్జాతీయ యక్రికెట్ మండలి మోస్ట్ వాల్యూబుల్‌టీమ్ ఆఫ్‌ది టోర్నమెంట్‌ను ప్రకటించింది. ఈ జట్టులో భారత్‌నుంచి ఒకే ఒక్క బ్యాటర్‌కు చోటుదక్కింది. అండర్19 ప్రపంచకప్ గెలిచిన జట్టులోసభ్యురాలైన వికెట్‌కీపర్ రిచాఘోష్ ఐసిసి జట్టులో స్థానం సంపాదించింది. ఈమెగా టోర్నాలో రిచా 130కిపైగా స్ట్రైక్‌రేటుతో 136 పరుగులుచేసింది.

పాకిస్థాన్‌పై 31నాటౌట్, వెస్టిండీస్‌పై 44 నాటౌట్, ఇంగ్లండ్‌పై 47 నాటౌట్ సూపర్‌ఇన్నింగ్స్‌తో చెలరేగింది. ఐదు క్యాచ్‌లు, రెండు స్టంపింగ్స్‌లోరిచాఘోష్ భాగస్వామిగా నిలిచింది. మోస్టు వాల్యుబుల్ టీమ్ ఆఫ్‌ది టోర్నమెంట్ జట్టుకు ఇంగ్లండ్‌క్రికెటర్ నాట్‌సీవర్‌బ్రంట్ కెప్టెన్‌గా ఎన్నికయింది.

ఇక జట్టులో అత్యధికంగా విజేత ఆస్ట్రేలియాకు చెందిన నలుగురు ప్లేయర్లు స్థానం సంపాదించారు. బ్యాటింగ్ ఆర్డర్‌ప్రకారం తజ్మీన్ బిట్స్ సౌతాఫ్రికా 186 పరుగులు, ఆస్ట్రేలియా వికెట్‌కీపర్ ఆలిసా హేలీ 189 పరుగులు, దక్షిణాఫ్రికా లారా వాల్వర్ట్ 230 పరుగులు, నాట్‌సీవర్‌బ్రంట్ ఇంగ్లండ్‌కెప్టెన్ 216, ఆష్లే గర్డ్‌నర్ ఆసీస్‌జట్టునుంచి 110పరుగులతోను, ఇండియా నుంచి రిచాఘోష్ 136 పరుగులతోను ఎంపికయ్యారు.

ఇక ఇంగ్లండ్‌జట్టులో సోఫి ఎక్లిస్టోన్ 11 వికెట్లు, కరిష్మ రామ్‌హరక్ వెస్టిండీస్‌నుంచి ఐదు వికెట్లు, షబ్నిమ్ ఇస్మాయిల్ దక్షిణాఫ్రికా జట్టునుంచి ఎనిమిది వికెట్లు ఆస్ట్రేలియాజట్టులోని డార్సీబ్రౌన్ ఏడు వికెట్లు, అదేజట్టులో మేగన్‌షట్ పది వికెట్లు, ఐర్లాండ్‌జట్టులోని ఓర్లా ప్రెండర్‌గాస్ట్ 109పరుగులు తీయడంతో వారిని ఐసిసి జట్టులోకి ఎంపికచేసారు. ఇక భారత మహిళాక్రికెట్‌కు తొలి ఐసిసి ట్రోఫీ అందించిన అండర్19 కెప్టెన్ ఓపెనర్ షఫాలీ వర్మ సీనియర్‌టీమ్ వరల్డ్‌కప్‌లో ఆకట్టుకోలేకపోయింది. స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్‌కౌర్‌లు సైతం అంచనాలమేర రాణించలేకపోయారు. ఇక ఈ ఈ వెంట్‌లో హర్మన్‌సేన సెమీస్‌లో ఆసీస్‌చేతిలో ఓడి ఇంటిబాట పట్టిన సంగతి తెలిసిందే.

## సెంచరీతో కివీస్‌ను ఆదుకున్న కేన్‌విలియమ్సన్



**వెల్లింగ్టన్:** ఇంగ్లండ్‌తోజరుగుతున్నరెండోటెస్టులో న్యూజిలాండ్ స్టార్‌క్రికెటర్ కేన్ విలియమ్సన్ సెంచరీ సాధించాడు. ఫాలో ఆన్ ఆడుతూ కివీస్ పీకల్లోతు కష్టాల్లో ఉన్న సమయంలో విలియమ్సన్ అసాధారణ ప్రతిభనుచూపించాడు. 282 బంతుల్లో 132 పరుగులు చేసాడు. ఓపెనర్లు టామ్ లాథమ్ 83, కాన్వే 61 పరుగులతో తొలివికెట్‌కు 149 పరుగులుజోడించారు. కానీ 167 పరుగులకే కివీస్‌మూడు వికెట్లునష్టపోయి కష్టాల్లోపడింది. హెన్రీ నికొలస్‌తోకలిసి నాలుగో వికెట్‌కు 55 పరుగులజోడించిన కేన్ డారెల్‌మిచెల్‌తో 54 పరుగులుచేసి ఐదోవికెట్టుకు 75 పరుగులు తెచ్చాడు. ఆ తర్వాత టామ్ బ్లండెల్ 90పరుగులుచేసి ఆరో వికెట్‌కు 158 పరుగులు జోడించాక ఇంగ్లండ్ యువసంచలన హ్యారీబ్రూక్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. బ్రూక్‌కు ఇదే తొలివికెట్‌కావడం విశేషం. దీనితోన్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 483 పరుగులరచేసింది. 2021 ఆరంభంనుంచి కేన్‌విలియమ్సన్‌కు టెస్టుల్లో ఇది రెండో శతకం కావడం విశేషం. గతఏడాది చిరవిలో కేన్‌పాకిస్థాన్‌పై డబుల్‌సెంచరీ నమోదుచేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో 226 పరుగుల ఆధిక్యంతో ఉన్న ఇంగ్లండ్ నాలుగోరోజు ఆటముగిసే సమయానికి ఒక వికెట్‌నష్టానికి 48 పరుగులుచేసింది. చివరిరోజు ఇంగ్లీష్‌జట్టు విజయానికి 210 పరుగులు అవసరం కాగా కివీస్ విజయానికి తొమ్మిది వికెట్లదూరంలో ఉంది.

## చాహల్ ధనశ్రీ బంధంపై మళ్లీ పుకార్ల షికారు



**న్యూఢిల్లీ:** టీమిండియా స్పిన్నర్ యుజువేంద్ర చాహల్ సతీమణి యూట్యూబర్ ధనశ్రీవర్మకు సోషల్‌మీడియాలో ఉన్న క్రేజ్‌గురించి ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఎప్పటికప్పుడు తన వ్యక్తిగత వృత్తిగత అప్‌డేట్లను అభిమానులతో పంచుకుంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ధనశ్రీకి 50 లక్షల ఫాలోవర్లు ఉన్నారు. దీనితో ఆమె పోస్టులకు లక్షల్లో లైకులు రావడంసహా ఇదే స్థాయిలో కొన్నిసార్లుట్రోలింగ్ బారిన పడుతున్నది. గతంలో టీమిండియా స్టార్ ఎస్కేవై దేవిషాశెట్టి దంపతులతోపాటు మరోక్రికెటర్ శ్రేయస్ అయ్యర్‌తో ఆమెదిగిన ఫోటోలు పలు అనుమానాలను పెంచింది. అప్పటికే తన ఇన్‌స్టా ఖాతాలో దనశ్రీ భర్త ఇంటిపేరును తొలగించడం ఆపై ఇలా ఇతరక్రికెటర్‌తోకలిసి కనిపించడంతో విడాకుల వార్తలు వినిపించాయి. తాజాగా టీమిండియా క్రికెటర్ శార్దూల్‌ఠాకూర్ సంగీత్‌లోపాల్గొన్న ధనశ్రీ షేర్‌చేసిన ఫోటోలు మరోసారి నెట్టింట చర్చకు దారితీసాయి. పెళ్లికొడుకు శార్దూల్‌తోకలిసి టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ రితికా సజ్దే దంపతులు ధనశ్రీ, శ్రేయస్ అయ్యర్‌తోఫోటోలు దిగారు. వీటిని ఇన్‌స్టాలో పంచుకున్న ధనశ్రీ ఫైవ్ ఎక్స్‌పవర్‌టు ఫైర్ ఎమోజీని జతచేసింది. ఛాహల్‌కూడా వస్తే బాగండేది అంటూ నెటిజన్లు ధనశ్రీ వ్యవహారశైలిపై సందేహాలు వెల్లువెత్తిస్తూ పోస్టులు పెంచారు.

## భారీ కసరత్తులతో మూడోటెస్టుకు ఆసీస్ జట్టు సిద్ధం



**ఇండోర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో వరుస పరాజయాలతోచతికిలపడిన ఆసీస్ మరో కీలకపోరుకు సిద్ధం అవుతోంది. ఇండోర్ వేదికగా బుధవారంనుంచి ప్రారంభం అవుతున్న మూడో టెస్టులు భారత్‌తో తలపడనుంది. ఇప్పటికే ఇండోర్‌చేరి ప్రాక్టీస్ మొదలుపెట్టిన ఆసీస్ విజయమే లక్ష్యంగా సిద్ధం అవుతోంది. వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్స్ టేబుల్‌తోపాటు టెస్ట్‌ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం పదిలంగా ఉండాలంటే ఆసీస్ ఈమ్యాచ్ గెలిచి తీరాలి. ఈ క్రమంలో ఆసీస్ తన బలహీనతలపై ఫోకస్‌పెట్టింది. సోమవారం రోలర్లు,రేకు డబ్లాసాయంతో వినూత్నంగా ఫీల్డింగ్‌ప్రాక్టీస్‌చేసింది. క్యాచ్‌డ్రాప్స్‌లో తొలిరెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలైన ఆసీస్ ఆబలహీనతలు అధిగమించే కసరత్తులుచేస్తోంది. ఇప్పటివే డేవిడ్ వార్నర్, జోష్ హేజిల్‌వుడ్, కెప్టెన్ పాట్‌కమిన్స్ జట్టుకు దూరం కాగా మిచెల్‌స్టార్క్, కామెరూన్‌గ్రీన్‌లు గాయాలనుంచి కోలుకుని జట్టులోకి వచ్చారు. ఇక ఆసీస్ తుది జట్టులో ఉస్మాన్ ఖవాజా, ట్రావిస్ హెడ్, మార్నస్ లబుషేన్, స్టీవ్‌స్మిత్, కామెరూన్‌గ్రీన్, పీటర్‌హ్యాండ్‌స్కోంబ్, అలెక్స్ క్యారీ, మిచెల్‌స్టార్క్, నాథన్ లయన్, టాడ్‌మర్ఫీ మాత్యూ కుహ్నెమన్/లాన్స్ మొర్రీస్‌లుంటారని అంచనా.

## పిఎస్‌ఎల్‌లో బాబర్‌ను వణికించిన షాహీన్‌ఆఫ్రిది



**కరాచి:** పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లోపాక్‌ప్రధానపేసర్ షాహీన్ ఆఫ్రిది అదరగొట్టేప్రదర్శన చేసాడు. లాహోర్ ఖలాండర్స్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న షాహీన్ పెషావర్ జాల్మీతో జరిగిన మ్యాచ్‌లో ఐదు వికెట్లుతో చెలరేగాడు. దీనితో లాహోర్‌జట్టు 40 పరుగుల తేడాతో బాబర్‌ఆజమ్ టీమ్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌చేసిన లాహోర్‌జట్టు ఫకర్‌జమాన్ 45 బంతుల్లో 96 పరుగులుచేసాడు. అబ్దుల్లా షఫీక్ 41 బంతుల్లో 75, సామ్ బిల్లింగ్స్ 23 బంతుల్లో 47 నాటౌట్‌గా రాణించారు. 20 ఓవర్లలో మూడువికెట్లనష్టానికి 241 పరుగులుచేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పెషావర్‌ను షాహిన్ ఆఫ్రిదీ ఆరంభంలోనే వణికించాడు. షాహీన్ సంధించిన ఇన్నిగింగ్స్ తొలి బంతికి మహ్మద్ హ్యారీస్ బ్యాట్ విరిగి రెండు ముక్కలైంది. చరెండోబంతికే హ్యారిస్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. స్టంప్స్ ఎగిరిపడ్డాయి. తన తర్వాత ఓవర్‌లో పెషావర్ కెప్టెన్ బాబర్ ఆజమ్‌ను సైతం షాహీన్ బౌల్డ్‌చేసాడు. దీనితో ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడైన బాబర్‌పై ఆధిపత్యం చెలాయించాడు. బౌలర్‌గా షాహీన్ ముగ్గురు బ్యాటర్లను బౌల్డ్‌చేసాడు. 28పరుగులకే వికెట్లు కోల్పోయినా మిడిలార్డర్‌బ్యాటర్లు సాయిమ్ ఆయూబ్ 34 బంతుల్లో 51, టామ్ కోహ్లర్ క్యాడ్‌మోర్ 23 బంతుల్లో 55 పరుగులతోరాణించారు. దీనితో పెషావర్‌జట్టు 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 200 పరుగులుచేసింది. విజయానికి 41 పరుగులదూరంలోనిలిచింది. మోకాలి సర్జరీతో దూరంగా ఉన్న షాహీన్ టి20 ప్రపంచకప్ ఆడటంకోసం నేరుగా ఇంగ్లండ్‌నుంచి ఆస్ట్రేలియా బయలుదేరి వెళ్లాడు. టి20 ఫైనల్‌లో బౌలింగ్‌చేసునండగా గాయం తిరగదోడింది. బౌలింగ్‌నుంచి తప్పుకున్నాడు. తర్వాత రెండునెలలపాటు ఆటకు దూరం అయిన షాహీన్ పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో సత్తా చాటిచెప్పాడు.

## అందరి కంటే అంబానీకే ఎక్కువ నష్టం !

**ముంబై, ఫిబ్రవరి 27:** కొత్త యేడాది ప్రారంభమైనప్పటి నుంచి దేశీయ పారిశ్రామికవేత్తలు తమ సంపదను భారీగా కోల్పోతూనే ఉన్నారు. జనవరి చివరిలో గౌతమ్ అదానీ సామ్రాజ్యంపై సంచలన నివేదిక రావడంతో కుప్పకూలడం ప్రారంభమైంది. దీంతో గౌతమ్ అదానీ వేల కోట్ల సంపదను కోల్పోయారు. ఆసియా నుంచి కుబేరుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన అదానీ సంపద ఆవిరి కాగా, ఆయన తర్వాత అత్యధికంగా నికర ఆస్తుల విలువ క్షీణించిన రెండవభారతీయుడిగా ముఖేష్ అంబానీ నిలిచారు. ప్రపంచంలోని ధనవంతులందరితో పోలిస్తే 2003లో అదానీ-అంబానీలు అత్యధిక సంపదను కోల్పోయారు. అయితే ఈ జాబితాలో మూడో భారతీయుడి పేరు కూడాచేరింది. దేశీయ రిటైల్ చైన్ దిగ్గజం డీ-మార్ట్ వ్యవస్థాపకుడు రాధాకిషన్ దమానీ కూడా భారీగా నష్టాన్ని చవిచూశారు. ప్రముఖ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్‌గా ఉన్న రాధాకిషన్ దమానీ నికర విలువ కూడా ఈ యేడాది ఇప్పటివరకు రూ.22,143 కోట్లను కోల్పోయారు. ఈ కారణంగా ఆయన టాప్ వెల్త్ లూజర్ల జాబితాలో నిలిచారు. దీంతో 2023లో అత్యధిక సంపదను కోల్పోయిన భారతీయ బిలియనీర్ల జాబితాలో రాధాకిషన్ దమానీ పేరు మూడోస్థానంలో ఉంది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్



ఇండెక్స్ ప్రకారం రాధాకిషన్ దమానీ భారీ మొత్తాన్ని కోల్పోయిన తర్వాత 16.7 బిలియన్ డాలర్ల సంపదను కలిగి ఉన్నారు. దీంతో కుబేరుల జాబితాలో ఆయన 97వ స్థానంలో నిలిచారు. కొత్త యేడాది దమానీ తన నికర విలువలో దాదాపు 14శాతాన్ని కోల్పోయారు. ముంబై, బెస్ట్ బిలియనీర్ రాధాకిషన్ దమానీకి దేశవ్యాప్తంగా మొత్తం 238 ప్రదేశాల్లో డీమార్ట్ చైన్ కింద రిటైల్ స్టోర్లను కలిగి ఉన్నారు. 2023లో రిలయన్స్ చైర్మన్, ఆసియాలో అత్యంత సంపన్నుడైన ముఖేష్ అంబానీ సంపద నష్టంలో రెండవ స్థానంలో ఉన్నారు. రెండు నెలల్లోపే 5.38 బిలియన్ డాలర్లు నష్టం వాటిల్లింది. బ్లూమ్‌బెర్గ్ ప్రకారం అంబానీ 81.7 బిలియన్ డాలర్ల నికర సంపదతో టాప్-10 బిలియనీర్ల జాబితాలో 10వ స్థానంలో కొనసాగుతున్నారు.

# వంట నూనె ధరలు పైపైకి


**ముంబై, ఫిబ్రవరి 27:** సామాన్యులకు బిగ్ షాక్ తగిలింది. మరోసారి వంటనూనె ధరలు పెరిగాయి. ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం సమయంలో వంటనూనె ధరలు చుక్కలు చూపించగా, ఇటీవలే కాస్త శాంతించాయి. దీంతో సామాన్యులు కాస్త ఊరిపి పీల్చుకునేలోపే మరోసారి ధరల పెరుగుదల వారిని ఇబ్బందుల్లోకి నెట్టేస్తుంది.



వేరుశెనగ నూనె ధర నెల వ్యవధిలోనే లీటరుకు రూ.15 నుంచి రూ.20 వరకు పెరిగింది. పామాయిల్ లీటరుకు రూ.3 నుంచి రూ.5 వరకు పెరిగింది. విదేశాల్లో వేరుశేనగకు డిమాండ్ పెరగడమే ధరల పెరుగుదలకు కారణంగా చెబుతున్నారు. మరోవైపు సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటరు రూ.135 చేరువలో ఉంది. దేశీయంగా నూనె గింజల పంటల ఉత్పత్తి తగ్గడం, విదేశాల్లో వేరుశెనగ నూనెకు అధిక డిమాండ్ పెరగడం వంటి కారణాల వల్ల ధరలు పెరుగుతున్నాయని వ్యాపారవర్గాలు పేర్కొంటున్నాయి. దేశవ్యాప్తంగా ఈ యేడాది 104 లక్షల టన్నుల వేరుశెనగ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకోగా, 100 లక్షల టన్నులే వస్తుందని ఈ నెల 14న విడుదలైన రెండో ముందస్తు అంచనాల్లో వెల్లడైంది. దేశంలో 9 రకాల నూనెగింజల పంటలు కలిపి 423 లక్షల టన్నులను లక్ష్యంగా నిర్ణయించగా, రెండో ముందస్తుగా అంచనాల ప్రకారం 400 లక్షల టన్నుల మేర వస్తుందని గుర్తించారు. దేశంలో వేరుశెనగ సాగు, ఉత్పత్తిలో గుజరాత్ అగ్రస్థానంలో నిలుస్తుంది. మొత్తం ఉత్పత్తిలో 45శాతం పంట ఆ రాష్ట్రంలోనే పండిస్తున్నారు. తర్వాత రాజస్థాన్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. గుజరాత్‌లోని గోండల్ ప్రాంతంలో వందకుపైగా నూనెతయారీ పరిశ్రమలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ఆయిల్‌ఫెడ్ కూడా అక్కడి నుంచే నూనెను దిగుమతి చేసుకుని విజయ బ్రాండ్ పేరుతో విక్రయిస్తోంది. అయితే ఈ యేడాది గుజరాత్‌లో వేరుశెనగ పంట ఉత్పత్తి తగ్గినట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో క్వింటాల్‌కు రూ.7,400 నుంచి రూ.8,400లుగా ధర పలుకుతోంది. పొద్దుతిరుగుడు నూనె లీటరు ధర రూ.135 వద్ద ఉంది. దిగుమతులు తగ్గిపోవడం, ఎగుమతులపై ఇండోనేషియా ఆంక్షలు విధించడం కారణంగా దేశీయంగా వంట నూనెల ధరలు పెరుగుతున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

## డాక్టర్ రెడ్డీస్ చేతికి 'మేనే' ఫార్మా

**హైదరాబాద్, ఫిబ్రవరి 27:** దేశీయ ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ ఆస్ట్రేలియాకు చెందిన 'మేనే' ఫార్మా గ్రూప్ అమెరికా జెనరిక్ ప్రిస్క్రిప్షన్ ప్రొడక్ట్ పోర్ట్‌ఫోలియోను కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా కంపెనీ 15 మిలియన్ డాలర్ల ఆకస్మిక చెల్లింపులు, 90 మిలియన్ డాలర్ల మేర నగదు చెల్లింపులు చేయనుంది. మేనే ఫార్మా అమెరికా జెనరిక్స్ ప్రిస్క్రిప్షన్ ప్రొడక్ట్ పోర్ట్‌ఫోలియోలో సుమారు 85 జెనరిక్ ఉత్పత్తులు ఉన్నాయి. ఇందులో 45 వాణిజ్య ఉత్పత్తులు కాగా, మిగిలిన 40 ఆమోదించబడిన నాన్-మార్కెటెడ్ ఉత్పత్తులు. కంపెనీ ఉత్పత్తులలో మహిళల ఆరోగ్యంపై దృష్టిసారించే ఔషధాలు ఉన్నాయి. ఇప్పటికే ఆమోదం పొందిన ఈ ఉత్పత్తుల్లో హార్మోనల్ వెజినల్ రింగ్, బర్త్ కంట్రోల్ పిల్, కార్డియో ప్రొడక్ట్ వంటి అధిక విలువలు కలిగిన ఉత్పత్తులు ఉన్నాయి. వీటితో పాటు ఫెంటోరా, నటాజియా, ప్రోలెన్సా వంటి



కీలక ఔషధాలు కూడా ఉన్నాయి. డాక్టర్ రెడ్డీస్ చేతికి మేనే ఫార్మా దక్కడంతో రోగులకు తక్కువ ధరలకే మందులను అందించడానికి, అంతేకాకుండా అవసరమైన మందులు వేగవంతంగా అందించడానకి సహాయపడుతుంది. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎరెజ్ ఇజ్రాయెలీ మాట్లాడుతూ బలమైన బ్యాలెన్స్ షీట్ బేస్ వ్యాపారాన్ని బలోపేతం చేయడానికి, దీర్ఘకాలిక వృద్ధి ప్రాముఖ్యత కలిగిన ఉత్పత్తులను పొందేందుకు వీలు కల్పిస్తుందన్నారు.

## ట్విట్టర్ ఉద్యోగులకు మళ్లీ ఝలక్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 27:** ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్విట్టర్ తన సంస్థ ఉద్యోగులకు మరోసారి ఝలక్ ఇచ్చింది. ఇప్పటికే భారీగా ఉద్యోగులను తొలగించిన సంస్థ తాజాగా సుమారు 200 మందికి లేఆఫ్స్ ప్రకటించింది. ఇది ట్విట్టర్ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 10శాతం. ఈ సారి ప్రొడక్ట్ మేనేజర్లు, డేటా సైంటిస్టులు, మెషీన్ లెర్నింగ్‌పై పనిచేసే ఇంజినీర్లను ఉద్యోగాల నుంచి తొలగించినట్లు తెలుస్తోంది. ఉద్యోగం నుంచి తమను తొలగించినట్లు ఇ-మెయిల్స్ వచ్చాయని కొందరు తెలి పారు. ఇంటర్నల్ సిస్టమ్‌లోని లాగిన్ కాలేక పోయామని, దీంతో తమను తొలగించారనే విషయాన్ని అర్థం చేసుకున్నామని మరికొందరు ఉద్యోగులు తెలిపారు.



తాజా లేఆఫ్స్ లో కొన్ని డజన్ల మందిని తొలగించినట్లు తెలుస్తోంది. ఈ లేఆఫ్స్‌పై స్పందించాలన్న బ్లూంబర్గ్ కామెంట్‌కు ట్విట్టర్ స్పందించలేదు. తాజా లేఆఫ్‌లో కంపెనీ ఎగ్జిక్యూటివ్ హోదాలో పని చేస్తున్న ఎస్తర్ క్రాఫోర్డ్ కూడా ఉన్నారు. ఆయన సబ్‌స్క్రిప్షన్ సర్వీస్ బ్లూటిక్ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. మరోవైపు ట్విట్టర్ యాజమాన్యం తీసుకుంటున్న చర్యలతో ఆ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తీవ్ర అభద్రతాభావానికి గురవుతున్నారు. కాగా గతేడాది టెస్లా అధినేత ఎలాన్‌మస్క్ ట్విట్టర్‌ను టేకోవర్ చేసిన వెంటనే ఉన్నతాధికారులపై వేటు వేసి పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగించిన విషయం విదితమే.

## ఐపిఒకు టాటా మహీంద్రా కంపెనీలు

**ముంబై, ఫిబ్రవరి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లో ఐపిఒల సందడి కనిపించి చాలా కాలం గడిచింది. 2023 ప్రారంభం నుంచి ఆర్థిక వ్యవస్థలోని ప్రతికూల పరిస్థితుల వల్ల స్టాక్ మార్కెట్లు తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. ఈ క్రమంలో చాలా కంపెనీలు తమ ఐపిఒలను తాత్కాలికంగా వాయిదా వేసుకుంటున్నాయి. తాజాగా జాయలూక్కాస్, ఫ్యాబ్ ఇండియా తమ ఐపిఒలను రద్దు చేసుకున్నాయి. ఇలాంటి మార్కెట్ ప్రతికూలతల్లోనూ ఆటో కాంపోనెంట్ మేకర్ తన ఐపిఒతో మార్కెట్‌లోకి అడుగుపెడుతోంది. మార్చి 1న ఈ ఐపిఒ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులోకి రానుంది. మార్చి 3 వరకు తెరచి ఉండనుంది. అయితే యాంకర్ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ ఫిబ్రవరి 28న తెరవబడుతుంది. దీని కోసం కంపెనీ షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.560-590గా నిర్ణయించింది. స్టాక్ మార్కెట్ నిపుణుల ప్రకారం గ్రే మార్కెట్లో ఐపిఒ ధర రూ.60 ప్రీమియంతో అందుబాటులో ఉంది.



అంటే ఇష్యూ ధరకు ఇది అదనపు లాభంగా చెప్పుకోవాలి. ఎవరైనా ఇన్వెస్టర్లు కంపెనీలో షేర్లను కొనుగోలు చేయాలంటే కనీసం 25 షేర్లు ఉంటే లాట్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కంపెనీ షేర్లు మార్చి 14న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ చేయవచ్చని తెలుస్తోంది. డివిజి టార్క్‌ట్రాన్స్‌ఫర్ సిస్టమ్స్‌లో ఒమన్ ఇండియాకు 21.71 శాతం వాటా ఉండగా, ఎన్ఆర్‌జెఎన్‌కి 8.71 శాతం వాటా ఉంది.

# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా అదే బాటలో పయనించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. దీనికి మెటల్, ఐటి, ఆటో రంగాల షేర్లలో అమ్మకాలు తోడై సూచీలు నీరసించాయి. ఐరోపా మార్కెట్లు, యూఎస్ ఫ్యూచర్స్‌సానుకూలంగా ఉన్నప్పటికీ మన సూచీలు మాత్రం నష్టాల్లోనే ముగిసాయి. చివరికిసెన్సెక్స్ 175.58 పాయింట్లు క్షీణించి 59,288.35 పాయింట్ల వద్ద నిలిచింది. అదే విధంగా నిఫ్టీ కూడా 73.10 పాయింట్లు క్షీణించి 17,392.70 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, ఎన్‌టిపిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఏసియన్‌పెయింట్స్ వంటిషేర్లు లాభాల్లో ముగిసాయి. టాటాస్టీల్, ఇన్ఫోసిస్,టిసిఎస్, టాటామోటార్స్, ఎంఅండ్ఎం, హెచ్‌సిఎల్, ఎల్‌అండ్‌టి, భారతీఎయిర్‌టెల్, విప్రో, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ నిధులు వెనక్కి

**ముంబై, ఫిబ్రవరి 27:** భారత ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ పెట్టుబడిదారులు క్రమంగా నిధులను వెనక్కి తీసుకెళ్తున్నారు. ఈ నెలలో ఇప్పటి వరకు విదేశీ ఇన్వెస్టర్లు మన మార్కెట్ల నుంచి రూ.2,313 కోట్ల వరకు నిధులను ఉపసంహరించుకున్నారు. అయితే ఈ యేడాది జనవరి నెలలో జరిగిన రూ.28,852 కోట్లతో పోలిస్తే ఈ నెల అమ్మకాలు తగ్గినప్పటికీ, ప్రతికూల పరిస్థితుల ప్రభావం ఇంకా ఉందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా అమెరికాలో పెరుగుతున్న కీలక వడ్డీ రేట్ల కారణంగా భారత్‌తో పాటు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు నిధులను వెనక్కి తీసుకెళ్తున్నారని మార్కెట్ నిపుణులు వెల్లడించారు. గత నెలలో జరిగిన విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) అమ్మకాలు గత ఏడు నెలల్లోనే అత్యధికమని ఆయన తెలిపారు. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, ఈ నెల 1-24వ తేదీల మధ్య ఎఫ్‌పిఐలు భారత ఈక్విటీల నుంచి రూ.2,313 కోట్లను ఉపసంహరించుకున్నారు. భారత స్టాక్ మార్కెట్లు ప్రీమియం ట్రేడింగ్‌ని కలిగి ఉన్నాయని, ఆ కారణంగానే లాభాల స్వీకరణ అవకాశాన్ని కల్పిస్తున్నాయని కూడా నిపుణులు తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14